ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
RNI NO.TELTEL / 2013 /50370

# జనంసాక్షి

www.janamsakshi.org
సోమవారం 06.01.2025 | సంపుటి : 11 సంచిక : 179 | పేజీలు : 12 వెల: రూ. 4/-





Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## పోర్‌బందర్ ఎయిర్ పోర్టులో కూలిన హెలికాప్టర్

ఘటనలో ముగ్గురు సిబ్బంది మృతి

**పోర్‌బందర్(జనంసాక్షి):** గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ ఏఎల్‌హెచ్ ధ్రువ్ హెలికాప్టర్ ప్రమాదవశాత్తూ కుప్పకూలడంతో అందులోని ముగ్గురు సిబ్బంది మృతి చెందారు. రోజువారి శిక్షణలో ఉండగా కోస్ట్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌లో ఆదివారంనాడు

## రష్యా, ఉత్తర కొరియాదళాలకు భారీప్రాణనష్టం



జెలెన్ స్కీ

**కీవ్(జనంసాక్షి):** ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధంలో రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా సైన్యం పోరాడుతున్న సంగతి తెలిసిందే. కాగా ఉక్రెయిన్‌పై దాడులకు దిగుతున్న రష్యా, ఉత్తర కొరియా సైనికులు తమ సైన్యం చేతుల్లో


# ప్రపంచంతో పోటీపడుతూ ముందుకు సాగుతున్నాం

- నగరాభివృద్ధికి పాటుపడేందుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నాం
- ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి సాంకేతిక నైపుణ్యాన్ని అందించిన ఘనత రాజీవ్‌గాంధీది
- వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ, ఫార్మా రంగాల్లో పెట్టుబడులతో మరింత ముందుకు
- ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభల ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** విదేశాలకు వెళ్లిన తెలుగువారంతా ఒకే వేదిక మీదకు రావడం సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదికగా

మిగతా 2లో..

## హైదరాబాద్ అద్భుతమైన అంతర్జాతీయ సంస్థలకు నెలవు



## ఉద్యోగాల కల్పనలో గత సర్కారు విఫలం

- ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- ఇది దేశంలోనే రికార్డు
- 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం'కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి
- మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం

**హైదరాబాద్(జనంసాక్షి):** వెనుకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి అత్యధికంగా ఐఏఎస్‌లు వస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అక్కడ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఎక్కువ మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వస్తున్నారని పేర్కొన్నారు.ప్రజాభవన్‌లో నిర్వహించిన 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ నుంచి సివిల్స్ అభ్యర్థులకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. బిహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు చెప్పారు. దీన్ని ఆర్థిక సా యంగా కాకుండా ప్రోత్సాహకంగా భావించాలన్నారు.

మిగతా 2లో..

# అడ్డంకులెన్నున్నా రైతు భరోసా ఆగదు

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం**

అన్ని వర్గాల ప్రజలు పోరాడితేనే ప్రత్యేక తెలంగాణ వచ్చింది

కష్టపడి తెచ్చుకున్న రాష్ట్రంలో పదేళ్లపాటు మోసపోయాం: డిప్యూటీ సీఎం భట్టి

**మొగిలిచర్ల(జనంసాక్షి):** అన్ని వర్గాల ప్రజలు పోరాడితేనే తెలంగాణ వచ్చిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు మోసపోయామన్నారు.వరంగల్ జిల్లా మొగిలిచర్లలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి.. గత ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మర్చారని మండిపడ్డారు."ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. రూ.2 లక్షలలోపు ఉన్న రైతు రుణాలను ఒకే విడతలో మాఫీ చేశాం. 3 నెలల్లోనే రైతులు ఖాతాల్లో రూ.22 వేల



కోట్లు జమ చేశాం. సాంకేతిక కారణాలతో ఎవరికైనా వర్తించకపోతే వారికి కూడా రుణ మాఫీ చేస్తాం. గత

మిగతా 2లో..

# దండకారణ్యంలో మళ్లీ కాల్పుల మోత



**చత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి**

ఎదురుకాల్పుల్లో డిఆర్జి జవాన్ వీరమరణం

**చర్ల (జనంసాక్షి):** చత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా సరిహద్దు అబూజ్ మాడ్ అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టు మృతి చెందారు. ఈ ఘటనలో డిఆర్జి (డిస్టిక్ రిజర్వ్ గార్డ్) జవాన్ సన్ను కరం వీరమరణం పొందారు . ఆ ప్రాంతంలో భీకరంగా ఎదురుకాల్పులు

మిగతా 2లో..

# రైతుభరోసా కుదింపుపై బీఆర్ఎస్ నిరసన

**రైతులకు మద్దతుగా నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన కేటీఆర్**



**హైదరాబాద్(జనంసాక్షి):** రైతు భరోసా ఎందుకు ఇవ్వరో రేవంత్ రెడ్డి చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతు భరోసాపై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో రైతులకు మద్దతుగా నిరసనలు తెలుపుతామని తెలిపారు. హార్టికల్చర్ రైతులకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా అనే దానిపై క్లారిటీ లేదని అన్నారు. ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గండం దాటేందుకు రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విమర్శించారు. రైతుబంధు పథకం ఉండాలా వద్దా అనేది రైతులు నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకోండి, నిలదీయండి అని పిలుపునిచ్చారు.నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు.

మిగతా 2లో..

## కొనసాగుతున్న 'హైడ్రా' కూల్చివేతలు

అయ్యప్ప సొసైటీలో 5 అంతస్తుల భవనం కూల్చివేత

**హైదరాబాద్(జనంసాక్షి):** అక్రమ నిర్మాణాలపై హైడ్రా దూకుడు కొనసాగుతోంది. నగరంలోని మాదాపూర్‌లో ఆక్రమణలను కూల్చివేస్తోంది. అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్డులో ప్రధాన రహదారికి ఆనుకొని అక్రమంగా నిర్మించిన 5 అంతస్తుల భవనాన్ని బుల్డోజర్ల సాయంతో హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది కూల్చివేస్తున్నారు.


మిగతా 2లో..



# ఢిల్లీలో 'ఆప్' పాలన అధ్వాన్నం

**వారి ప్రభుత్వంలో అభివృద్ధి పట్టాలు తప్పింది: మోదీ**

**ఢిల్లీ(జనంసాక్షి):** ఆమ్‌ఆద్మీ ప్రభుత్వంతో ఢిల్లీ ప్రజలు విసిగిపోయారని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ప్రస్తుతం వారు దేశ రాజధానిని అభివృద్ధి బాటలో నడిపే ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు.గత పదేళ్ల ఆప్ ప్రభుత్వ పాలనలో ఢిల్లీ అభివృద్ధి పట్టాలు తప్పిందని మండిపడ్డారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ప్రజావ్యతిరేక పార్టీ అని దుయ్యబట్టారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నగరంగా ఢిల్లీని అభివృద్ధి చేయడం భాజపాకు మాత్రమే సాధ్యమని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. దేశరాజధానిలో భాజపా త్వరలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజలకు వచ్చిన ఆపదను దూరం చేయడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కొవిడ్ సమయంలో ప్రజలంతా సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతుంటే కేజ్రీవాల్ మాత్రం అద్దాల మేడ నిర్మించుకోవడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ-ఘజియా బాద్-



మేరట్ నమో భారత్ కారిడార్ ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌లో 13 కిలోమీటర్ల అదనపు సెక్షన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి సాహిబాబాద్ నుంచి న్యూ అశోక్ నగర్ వరకు ప్రయాణించారు. ఈమార్గంలో కొత్తగా ప్రారంభించిన రైలు 13 కి.మీ విభాగంలో 6కి.మీ మేర భూగర్భంలో నడవనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. నమో భారత్ రైళ్లు భూగర్భ విభాగంలో

మిగతా 2లో..

## భారత్ టూ అమెరికా వయా కెనడా

**పెరుగుతున్న అక్రమ వలసలు!**

ఆందోళన వ్యక్తం చేసిన భారత్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కెనడా మీదుగా అమెరికాకు భారతీయులను అక్రమంగా తరలించడం ఇటీవల పెరిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఇలా తమ దేశస్థులను కెనడా మీదుగా అక్రమంగా పంపిస్తుండటంపై భారత్ మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది.తాజాగా ఈ అంశంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు ఓ ఆంగ్లపత్రికతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఈ అక్రమ రవాణాపై గడిచిన రెండేళ్లలో కెనడా వద్ద భారత్ పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది.ఇదే విషయంపై గ్లోబల్ అఫైర్స్

మిగతా 2లో..





## సీఎంఆర్ కళాశాల ఘటన.. ఇద్దరి అరెస్టు

**మేడ్చల్(జనంసాక్షి):** వసతిగృహ స్నానాల గది వెంటిలేటర్ నుంచి తమను వీడియో తీశారంటూ మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాల ఐటీ క్యాంపస్ విద్యార్థినులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు 77, 125, 49, 239 బీఎన్ఎస్, సెక్షన్ 11, 12, 16, 17 పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి.. కాలేజీ ఛైర్మన్ చామకూర గోపాల్‌రెడ్డితో పాటు ఏడుగురిని నిందితులుగా చేర్చారు. ఏ1 నంద కిషోర్ కుమార్, ఏ2 గోవింద్ కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఏ3గా

మిగతా 2లో..

## భారీ మంచు తుపానుతో అమెరికా అతలాకుతలం

**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా ముంగిట భారీ మంచు తుపాను ముప్పు పొంచి ఉంది. దీంతో అనేక రాష్ట్రాల్లో భారీ స్థాయిలో మంచు, వర్షంతోపాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి.ఈ దశాబ్దిలోనే అతి తీవ్ర తుపానుగా వాతావరణశాఖ అంచనా వేస్తోంది. దాదాపు పదిహేనుకుపైగా రాష్ట్రాలపై దీని ప్రభావం ఉండనుందని.. సుమారు 6కోట్ల మంది ప్రభావితమయ్యే అవకాశం ఉందని సమాచారం. మధ్య అమెరికాలో మొదలైన శీతల తుపాను తూర్పు దిశగా కదలనున్నట్లు నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. పోలార్ వర్టెక్స్ కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. మిస్సోరీ నుంచి మధ్య అట్లాంటిక్ వరకు ఇది విస్తరించనుందని, గడిచి దశాబ్దిలోనే అతి తీవ్ర శీతల తుపానుగా మారనున్నట్లు అంచనా వేసింది. ఈ ప్రాంతాల్లో ప్రయాణం ప్రమాదకరంగా ఉండనుందని పేర్కొంది. మరోవైపు అమెరికాలో 2011 తర్వాత అత్యంత శీతల జనవరిగా నిలవనుందని ప్రైవేటు వాతావరణ విభాగం 'అక్యూవెదర్' కూడా అంచనా వేసింది. దీని తీవ్రత వారం పాటు ఉండనున్నట్లు తెలిపింది.వాతావరణశాఖ

మిగతా 2లో..



## దూసుకొచ్చిన మృత్యుశకటం

**కుటుంబాన్ని చిదిమేసిన రోడ్డు ప్రమాదం**

లారీ ఢీకొనడంతో కుమార్తెతో సహ తల్లిదండ్రులు మృతి

మేడ్చల్‌లో చోటుచేసుకున్న ఘటన

**మేడ్చల్ (జనంసాక్షి):** మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతి వేగంగా దూసుకొచ్చిన లారీ ముగ్గురిని బలిగొంది. ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి తన భార్య, కుమార్తెను తీసుకెళ్తుం డగా అదుపు తప్పిన లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటన తర్వాత లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతుల వివరాలు సేకరిస్తున్నారు.

# ఇజ్రాయెల్ వరుస దాడులతో గాజా ఉక్కిరిబిక్కిరి

**రెండు రోజుల్లో వందకుపైగా హమాస్ స్థావరాలు ధ్వంసం**



**గాజా స్ట్రిప్(జనంసాక్షి):** హమాస్‌పై ఇజ్రాయెల్ తన దాడులను తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే గత రెండు రోజుల్లో 100కుపైగా ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడినట్లు ప్రకటించింది.ఇటీవలి కాలంలో తమ దేశంపైకి రాకెట్ దాడులు జరిపిన ప్రదేశాలనూ లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడుల్లో పదుల కొద్ది పౌరులు మృతి చెందినట్లు పాలస్తీనా అధికారులు తెలిపారు.హమాస్ నెట్‌వర్క్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడులతో గాజా ఇప్పటికే అతలాకుతలమైంది. అయినప్పటికీ.. ఇటీవలి కాలంలో హమాస్ ఉగ్రవాదులు మరోసారి వరుస రాకెట్ దాడులకు తెగబడుతున్నారు. ఇవి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రి కాట్జ్ ఇటీవల హెచ్చరించారు. ఈ క్రమంలోనే దాడులను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది."గాజావ్యాప్తంగా రెండు రోజుల్లో 100కుపైగా ఉగ్ర లక్ష్యాలపై వాయుసేన దాడులు జరిపింది. పదుల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టింది" అని ఇజ్రాయెల్ మిలిటరీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా.. టెల్‌అవీవ్ దాడుల్లో శనివారం 30 మందికిపైగా పౌరులు మృతి చెందినట్లు గాజా అధికారులు తెలిపారు. మరోవైపు.. ఓ ఇజ్రాయెల్ బందీ వీడియోను హమాస్ విడుదల చేసిన విషయం తెలిసిందే.ఈ వీడియోలో 19 ఏళ్ల లిరి అల్బాగ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. 450 రోజులకుపైగా తాను హమాస్ చెరలో బందీగా ఉన్నట్లు వీడియోలో వెల్లడించారు. బందీలను రక్షించాలని టెల్‌అవీవ్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. లిరి అల్బాగ్ ఓ నిఘా సైనికురాలని ఇజ్రాయెల్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి.

## 450 రోజులుగా నరకం అనుభవిస్తున్నాను

మమ్మల్ని రక్షించండి..

హమాస్ చెరలోని ఇజ్రాయెల్ నిఘా సైనికురాలు వేడుకోలు



2లో

# దండకారణ్యంలో మళ్లీ కాల్పుల మోత

జరుగుతున్నాయి. కొండగావ్, నారాయణపూర్, దంతేవాడ,జగదల్పూర్ జిల్లా లకు చెందిన డి ఆర్ జి, ఎస్ టీ ఎఫ్ బృందాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ కు ఆ ప్రాంతానికి వెళ్లాయి. శనివారం సాయంత్రం నుండి భద్రత బలగాలు మరియు నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. సెర్చింగ్ ఆపరేషన్ అనంతరం ఆ ప్రాంతంలో శోధన చేయగా నలుగురు మావోయిస్టుల తో పాటు ఒక ఏకే 47, ఎస్ఎల్ఆర్, భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆదివారం ఉదయం వరకు ఆ ప్రాంతం లో ఇరువర్గాల మధ్య అడపా దడపా ఎదురు కాల్పులు జరుగుతున్నాయి.



# 450 రోజులుగా నరకం అనుభవిస్తున్నాను

గాజా స్ట్రిప్(జనంసాక్షి):
ఇజ్రాయెల్- హమాస్‌లల మధ్య పోరు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే తమ చెరలో బందీలుగా ఉన్న వ్యక్తుల వీడియోలను హమాస్ విడుదల చేస్తోంది.ఇజ్రాయెల్‌కు చెందిన నిఘా సైనికురాలి వీడియోను హమాస్ తాజాగా విడుదల చేసింది.ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచేందుకు హమాస్ మిలిటరీ విభాగమైన అల్ కస్సామ్ బ్రిగేడ్ ఈ వీడియోను విడుదల చేసినట్లు తెలుస్తోంది. అందులో 19 ఏళ్ల లిరి అల్బాగ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. 450 రోజులకుపైగా తాను హమాస్ చెరలో బందీగా ఉన్నట్లు వీడియోలో వెల్లడించారు. ఈ సందర్భంగా తమను రక్షించాలని టెల్అవీవ్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. లిరి అల్బాగ్ ఓ నిఘా సైనికురాలని ఇజ్రాయెల్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. గాజా సరిహద్దు సమీపంలోని నహాల్ ఓజ్ సైనిక స్థావరం వద్ద ఐడీఎఫ్ నిఘా సైనికులు ఉన్నారు. ఆ సమయంలో మిలిటెంట్ గ్రూప్ దాడి చేసింది. ఈ దాడుల్లో 15 మంది మరణించగా.. లిరితో పాటు మరో ఆరుగురిని ఆ సంస్థ బందీలుగా తీసుకెళ్లింది.ఈ వీడియోపై బాధితురాలి కుటుంబసభ్యులు స్పందించారు. 'ఆ దృశ్యం మమ్మల్ని కలవరపరుస్తోంది. లిరి మానసిక వేదనతో ఉన్నట్లు తెలుస్తోంది' అని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వద్ద బందీలుగా ఉన్నవారిని వెంటనే విడిపించాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కు విజ్ఞప్తి చేశారు.2023లో ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1,200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. 251 మందిని ఆ సంస్థ బంధించి గాజాలోకి తీసుకెళ్లింది. దీంతో ఇజ్రాయెల్ చేపట్టిన ప్రతిదాడుల్లో గాజాలో 43వేల మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదల కాగా.. ఇంకా 97 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. అయితే పలు ఘటనల్లో మరి కొందరు మృతి చెందారు. ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉండి ఉంటారని ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది.

### భారత్ టూ అమెరికా
# వయా కెనడా..

కనడా విభాగం ప్రతినిధి స్పందిస్తూ "భారత్-కెనడా మధ్య విస్తృతమైన ప్రజా సంబంధాలున్నాయి. వేర్వేరు అంశాలపై ఇరు దేశాలు చర్చలు జరుపుతున్నాయి. వీటిలో విదేశాల్లో మా పౌరుల వలసలు, భద్రత, సంక్షేమం వంటి అంశాలుంటాయి. నేరాలు, మోసాలను అదపు చేయడానికి భారత్ అధికారులతో కలిసి పనిచేయడానికి కెనడా సిద్ధంగా ఉంది" అని పేర్కొన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ కుటుంబం.. కెనడా సరిహద్దు నుంచి అక్రమంగా అమెరికాలోకి ప్రవేశిస్తున్న సమయంలో తీవ్రమైన శీతల వాతావరణం కారణంగా 2022 జనవరిలో మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఆధారంగా చేసుకొని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు భవేష్ పటేల్‌తో పాటు మరికొందరిపైనా మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసింది. దీనికి సంబంధించి డిసెంబర్ చివరి వారంలో ముంబయి, నాగ్‌పూర్, గాంధీనగర్, వడోదర సహా మొత్తం 8 ప్రాంతాల్లో ఈడీ దాడులు చేసింది.

### పూరీ జగన్నాథుడి ఆలయంపై
# డ్రోన్ కలకలం
### భద్రతపై ఆందోళనలు

**పూరీ(జనంసాక్షి):** ఒడిశాలోని విశ్వ ప్రసిద్ధ శ్రీక్షేత్రమైన పూరీ జగన్నాథుడి ఆలయంపై డ్రోన్ కనిపించడం కలకలం సృష్టిస్తోంది. ఆదివారం తెల్లవారు జామున ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.పూరీ జగన్నాథుడి ఆలయం సహా చుట్టు పక్కల ప్రాంతం 'నో ఫ్లై జోన్'లో ఉంది. అయితే.. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఆలయంపై ఒక డ్రోన్ అనుమానాస్పద రీతిలో కనిపించింది. అరగంట పాటు అది గుడిపై చక్కర్లు కొట్టింది. దీంతో భద్రతాపరమైన ఆందోళనలు రేకెత్తుతున్నాయి. అయితే.. ఆ డ్రోన్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలియాల్సి ఉంది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందుకోసం బృందాలను ఏర్పాటు చేశారు."ఆలయంపై డ్రోన్ ఎగరడం చట్ట విరుద్ధం. భద్రతా పరమైన నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయం చుట్టు ఉన్న నాలుగు వాచ్‌టవర్ల వద్ద 24 గంటలూ పోలీసు సిబ్బందిని మోహరించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది" అని రాష్ట్ర మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ పేర్కొన్నారు. ఆలయంపై డ్రోన్ ఎగరవేసింది బహుశా సోషల్ మీడియా వ్లాగర్ కావొచ్చని.. అయినప్పటికీ దీని వెనక ఉన్న ఉద్దేశాన్ని తోసిపుచ్చలేమని మంత్రి అన్నారు. నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# రుజువులు లేకుండా ఆరోపణలు సరికాదు
### ఆధారాలు చూపించండి..
### కేంద్రమంత్రికి సిద్ధరామయ్య సవాల్

బెంగుళూరు(జనంసాక్షి):కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామిపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వంలోని మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారని కుమారస్వామి అసత్య ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన చేస్తున్న ఆరోపణలు నిజమైతే తగిన ఆధారాలు చూపించాలని సవాల్ విసిరారు. తగిన రుజువులు లేకుండా తమపై అసంబద్ధమైన ఆరోపణలు చేస్తుంటే చూస్తూ ఊరుకోమని ఆగ్రహం వ్యక్తం చేశారు."మా మంత్రులు 60 శాతం కమిషన్ తీసుకొని..అవినీతికి పాల్పడుతున్నారని కుమారస్వామి ఆరోపిస్తున్నారు. కేవలం ఆరోపణలు చేయడమే ప్రతిపక్షాల పని కాదు. వాటిని ఆయన నిరూపించే వరకు వదిలిపెట్టము" అని ముఖ్యమంత్రి అన్నారు. బస్సు ఛార్జీల పెంపుపై సీఎం మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలు, డీజిల్ ధరల పెరుగుదల, కొత్త బస్సుల కొనుగోలు వ్యయం, ద్రవ్యోల్బణం వంటి వాటిని పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.



### ప్రపంచంతో పోటీపడుతూ
# ముందుకు సాగుతున్నాం

3 రోజుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభల ముగింపు కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విదేశాలకు వెళ్లిన వారికి తెలుగుతో అనుబంధం తగ్గిపోతోందని, నాలెడ్జ్ కోసం ఏ భాష నేర్చుకున్నా తెలుగును తక్కువ చేయొద్దని సూచించారు. హైదరాబాద్‌లో అద్భుతమైన అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయని, నగరాభివృద్ధికి పాటుపడేందుకు తెలుగు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. "రాజీవ్‌గాంధీ ఈ దేశా నికి కంప్యూటర్‌ను పరిచయం చేసి... సాంకేతిక నైపుణ్యాన్ని అందిం చారు. ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు కంప్యూటర్ యుగాన్ని ముందుకు తీసుకెళ్లా రు. ఐటీని వేగంగా అభివృద్ధి చేసే ముఖ్యమంత్రిగా నిర్ణయాలు తీసుకోవడంతో ఈరోజు ఈ ప్రాంతమంతా అత్యంత ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో అభివృద్ధి జరుగుతోం దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అభివృద్ధి ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనకు అవకాశాలు కల్పిస్తోంది. ఆర్థికంగా అభివృద్ధిపథం వైపు నడిచేందుకు ఉపయోగపడుతోంది. అందుకు కొనసాగింపుగా వైఎస్ఆర్ హయాంలో.. ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ, ఫార్మా రంగాల్లో పెట్టుబడులతో మరింత ముందుకు తీసుకె ళ్లారు. తెలంగాణ ఆదాయంలో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోంది. అందుకు కారణం ఆనాటి ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలు.దేశ రాజకీయాల్లో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, నందమూరి తారక రామారావు ఎంతో కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపించారు. రెండు.. మూడు తరాలకు మధ్య చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్ ప్రభావం చూపించినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లింది. సీజేఐగా జస్టిస్ ఎన్వీ రమణ, ఉప రాష్ట్రపతిగా ఎం.వెంకయ్యనాయుడు, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా జైపాల్‌రెడ్డి రాణించిన సందర్భాల నుంచి.. చట్టసభల్లో ఎవరైనా తెలుగు వారు మాట్లాడుతారా చూద్దామని ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్‌లో 35 శాతం మన హైదరాబాద్ నుంచి తెలుగువాళ్లే ఉత్పత్తి చేస్తున్నారంటే ఇది మనందరికీ గర్వకారణం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఉద్యోగకల్పనలో గత సర్కారు విఫలం

వీరంతా సివిల్స్‌లో విజయం సాధించి తెలంగాణకే రావాలని ఆకాంక్షించారు. "తెలంగాణ అధికారులు కేంద్రంలో ఉన్నా రాష్ట్రం కోసం కృషి చేయాలి. మా ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. ఇది దేశంలోనే రికార్డు. పదేళ్లలో పేరుకుపోయిన ఖాళీలను భర్తీ చేస్తూ ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నాం. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. గతంలో ఎన్నడూ 563 గ్రూప్ 1 ఉద్యోగాలు ఇవ్వలేదు. 14 ఏళ్లుగా వీటి నియామకాలు చేపట్టలేదు. ఇన్ని ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేక అడ్డుకునే కుట్ర చేశారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. ఈ విషయంలో కోర్టులు ప్రభుత్వానికి అండగా నిలిచాయి. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తాం." అని రేవంత్‌రెడ్డి తెలిపారు.





# అడ్డకులెన్నున్నా రైతు భరోసా ఆగదు

ప్రభుత్వం పదేళ్లపాటు గ్రూప్-1 పరీక్ష నిర్వహించలేదు. కానీ, ఈ ప్రభుత్వం తొలి ఏడాదే 56 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రైతు భరోసాపై ఎంతో దుష్ప్రచారం చేశారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా నిధులు పంపిణీ చేస్తాం. సాగు చేస్తున్న భూమికే రైతు భరోసా ఇస్తాం" అని భట్టి విక్రమార్క తెలిపారు.

### సీఎంఆర్ కళాశాల ఘటన..
# ఇద్దరి అరెస్టు

ధనలక్ష్మి, ఏ4గా అల్లం ప్రీతిరెడ్డి, ఏ5గా ప్రిన్సిపల్ అనంత నారాయణ, ఏ6గా కాలేజి డైరెక్టర్ మద్దిరెడ్డి జగన్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

# ఢిల్లీలో ఆప్ పాలన అధ్వాన్నం

నడపడం ఇదే తొలిసారని తెలిపారు.ఢిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ.. ఢిల్లీ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 12,200 కోట్లు కేటాయించిందని అన్నా రు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. రిథాలా-కుండ్లి మెట్రో పొడిగింపు, జనక్‌పురి-కృష్ణా పార్క్ మెట్రో లైన్, ర్యాపిడ్ రైల్ కారిడార్ వంటి ప్రాజెక్టులను ఆయన ప్రస్తావించారు. ఢిల్లీని ఎవరైనా అభివృద్ధి చేస్తే అది ప్రధాని మోదీ మాత్రమే అని అన్నారు.

# కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు

గత ఏడాది ఈ భవన యజమానులకు జీహెచ్ఎంసీ నోటీసులు ఇచ్చింది. ఆ తర్వాత హైకోర్టు సైతం అక్రమ నిర్మాణమని తేల్చింది. ఈ నేపథ్యంలో శనివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ భవనాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో ఆదివారం కూల్చివేత చేపట్టారు. భవనం మెయిన్ రోడ్డు పక్కనే ఉండటంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

### అటవీ శాఖ సిబ్బందిపై
# స్థానికుల రాళ్ల దాడి

ఇచ్చోడ(జనంసాక్షి):
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేశవపట్నంలో అటవీ అధికారులపై స్థానికులు రాళ్ల దాడి చేశారు. అక్రమంగా దాచిన కలప కోసం ఇళ్లలో అటవీ అధికారులు సోదాలు చేశారు.ఇళ్లలోకి చొరబడుతున్నారని వారిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో రాళ్లు విసరడంతో అటవీ సిబ్బంది భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో ఇద్దరు అటవీ శాఖ సిబ్బందికి గాయాలయ్యాయి. అటవీ శాఖ వాహనం అద్దాలు ధ్వంసమయ్యాయి. దీంతో గ్రామంలో పోలీసులు భారీగా మోహరించారు.

# రైతు భరోసా కుదింపుపై బీఆర్ఎస్ నిరసన

కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరి త్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు. డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్దాల కు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు.రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు.

**అప్పుడు ధనికరాష్ట్రమన్నారు..ఇప్పుడు అప్పులపాలైందని ప్రచారమా?**

దేశంలోనే ధనిక రాష్ట్రం తెలంగాణ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ అన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్రం అప్పులపాలైందని ప్రచారం చేస్తున్నారు. బాగోలేనిది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాదు.. మీ మానసిక పరిస్థితి. సరిదిద్దాల్సిన స్థానంలో కూర్చొని రాష్ట్రం గురించి తక్కువగా మాట్లాడతారా? వందరోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేశాని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ తెలంగాణ రైతులను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. రైతాంగం ఆ పార్టీని ఎప్పటికీ క్షమించదన్నారు.ఓట్ల కోసం కాంగ్రెస్ తప్పుడు హామీలిచ్చిందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధువుగా.. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి రాబందుగా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు."ఆనాడు రైతుబంధు కింద రూ.10వేలు ఇస్తే బిచ్చం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది ఏంటి? తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే.. వెంటనే వస్తానని రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉన్నారు.. రాహుల్ ఎక్కడున్నారు? రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని సీఎం చెప్పారు. 'ఇది నామాట కాదు.. సోనియాగాంధీ మాట' అని అనాడు చెప్పారు. రైతు భరోసా గురించి రేవంత్‌రెడ్డి చెప్తే నమ్మడం లేదని.. వరంగల్ డిక్లరేషన్ పేరుతో రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇది డిక్లరేషన్ కాదు.. రైతులకు ఇచ్చిన గ్యారెంటీ అని రైతు భరోసా గురించి ఆనాడు రాహుల్ చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది రేవంత్‌రెడ్డి. హైడ్రా, మూసీ పేరుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు అంటే పెట్టుబడులు పెట్టడానికి, అప్పులు ఇవ్వడానికి ఎవరు ముందుకొస్తారు?" అని కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని భారాస శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

### రష్యా, ఉత్తర కొరియాదళాలకు
# భారీ ప్రాణనష్టం

ఓటమిని చవిచూస్తున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. రష్యాలోని దక్షిణ కుర్స్క్ ప్రాంతంలో రెండు రోజులుగా జరుగుతున్న ఘర్షణల్లో తమ సైనికులు భారీగా విరుచుకుపడడంతో అక్కడి బలగాలకు భారీ ప్రాణనష్టం సంభవించిందన్నారు.యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన విదేశీ సైనికుల పేర్లు బయటకు రాకుండా రష్యా జాగ్రత్త పడుతోందన్నారు. కుర్స్క్ ప్రాంతంలో తమ సైన్యం ముగ్గురు ఉత్తర కొరియా సైనికులను హతమార్చి వారి గుర్తింపు పత్రాలను స్వాధీనం చేసుకుందని తెలిపారు. అయితే అందులో వారి పేర్లు, వివరాలను మార్చేసి రష్యాకు చెందిన వారిగా తప్పుడు పత్రాలు సృష్టించినట్లు గుర్తించామని పేర్కొన్నారు."గత రెండు రోజులుగా కుర్స్క్ ప్రాంతం లోని మఖ్నోవ్కా గ్రామ సమీపంలో జరుగుతున్న యుద్ధంలో మా బలగాలు పైచేయి సాధిస్తున్నాయి. ఇది యుద్ధంలో మాకు మరో ముఖ్యమైన ముందడుగు" అని జెలెన్స్కీ అన్నారు. స్వేసా పట్టణంలో రష్యా చేసిన దాడుల్లో పలు నివాస భవనాలు దెబ్బతిన్నాయని, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు. 2022 ప్రారంభం నుంచి రష్యా- ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం నడుస్తోంది. యుద్ధాన్ని ఆపాలని ప్రపంచ దేశాలు ఎంతగా ప్రయత్నిస్తున్నా ముగింపు ఛాయలు ఎక్కడా కనిపించడం లేదు. రష్యా సరిహద్దు ప్రాంతమైన కుర్స్క్‌లోని మూడు గ్రామాల్లో దాదాపు 10వేల మంది కిమ్ సైనికులు పోరాడుతున్నారు. యుద్ధంలో పోరాడే శక్తి వారికి లేకపోవడంతో ప్రాణనష్టం ఎక్కువగా ఉంటోందని అమెరికా సైతం అభిప్రాయం వ్యక్తం చేసింది. మరోవైపు చనిపోయిన ఉత్తర కొరియా సైనికుల ముఖాలను గుర్తుపట్టకుండా పుతిన్ సేనలు కాల్చేస్తున్నాయని జెలెన్స్కీ ఇటీవల ఆరోపించారు.


# భారీ మంచు తుపానుతో అమెరికా అతలాకుతలం

హెచ్చరికలతో అనేక రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సాస్, ఆర్కాన్సాస్ రాష్ట్రాలు ఇప్పటికే ఎమర్జెన్సీ విధించాయి. ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని మేరీల్యాండ్ గవర్నర్ కూడా ప్రకటించారు. మిస్సిస్సిపీ, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాలు కూడా ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని హెచ్చరించాయి. మిస్సోరీ, ఇల్లినోయిలో భారీ మంచు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.కన్సాస్, ఇండియానా తదితర ప్రాంతాల్లో 20 సెం.మీ, వర్జీనియాలో 10 నుంచి 25సెం.మీ మేర మంచు కురిసే అవకాశం ఉన్నట్లు అంచనా. ఈ తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వాషింగ్టన్ డీసీ, బాల్టిమోర్, ఫిలడల్ఫియాలు సిద్ధమవుతున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుందని.. వాహనదారులు మంచులోనే చిక్కుకుపోయే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మొత్తంగా అమెరికాలో పలు రాష్ట్రాల్లో కోట్ల మందిపై ప్రభావం చూపనుందని సూచించింది.

# పోర్‌బందర్ ఎయిర్ పోర్టులో కూలిన హెలికాప్టర్

మధ్యాహ్నం 12.10 గంటలకు హెలికాప్టర్ కుప్పకూలింది.పోర్‌బందర్ ఎయిర్ పోర్టులో హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతుండగా ప్రమాదం జరిగినట్టు ఐసీజీ అధికారులు తెలిపారు. హెలికాప్టర్‌లో ఇద్దరు పైలట్లతో సహా మొత్తం ముగ్గురు ఉన్నారని, ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారని పోర్‌బందర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ భగీరథ్ సింగ్ జజేజా తెలిపారు. ఐసీజీ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ (ఏఎల్‌హెచ్)లో ముగ్గురు సిబ్బంది ఉన్నట్టు చెప్పారు.కాగా, హెలికాప్టర్‌లో తీవ్రంగా కాలిపోయిన సిబ్బందిని బయకు తీసి హుటాహుటిన పోర్‌బందర్‌లోని ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ వారు కన్నుమూశారని కమలాబాగ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ కన్మియ తెలిపారు.ఇప్పటికే ఏఎల్‌హెచ్ హెలికాప్టర్లలో కీలకమైన రక్షణ చర్యలకు హిందూస్థాన్ ఏరోనాటికల్ సంస్థ ఇప్పటికే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. గతేడాది కూడా ఈ శ్రేణి హెలికాప్టర్లు ప్రమాదాలకు గురయ్యాయి. వీటిల్లో డిజైన్ సమస్యలు ఉండటంతో చాలా చోట్ల వీటిని వాడటంలేదు.గతేడాది మార్చి 8న మన నౌకాదళానికి చెందిన ఏఎల్‌హెచ్ ధ్రువ్ ముంబయి తీరంలో ప్రమాదానికి గురైంది. అందులోని ముగ్గురు సిబ్బందిని నేవీ పెట్రోలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్ సాయంతో రక్షించారు. ఈ ఘటన తర్వాత వీటి వినియోగాన్ని త్రివిధ దళాల్లో నిలిపివేశారు. కొన్నాళ్లకు సైన్యం వీటి సేవలను పునరుద్ధరించగా.. ఆ తర్వాత కొన్నాళ్లకే మరో హెలికాప్టర్ కూలిపోవడం గమనార్హం. నాడు సాంకేతిక లోపం తలెత్తడంతో జమ్మూకశ్మీర్‌లోని కిశ్త్వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో అత్యవసరంగా దించేందుకు ప్రయత్నిస్తుండగా ఈ చాపర్ కుప్పకూలింది. ఆ ఘటనలో తెలంగాణకు చెందిన సాంకేతిక నిపుణుడు పబ్బల్ల అనిల్(29) మృతి చెందారు.

# ‘పేరె(లో)ల్లి’



- ఖమ్మంలో అశాంతి వాతావరణం.
- నగర బహిష్కరణ చేయాలంటూ ప్రజల డిమాండ్.
- ఖమ్మానికి మాయని మచ్చగా...
- కబ్జాలు, దౌర్జన్యాలు అతని జీవనోపాధి

**ఖమ్మం (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలోని ఇందిర నగర్ కు చెందిన పేరెల్లి ప్రవీణ్ కుమార్ అనే రౌడీషీటర్ ని రిమాండ్ కు తరలించారు. నేరాలకు పాల్పడుతూ, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్ పేరల్లి ప్రవీణ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలిసులు ప్రకటన విడుదల చేసారు. ఇందిరానగర్ ప్రాంతంలో రోడ్డు ను అక్రమంగా అక్రమించి వేసిన రేకుల షెడ్ ను మున్సిపల్ అధికారులు విధినిర్వహణలో భాగంగా జేసీబీ తో తొలగించి వెళ్తున్న సమయంలో మునిసిపల్ సిబ్బందిపై ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అడ్డుకొని దౌర్జన్యంగా దాడులు చేసి ఐరాన్ రాడ్‌తో జేసీబీ అద్దాలను పేరల్లి ప్రవీణ్ అతని సోదరుడు రవికుమార్ ధ్వంసం చేసిన ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



దాడి చేసిన నాటి నుండి పరారీలో వున్న నిందితుడు భూకబ్జాలు చేస్తూ...బెదిరింపులు పాల్పడుతూ... డబ్బులు డిమాండ్ వంటి వరుస నేరాలు చేస్తున్న నేపథ్యంలో సెక్షన్ 111 బీఎన్ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

### చిల్లర పనులు.. ఆవారా వేషాలు

ఓ గుడిలో పూజారిగా విధులు నిర్వర్తిస్తూ జీవనం వెళ్లదీస్తున్న అమాయక వ్యక్తిని గతంలో హత్య కేసుతో పాటు దోపిడీ, దౌర్జన్యలు, హత్యాయత్నం వంటి మూడు కేసుల్లో నేరాలు రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ.... సత్ప్రవర్తనతో జైలు నుండి విడుదలై తిరిగి పలు మార్లు ఊచలు లెక్క పెట్టి వచ్చాడు. ఎలాంటి పరివర్తన లేకుండా నేర ప్రవృత్తి కొనసాగిస్తున్నాడు. గతంలో ఇతనిపై ఖమ్మం , నల్గొండ జిల్లాలో సుమారు 30 కేసులు నమోదు కాగా, 21 కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్న పేరెల్లి ప్రవీణ్ కుమార్ ఏదైనా భూ వివాదం వుంటే తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా అక్రమించడం, బాధితులపై దౌర్జన్యం చేయడం, అడ్డుకున్న వారిని చంపుతానని బెదిరించడం నైజంగా మారింది.

### కుటుంబ సభ్యుల భాగస్వామ్యం?

పేరెల్లి ప్రవీణ్ కుమార్ కు కుటుంబ సభ్యులు సహకరిస్తారని, ఏదైనా గొడవ చేయాల్సి వస్తే కుటుంబ సభ్యులంతా కలిసి దాడులు చేస్తారనే ప్రచారం ఉంది. ఇందిర నగర్ లో అశాంతి వాతావరణం నెలకొల్పి ప్లాట్లు ఇప్పిస్తానని, సెటిల్మెంట్ చేస్తానని వైట్ కాలర్ ప్రజలను బెదిరించడమే ఇతని ప్రధాన వృత్తి. అనేక పెండ్లిళ్లు చేసుకొని ఊరి మీద పడి తిరుగుతుంటాడు. గతంలో ఖమ్మంలో పని చేసిన ఓ ఏసిపి పై నిరాధార ఆరోపణలు చేసాడు. ఈ మధ్య కాలంలో రిటైర్డ్ అయినా ఓ ఏసిపి ప్రవీణ్ వెనుక ఉండి ఆరోపణలు చేయించాడని సమాచారం. మాజీ మంత్రి వద్ద తాను ఎంత చెబితే అంత అంటూ సెటిల్మెంట్లకు తెరలేపాడు. ఆ డివిజన్ కార్పోరేటర్ ను అనేక ఇబ్బందులకు గురి చేసాడని సమాచారం.

అమ్మపాలెం సమీపంలో రాజ్యతండా వద్ద ఓ సెటిల్మెంట్ లో భారీగా వెనకేసుకున్నాడని సమాచారం. మాజీ ఏసిపి ప్రవీణ్ ఇంట్లో సోదాలు చేస్తే నివ్వెర పోయే విధంగా భారీగా భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు లభ్యమయ్యాయి. వాటిని ఏం చేసారో తెలియదు. పేరెల్లి ప్రవీణ్ చీకటి దందాపై పోలిసులు ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది.

### స్వతహాగా భయస్తుడు

ప్రవీణ్ స్వతహాగా భయస్థుడు. వికృతరూపంతో జడలు వేసుకొని , కండలు తిప్పుకొని ప్రజలను ఆకారంతో భయపెట్టడం తప్పా , ప్రవీణ్ కు తనలాంటి ప్రత్యర్థి తలపడితే కాళ్ల బేరానికి వస్తాడని సమాచారం. ఇతని మాటలు కోటలు దాటుతాయి, సంబంధం లేని నేరాలను తానే చేసానని సామాన్యుల ముందు చెప్పుకొని గొప్పలు పోతాడు. వాస్తవానికి చిల్లర దొంగతనాలతో మొదలైన తన ప్రస్థానం.. ఓ అమాయకుడిని హత్య చేసి తానేదో గొప్ప పనిచేసి జైలుకు వెళ్లినట్లు భావిస్తున్నాడు. క్రమశిక్షణకు మారు పేరైనా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇలాంటి నేరగాళ్లను ఏరివేత కార్యక్రమం చేపట్టి తుమ్మల మంత్రిగా ఉన్న సమయంలో నేరాలు, ఘోరాలు లేని ఖమ్మంగా తీర్చిదిద్ది సామాన్యుడి భూములకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ‘జనంసాక్షి’ నూతన క్యాలండర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం

- రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 05 (జనం సాక్షి) :** ‘జనంసాక్షి’ 2025 నూతన క్యాలెండర్ ను ఆదివారం రోజు కరీంనగర్ బ్యూరో బుర్ర పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హుస్నాబాద్ నియోజక వర్గం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... భిన్నమైన కథనాలతో ప్రజల మనసును చూరగొంటూ జనంసాక్షి ముందుకు వెళుతుందని అన్నారు. పత్రికలు సమాజంలో నిష్పక్షపాతంగా ఉండాలని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రోత్సాహకంగా ఉండాలని, ప్రజా సమస్యలను వెలికి తీయాలని అప్పుడే పత్రికలకు సరైన గుర్తింపు, గౌరవం వస్తుందన్నారు. ప్రజల శ్రేయస్సుకోసం పాటుపడుతున్న జనంసాక్షి దినపత్రిక రానున్న రోజుల్లో మరింత మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బ్యూరో, బుర్ర పరశురామ్ గౌడ్ , సిద్దిపేట బ్యూరో మన్నె వెంకట్, మార్కెటింగ్ మేనేజర్ విజయ, విలేఖర్లు మధుసూదన్ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, గొట్టె అర్జున్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ అకాడమీ ప్రారంభం



**బెల్లంపల్లి, జనవరి 5, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీని ఆదివారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ అకాడమీలో మొదటి బ్యాచ్ 15మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రికెట్ అకాడమీ ఏర్పాటు వల్ల నాణ్యమైన క్రికెటర్లు లభిస్తారని, శిక్షణ పొందిన క్రికెటర్లు రాణించి మంచి పేరు ప్రఖ్యతులు సాధించాలని కోరారు. క్రికెట్ అకాడమీ ఏర్పాటు వల్ల చేయడం హర్షనియమని, అకాడమీకి తగిన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, శ్రీధర్, లయన్స్ క్లబ్ సభ్యుడు రాజమల్లు, అకాడమీ కో ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేష్, అకాడమీ సభ్యులు పైడిమల్ల నర్సింగ్, రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

## తొలిదశ ఉద్యమకారులను ఆదుకోవాలి



**బెల్లంపల్లి, జనవరి 5, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం కోసం 1979లో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి జైలు శిక్ష అనుభవించిన తొలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమకారులు కోరారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంజిరాల రాజన్న ఇంటి వద్ద 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేశారు. నల్లమసామి జాగేటి బాపు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాగేటి బాపు మాట్లాడుతూ తొలి దశ ఉద్యమకారులని గుర్తించి ప్రతి కుటుంబానికి ప్రత్యేకమైన రిజర్వేషన్ తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి కుటుంబంలో ఒకరికి ఇవ్వాలని అన్నారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం ఉద్యమం చేసిన మొదటి దశ ఉద్యమకారులకు పెన్షన్ ఇస్తుందని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో మమ్మల్ని గుర్తించి పెన్షన్ ఇస్తూ ఆర్థికంగా ఆదుకోవాలి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జాగేటి బాపు, జంజీరాల రాజం, సత్యనారాయణ, జాంగిర్ పాషా, నలిగొండ సత్యనారాయణ, ఈట మల్లేష్, జెర్రిపోతుల మొగిలి, తోకల లింగయ్య, రెడ్డి రాజం తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాను రూ 15 వేలు వానాకాలం పంటతో కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం

**హైదరాబాద్, జనవరి 5 (జనంసాక్షి) :** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ. 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, రాష్ట్ర క్యాబినెట్ రూ 12 వేలు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, తీగల సాగర్ అన్నారు. రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడం అని స్వామినాథన్ కమిషన్ గుర్తించిందని, రైతన్న ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు భరోసాను ప్రకటించిందని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసాకు ఎకరాకు రూ 7,500 ఇవ్వలేదని తెలిపారు. ఇస్తారో లేదో స్పష్టత లేదని అయితే రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారని, వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ రూ.15 వేలుని కాదని రూ.12,000 ప్రకటించడం అన్యాయమని, రాష్ట్ర క్యాబినెట్ పునర్ ఆలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15,000 అందించాలని, వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాలో వేయాలని, ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.



## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి

**స్టేషన్ ఘన్పూర్, జనవరి 05, (జనంసాక్షి) :** హైదరాబాద్ లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి చల్లా సుధీర్ రెడ్డి శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి


- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట, జనవరి 05 (జనంసాక్షి) :** ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో చేపట్టిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతుందని, ఈ నేపథ్యంలో లక్షెట్టిపేట మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువలో అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, ప్రారంభానికి సిద్ధం చేసే విధంగా గుత్తేదారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

## మావోయిస్టులు అమర్చిన ప్రెసర్ బాంబు పేలి వ్యక్తికి గాయాలు






**నూగూర్ వెంకటాపురం జనవరి 5(జనం సాక్షి ):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ముత్యం దార అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ప్రెసర్ బాంబు పేలిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఇంట్లోకి వంట చెరుకు కోసం అడవి లోకి ముగ్గురు కలిసి వెళ్లడం జరిగింది. ముగ్గురిలో ఒకరైన బొగ్గుల నవీన్ అనే వ్యక్తి అంకన్న గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిపారు. బొగ్గుల నవీన్ ముత్యం దార అడవి లో వంట చెరుకు కోసం వెళ్తూ మావోయిస్టులు అమర్చిన ప్రెసర్ బాంబుపై కాలు వేయడంతో తన ఎడమ కాలు నుజ్జు నుజ్జు అయిందని అన్నారు. తన తోటి వెళ్లిన వారు స్థానికుల సహాయంతో స్థానిక ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం ఆసుపత్రి కి తరలించారు. అక్కడ నుండి ములుగు తరలించనున్నట్లు వైద్యులు తెలిపారని అన్నారు. విషయం తెలుసు కున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రైతు భరోసా కాదు.. రైతుపై రాబంధుల హింస

- పెద్ది అరెస్ట్ రాష్ట్ర ప్రభుత్వ పిరికిపంద చర్య
- మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ ఆకుల శ్రీనివాస్
- బిఆర్ఎస్ మడలాధ్యక్షుడు రాజేశ్వర్ రావు



**వరంగల్ ప్రతినిధి: డిసెంబర్ 5 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా రైతులకు సంవత్సరానికి 15వేలు రూపాయల రైతు భరోసా నిధులను విడుదల చేయాల్సి ఉండగా 12వేలు రూపాయలు ఖరారు చేయడం రైతులను హింస పెట్టడమే అని, రాబందు హింసల పాలక ప్రభుత్వం తీరు కనబడుతుందని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు సుఖినే రాజేశ్వర్ రావు అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పై విడుదల చేసిన విధి విధానాలతో రైతాంగం నష్టపోతుందని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్ రెడ్డి గారి అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వ పిరికి చర్య, అప్రజా స్వామికమని విరుద్ధంఅని అన్నారు. దీనిపై రేపు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు, మాజీ నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మెన్ పొన్నం మొగిలి, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు, మాజీ ఎంపీటీసీలు పిండి కుమారస్వామి, సింగతి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో ఘనంగా ఉమెన్ టీచర్స్ డే సంబరాలు






**హైదరాబాద్, జనవరి 5 (జనంసాక్షి) :** సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా విజ్ఞానదర్శిని ఆధ్వర్యంలో డాక్టర్ ప్రతిభాలక్ష్మి అధ్యక్షతన ఉమెన్ టీచర్స్ ఫెస్ట్‌ని ఉస్మానియా క్యాంపస్ లోని మెగాస్టార్ ఆడిటోరియంలో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలలోని మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరికి సైంటిఫిక్ మోడల్స్ సెమినార్స్ పెయింటింగ్ డాన్స్ సింగింగ్ పోయెట్రీ స్కిట్ మొదలైన విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి ప్రైజ్ మనీతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు జడ్జి డా.జస్టిస్ రాధా రాణి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ టి రాజు, సుబ్రహ్మణ్యం ఎల్ఐసి, తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, ప్రకృతికవి జయరాజు, ఫెస్ట్ ఆహ్వానసంఘం అధ్యక్షురాలు అద్దంకి నాగమణి దయాకర్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ.. మహిళలకు విద్య ఎంత ఉపయోగకరమైనదో వివరించారు మహిళల మహిళా సాధికారత కోసం సావిత్రిబాయి పూలే తీసుకున్నటువంటి నిర్ణయాలను ఆమె ఎదుర్కొన్నటువంటి పరిస్థితులను వివరించి ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు ఆనాడు సావిత్రీబాయి పూలే వేసిన మొదటి అడుగు నేడు కోట్లాదిమంది మహిళల విద్యా ప్రస్థానమైంది. అన్నారు. విజ్ఞానదర్శిని విజ్ఞప్తి మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారి చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సావిత్రీబాయి పూలే జయంతిని వుమెన్ టీచర్స్ డే గా ప్రకటించినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తూ ఫెస్ట్ కు హాజరైన వారు తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సభలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ గారు మాట్లాడుతూ మహిళా సాధికారిక కుటుంబం నుంచే మొదలవ్వాలని మహిళలందరూ అన్ని రంగాల్లోనూ ముందుకు రావాలని రాణించాలని పిలుపునిచ్చారు మరియు టి రాజు గారు మాట్లాడుతూ విద్యార్థులను ముందుకు నడిపించడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర యొక్క ఆవశ్యకతను తెలుపుతూ వారిని ప్రోత్సహించారు. ప్రకృతికవి జయరాజు గారు మాట్లాడుతూ మహిళా సాధికారికత సమాజానికి ఎంత అవసరమో మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శని వ్యవస్థాపక అధ్యక్షులు టి రమేష్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తీసుకొని దేశ మహిళలందరూ కూడా వైజ్ఞానిక ఆలోచనతో ముందుకు సాగాలని మూఢనమ్మకాలకు మూడవిశ్వాసాలకు దూరంగా ఉండాలని విజ్ఞానదర్శిని మహిళల కోసం మహిళల సాధికారణ కోసం ఎంతో కృషి చేస్తుందని ఆ కృషి ఫలితంగానే జనవరి మూడును ఉమెన్ టీచర్స్ ఫెస్ట్ గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని ట్రెజరర్ తులసిరాం, విజ్ఞాన దర్శిని కోర్ కమిటీ మెంబర్స్ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ ప్రతిభ లక్ష్మి, సూర్య, శ్రీ తేజ, సౌభాగ్య, స్రవంతి ముత్యాల, యువరాణి, శశాంక్, శోభారాణి, బొల్లి ఆదాం రాజ్, విజ్ఞాన దర్శిని నాయకులు మహమ్మద్ అలీ, చిట్టబోయిన విష్ణువర్ధన్, రాజు, ప్రశాంత్, శ్రీనివాస్, జెపి కడియాల, పద్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
06 జనవరి 2025

# ఆదివాసీ గ్రామాలా? పోలీస్ క్యాంపులా?

**ఆదివాసీల భవిష్యత్తు ప్రశ్నార్థకం? మధ్యభారత ఆటవీ ప్రాంతాలు 29 రకాల విలువైన ఖనిజాలకు కోట్లాది విలువైన సంపదలకు పుట్టినిల్లుగా ఉంది. అది మన దేశ ప్రజలందరి సంపద. అందరికీ అధికారం ఉంటుంది. కేవలం అధికారం ఉన్న ప్రభుత్వాలకే కాదు. ప్రభుత్వాలు తమకు మాత్రమే అధికారం ఉన్నట్లుగా భావిస్తాయి. కానీ అడవిలోని ఆదివాసీలకు ఎంత అధికారం ఉంటుందో, అంతే హక్కు మనందరికి ఉంటుంది. వారు పోరాడుతున్నారు. ప్రాణ త్యాగం చేస్తున్నారు. కనీసం వాళ్ళకోసం గొంతెత్తడానికి నాగరికత తెలిసిన వాళ్ళం కదా, భయపడుతున్నాం. అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు. మనం ఆదివాసీల పక్షాన మాట్లాడుదాం. వారిపై అమలవుతున్న ఆపరేషన్ కగార్ యుద్ధాన్ని నిలువరించడానికి మన వంతు బాధ్యతను స్వీకరిద్దాం.**


1990 తర్వాత అడవిలో గుర్తించబడిన కోట్లాది విలువైన ఖనిజాలు ఒకవైపు, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఆర్థిక సంక్షోభాలు మరొకవైపు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. దానికి పరిష్కారంగా మనలాంటి మూడవ ప్రపంచ దేశాల్లో ఉన్నటువంటి విలువైన ఖనిజ సంపద సామ్రాజ్యవాదుల దృష్టిలో పడింది. సామ్రాజ్య వాదం అంటేనే పెట్టుబడిదారీ అత్యున్నత దశ. ఈ దశలో గుత్తపెట్టబడి దారీ కంపెనీల వైపు మన దేశ ప్రభుత్వాలు నిలబడి ఉన్నాయి. అంటే పాలక వర్గాలు బడా కంపెనీల కనుసన్నల్లో కొనసాగుతున్నాయి. ఎంత ప్రజాస్వామిక దేశమైనప్పటికి కంపెనీల ప్రయోజనాలే దేశ ప్రయోజనా లుగా, దేశ అభివృద్ధిగా ప్రచారం చేస్తూ పాలకులు కీర్తిస్తున్నారు. వాస్తవం మాత్రం అది కాదు. మన వనరులను కంపెనీలు దోపిడీ చేయకుండా ప్రభుత్వం నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎంతైతే ఖనిజాల వెలికితీత అవసరమో ఆ మేరకే వెలికి తీయడం అందులో భాగంగా అక్కడ ఉన్న ఆదివాసుల అన్ని ప్రయోజనాలకు జీవితాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా రాజ్యాంగబద్ధ చట్టాలైన 1996 పేసా చట్ట ప్రకారం నడుచుకోవడం గ్రామసభ తీర్మాణాలు అమలు జరపడంతోనే ఆదివాసులు నిజంగా అభివృద్ధి చెందుతారు. కానీ 2005 నుంచి నేటి వరకు అటువంటి చట్టబద్ధ పాలన లేకుండానే ఆయుధాలతో అణచివేతనే లక్ష్యంగా వచ్చిన ప్రతీ ప్రభుత్వం పాలన చేస్తూ వచ్చింది. అందుకే రెండు దశాబ్దాలుగా వేలాది ఆదివాసులు ప్రాణాలను ఫణంగా పెట్టి వనరులను రక్షించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మన వనరులను కంపెనీలచే దోపిడీ చేసిస్తూ ప్రభుత్వాలలో ఉన్న రాజకీయ పార్టీలు తమ మేలు చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ వనరుల దోపిడీ కనిపిస్తుంది. తాము దేశభక్తులమని ఒక వైపు చెబుతూనే, మరొక వైపు ఈ దేశ వనరులను కంపెనీలకు అప్పగించే ప్రయత్నాన్ని ఆదివాసీలు తట్టుకోలేకనే నిజమైన భూమి పుత్రులుగా దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధమవుతూ వందలాది సంవత్సరాల నుండి తరతరాలుగా కాపాడుతూ వస్తున్నారు. నేడు గతంలో వలె బీర్సాముండా, కొమరంభీం వలె కాక, మావోయిస్టు ఉద్యమం వారి ఉద్యమాలకు అండగా నిలబడుతుంది. దాన్ని సాకుగా చేసుకొని ఒక శత్రుదేశంపై యుద్ధం చేసినట్లుగా నిరాయుధ ఆదివాసులపై భారత ప్రభుత్వం 2005 నుండి పరోక్ష యుద్ధం 2024 నుండి ఆపరేషన్ కగార్ పేరుతో ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమైంది. ఆ యుద్ధంలో భాగంగానే 300 క్యాంపులతో లక్షలాది బలగాలతో సుధ్యభారతం యుద్ధక్షేత్రాన్ని తలపిస్తున్నాయి. ఈ యుద్ధంలో మనమెటువైపో ఆదివాసులు తేల్చుకోమంటున్నారు. నెత్తురున్న మనుషులుగా స్పందించి న్యాయం వైపు నిలబడతారా? దళారులుగా మారుతున్న ప్రభుత్వాలకు అండగా ఉండి మన వనరులపై బాధ్యత లేకుండా వ్యవహరిస్తారా? తేల్చుకోమంటున్నారు. దండకారణ్యంలో నేడు జరుగుతున్న రాజ్యహింస గతంలో రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న అణచివేత స్థాయిని మించిపోయి ఆదివాసుల హణనమే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతున్నది. ఆదివాసీ గ్రామాలన్నీ పోలీసు క్యాంపులుగా మారిపోయాయి. ఆదివాసుల భవిష్యత్తు పూర్తిగా ప్రశ్నార్థకంగా మారింది. వాళ్ళు ఈ యుద్ధంలో జీవించడమా, మరణించడమా తేల్చుకోవాల్సిన స్థితికి ఏర్పడింది. ఆదివాసీ గ్రామాలను చుట్టుముడుతూ వారిని హత్య చేయడానికి 14000 నుండి 20000 ప్యారామిలటరీ బలగాలు గ్రామాలను, ప్రాంతాలను చుట్టుముడుతున్నా యంటేనే అక్కడ ఏం జరుగుతుందో ఎక్కడ హత్య జరుగుతుందో బయటి ప్రపంచానికి తెలిసే అవకాశమే లేకుండా పోయింది. ఆపరేషన్ కగార్ హత్యాకాండ జనవరి 2024 నుండి కొనసాగుతూ 6 నెలల పాపతో మొదలైన హత్యాకాండ 60 ఏళ్ళ వృద్ధులను సైతం విడువకుండా 300 మార్కును దాటేసింది. కానీ ఈ హత్యాకాండను విచారించడానికి దేశంలో ఉన్న ఏ హక్కుల సంఘానికి, 16 హక్కుల సంఘాలతో ఏర్పడిన సమన్వయ హక్కుల సంఘానికి కూడా అవకాశం లేకుండా చేసింది. అంతేకాక ఈ మారణహోమంపై 'ఎఫ్ఎసిఎఎం' ఆధ్వర్యంలో ఐక్యరాజ్య సమితికి నివేదికను కూడా సమర్పించింది. దీనిపై జాతీయ స్థాయిలో గాని, అంతర్జాతీయ స్థాయిలో కాని విచారణ చేసే అవకాశం లేకుండా చేయడమంటే ఆదివాసీల వాణనాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తూ ఉనికిలో ఆదివాసులు లేకుండా చేయడానికి చేస్తున్న ప్రభుత్వం యుద్ధనీతిని మనందరం ఇండిచాల్సి ఉంది. ఇప్పటికే ఆ ప్రాంతంలో 6000ల కు పైగా ఆదివాసీలను లొంగిపోయారని



చూపెడుతున్నది ప్రభుత్వం. కానీ ఎంతోమందని హత్య చేస్తూ పాక్షిక నిజాలనే బయటి ప్రపంచానికి విడుదల చేస్తున్నాయి. మొత్తంగా దేశం నుండే విడగొట్టబడి ఒక నిషేధ ప్రాంతంగా బస్తరు మార్చివేయడం ప్రజాస్వామ్యంలో ఒక ప్రజాస్వామిక లక్షణమవుతుందా? కనీసం విజాలను తెలుసుకొనే హక్కుల సంఘాలను కూడా చత్తీస్ ఘడ్లో అడుగుపెట్టనీయకుండా నిర్బంధాన్ని అమలు చేస్తే ఆదివాసీ ప్రజలు మన దేశ ప్రజలు కాకుండా పోతారా? ఎందుకు వారిని లక్షలాది బలగాలు వందలాది క్యాంపులతో వారి గూడాలను చుట్టుముట్టి వారి భవిష్యత్తును అంధకారం చేయాలనుకుంటున్నది ప్రభుత్వం. ఇది మనలాంటి ప్రజాస్వామ్య దేశంలో కొనసాగాల్సిన పాలన ఆసలే కాదు. ప్రజాస్వామిక వాదులందరూ ఈ ఆదివాసుల హత్యా కాండను బలంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. క్యాంపులు ఆదివాసీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు సహజవనరుల దోపిడిని ఆదివాసీలు ఆటంక పరచవద్దు, వారికి మద్దతుగా మావోయిస్టులు కూడా రావొద్దు అనే ఆదివాసీ పోరాటాలను ఉద్యమకారులను అంతం చేసే అంతిమ యుద్ధంగా కేంద్ర ప్రభుత్వం పరిగణిస్తూ ఉన్నది. కానీ ప్రకటనలో మాత్రం గ్రామస్తులను నక్సలైట్ల నుండి కాపాడడానికి ఆదివాసీలకు ప్రభుత్వం విశ్వాసం కల్పించడానికి, వారికి అభివృద్ధిని కల్పించడానికి, వారికి భద్రతను కల్పించడానికి చేస్తున్నట్లుగా ప్రచారం చేస్తున్నాయి. ఇదంతా కూడా బడా కంపెనీల దోపిడీకి ఆదివాసులు సహకరించాలనే ప్రభుత్వం కుట్రలతో ఎత్తుగడలు చేస్తుందని అర్థం చేసుకున్న ఆదివాసీలే గత మూడేళ్లుగా క్యాంపులకు వ్యతిరేకంగా తమ హక్కుల కోసం గాంధేయ పద్ధతిలో ప్రజాస్వామ్య బద్ధంగా 18 చోట్ల నిరంతరాయంగా ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ ఆందోళనకు కూడా ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కరించిన దాఖలాలు లేవు. ఇదే మరొకవైపు సాయుధ పోరాటం వైపు ఆదివాసులను వెడుతున్నట్లుగా మనం ఎందుకు భావించకూడదు. చివరికి ఇలాంటి శాంతి పోరాటాలపై కూడా కాల్పులు జరిపి (పిలింగర్) నలుగురిని హత్య చేసి ఎన్ కౌంటర్గా ప్రచారం చేసిన ఘనత చత్తీస్ ఘడ్ ప్రభుత్వానిది. కానీ ఆ ఘటనపై ఇప్పటికి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. కాకపోగా బాధిత కుటుంబాలు కోటి రూపాలయ నష్టపరిహారం డిమాండ్ చేస్తే కేవలం 10 వేల వరకే మాట్లాడిన స్థితిలో సమస్య అలాగే ఉండిపోయిన స్థితి మనందరికి తెలుసు, 1 జనవరి 2024 నుంచి 6 నెలల పాప మంగ్లీ హత్యను వక్రీకరిస్తూ నక్సల్ కాల్పుల్లో ఒకరు చనిపోయారని చెప్పాలని మంగ్లీ తల్లిపై తీవ్రమైన ఒత్తిడి తెస్తూ చివరికి మంగ్లీ అంత్యక్రియలకు తల్లిని కూడా హాజరు కాకుండా చేశారు. ఎక్కడ మీడియాతో కలిస్తే తమ రహస్యాలు బయటపడతాయో అని భయపడ్డారు. ఇలాగే గతంలో ఆదివాసీ హక్కుల కార్యకర్త టీచర్ సోనిసోరి భర్తను అక్రమ కేసుల్లో ఇరికించి థర్డ్ డిగ్రీ అప్లై చేస్తే పోలీస్ స్టేషన్లో చనిపోయాడు. అతని అంత్యక్రియలకు కూడా పోనిసోరిని వెళ్ళనీయకుండా చేశారు. ఇది అక్కడ జరుగుతున్నటువంటి ప్రజాస్వామ్య పరిపాలన, సాల్వాజుడుం నుండి నేటి కగార్ వరకు ఆదివాసీల జీవితం నిత్యం భయంభయంగా జీవించే స్థితిలోకి నెట్టివేయబడింది. దేశానికి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ఉన్నాయా? లేదా? అనే అనుమానం మనందరికి కలుగుతుంది. భారత ప్రభుత్వం దేశ మూలవాసులైన ఆదివాసీలను మన దేశ ప్రజలుగా గుర్తించకపోవడాన్ని ప్రభుత్వాలు చేస్తున్న నేరం కాదా? ఇది ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు చేయకూడని హత్యాకాండను అక్కడి ఆదివాసీలు అంతిమంగా మీరు ఎటువైపు నిలబడ్డారని మనందరిని ప్రశ్నిస్తున్నారు. ఉద్యమాలకు ప్రజాస్వామ్యాలు పరిష్కారాలను చూపెట్టకపోతే ఉద్యమాలను అణచివేయ గలనని ముందుకు వెళితే ఉ ద్యమాలు అణచివేయపడక పోగా వాటి విప్లుతి పెరుగుతుంది. ఆదివాసీ ఉద్యమాలు అణచివేతతో నిలువరించలేమనే కదా నిజాం కాలంలో కొవ లో కొమరం భీం పోరాట ట కాలంలో "హేమండార్ఫ్' తో ఒక సామాజిక శాస్త్రవేత్తను ఆదివాసీ జీవితాలపై పరిశోధన చేయించి ఉంచి వారి వారి హక్కులను కలను కాపాడే కాపాలి ప్రయత్నం నిజాం ప్రభుత్వం చేసింది వాస్తవమే కదా? కానీ నిజాం పాలనకు పూర్తిగా వ్యతిరేకించే బిజెపి ప్రభుత్వ ఐత్వం తాను చేస్తున్నదేమిటి? తానే ఈ దేశానికి ప్రభుత్వంగా మారి తన ప్రజలను వేటాడి వెంటాడి హత్య చేయడం ఒక హంతక ప్రభుత్వంగా మారుతూనే ప్రజ ప్రజలు మాత్రం ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని హితబోధ చేయ చేయడం ఏ విధంగా న్యాయంగా ఉం ఉంటుంది. ఒక వైపు మత మతోన్మాద హింస మరొకవైపు బడా కంపెనీల కోసం ఆదివాసీల హననం. ఇది ఖచ్చితంగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు కొనసాగించే అణచివేత పాలనే తప్ప ప్రజాస్వామిక పరిపాలన కాదు. ఏడాది కాలంగా ఎంతో మంది మేధావులు ఎన్నో రకాలుగా ప్రపంచ దృష్టికి ఐక్యరాజ్య సమితి దృష్టికి ఈ హత్యాకాండను తీసుకెళ్ళినప్పటికి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. పోగా ఇంకా అణచివేతను తీవ్ర స్థాయిలో కొనసాగిస్తున్నాయి. బస్తర్ దండకారణ్యంలో ప్రతి 2 నుంచి 5 కిలోమీటర్లకొక కేంద్ర సాయుధ బలగాల క్యాంపు ఏర్పాటు కాబడ్డాయి. 2023 ఫండరీ సిలిగేర్ల మధ్య 123.8 కిలోమీటర్ల మధ్యలో 28 పారా మిలటరీ బలగాలు, ఆవపల్లి, వాటి మధ్య గల 20.8 కిలోమీటర్ల రోడ్డులో నాలుగు క్యాంపులు గతంలో ఉండేవి. నేడు బీజాపూర్ డోర్నపాల్ పట్నాల మధ్య 138 కిలోమీటర్ల మధ్యలో 28 క్యాంపులు ఏర్పాటు కాబడ్డాయి. మొత్తంగా బస్తర్ జిల్లాలో 300 క్యాంపులు పనిచేస్తున్నాయి. బస్తర్ ప్రాంతంలో నెలకొల్పిన వందలాది క్యాంపులు కానీ 6 లైన్ల రహదారులు కానీ వాటిని నిర్మించింది ప్రధానంగా మైనింగ్ కార్యకలా పాల కోసమే తప్ప ఆదివాసీల అభివృద్ధి కోసం కాదు. నక్సలైట్ల ప్రభావం లేని ప్రాంతాల్లో కూడా క్యాంపులు నెలకొ ల్పారు. దానికి కారణం అక్కడ కొనసాగుతున్న మైనింగ్ గనులే. దీంతో మనకు అర్థమవుతున్నది మైనింగ్ కోసమే తప్ప ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏ పనీ చేయడం లేదు. ఆదివాసీల అభివృద్ధికి మైనంగ్ ఏ రకంగానూ ఉప యోగపడడం లేదు. కంపెనీల దోపిడీ కోసం ఏర్పాటు కాబడ్డ 6 లైన్ల రహదారులను వ్యతిరేకిస్తున్నందుకు బూర్కాపాల్ లాంటి ఘటనలు జరిగితే ఆ గ్రామంలోని మగవాళ్ళందరిని కుటుంబ సభ్యులకు చెప్పా పెట్టకుండా ఎత్తుకెళ్ళి సుక్మా జైల్లో రహస్యంగా నిర్బంధించారు. హత్యాకేసులను నమోదు చేశారు. ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం పొందడానికి హత్యాకాండలు జరుపకుండా రాజ్యాంగ హక్కులు అమలు జరిపితే వారు విశ్వాసం పొందు తారు. అలా కాకుండా ప్రజలేమైతే మనకేంటని ప్రభుత్వాలు వ్యవహరిస్తే కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగా కంపెనీలకు సహజ వనరులను అందిస్తే తెలంగాణ ఎలాగైతే వలస పాలకుల చేతుల్లో ఒట్టిపోయిందో నేడు దేశంలో ఉన్న ముఖ్యంగా మధ్యభారతంలో ఉన్న విలువైన సహజ వనరులను బడా కంపెనీలకు అప్పగించి వనరులు లేని దేశంగా ప్రభుత్వాలు మార్చబోతుంది. వందల క్యాంపులు లక్షలాది బలగాలు ఉన్నా విజమైన ఎన్ కౌంటర్లకు అవకాశమే లేకుండా పోయింది. ఇప్పటికీ ఇంకా జరిగిన 30 ఎన్ కౌంటర్లు అన్నీ కూడా కోవర్టులతో జరిగిన వాత్యాకాండలే, ప్రకటనలో మాత్రం అన్నీ ఎన్ కౌంటర్లుగా ప్రచారం చేస్తున్నారు. చిరపకు తెలంగాణలో జరిగిన రఘునాథ పాలెం, చల్పాక ఎన్ కౌంటర్లు కూడా విజమైన ఎన్ కౌంటర్లు కావు. ఈ రెండు ఎన్ కౌంటర్లలో కూడా ఒక దగ్గర 7గురిని ఒక దగ్గర 6 గురిని బంధీలుగా పట్టుకొని చిత్రహింసలకు గురి చేసి ఎన్ కౌంటర్ ప్రకటించడమే తప్ప మరొకటి కాదు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం కగార్ హత్యాకాండలో, క్యాంపులు నెలకొల్పడంలో భాగం కావద్దని ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయాలని కోరుతూనే వనరుల రక్షణ బాధ్యత ఆదివాసీలదే కాదు సమస్త దేశ ప్రజలందనికి అని చెబుతూ తెలియజేస్తూ వనరులను రక్షించుకోవడానికి, ఆదివాసుల హననానికి, ఆపరేషన్ కగార్కి వ్యతిరేకంగా గొంతెత్తడానికి అందరూ కలిసి రావల సిందిగా పౌరహక్కుల సంఘం పిలుపునిస్తుంది. దేశమూల వాసులైన ఆదివాసీలను కూడా రక్షించుకోవడం మన బాధ్యతగా గుర్తించాలని పౌరహక్కుల సంఘం పిలుపునిస్తుంది.

**ఎస్. నారాయణ రావు**
**ప్రధాన కార్యదర్శి, పౌరహక్కుల సంఘం**

## హిమాలయాలకు చెమటపడుతుంది




మిత్రులు శేషం సుప్రసన్నాచార్య గారు లబ్ద ప్రతిష్టులైన తెలుగు కవులు. పద్యం, గేయం, వచన కవితా ప్రక్రియలో త్రివిక్రముడై రాణించినవాడు. అందుకు నిదర్శనమా అన్నట్లు ఇప్పటివరకు రాగఝరి, రసమాధురి, చిత్తకార్తె మనిషి, హిమాలయాలకు చెమట పడుతుంది అనే కవితా సంపుటుల్ని వెలువరించాడు. సంప్రదాయం, అభ్యుదయ, సమాంతరంగా ఆయన కవిత్వాన్ని రాస్తున్నారు. ప్రపంచీకరణ, పర్యావరణం, జ్ఞాపకాలు, ప్రకృతి సౌందర్యం, తదితర అంశాల్ని వస్తువుగా తీసుకొని 110పుటల్లో 60 కవితలు రాశారు. ఇవన్నీ సమకాలీన సామాజిక స్పృహకు అద్దం పడుతున్నాయి. హిమాలయాలకు చెమటపడుతుంది అని రాసిన ప్రధాన కవితనే సుప్రసన్న ఈ సంపుటికి శీర్షికగా పెట్టారు. మితిమీరిన ప్లాస్టిక్ వినియోగం, పర్యావరణ పరిరక్షణకు, మానవాళి మనుగడకు ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో "ఎండ భూమిని ఉడికిస్తుంది. ధరణికి దప్పిక తెప్పిస్తుంది. పులి తన బిడ్డను తానే తింటుందంటే నమ్మలేదు. మనిషి తనకు తానే రాసుకుంటున్న మరణ శాసనాన్ని చూచి హిమాలయాలకు చెమటపడుతుంది" అని ఆయన రాసిన కవిత పాఠకులకు కనువిప్పు కలిగిస్తుంది. నాయకత్వంలో న్యాయకత్వం లోపించిందని చెబుతూ ఉద్యోగానికి ఊడిగానికి మాత్రమే దృఢమైన బంధుత్వం, నాయకత్వానికి కష్టాల కడగండ్లు చూడడానికి కళ్ళకు అంతులేని పొరలు అడ్డు వస్తాయి, న్యాయ నిర్ణేత కావలసిన వాడు నాయకుడై నంజుకు తింటాడు,అని విమర్శించారు. దేశ సంపదను కొల్లగొట్టి దర్జాగా విదేశాలకు వెళ్లి సరదాగా జీవితాలు గడుపుతున్న ఆర్థిక నేరగాళ్లను చూస్తూ ఎలా ఉన్నావ్ అని ప్రశ్నిస్తూ విజయ మాల్యాంబరధరులు, నిషేధిత నీరవ, దుర్ లలిత ద్రవ్యనిధి చోరశిఖామణులు, విగ్రహమా నీకెంత నిగ్రహం అని ప్రశ్నిస్తారు. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ, మొదలైన వారి అవినీతి బాగోతాన్ని ఈ కవితలో ఎండగట్టారు. ఆధునిక సంబంధాలు ఆర్థిక సంబంధాలు గానే కాక ఆన్లైన్ బంధుత్వాలుగా మారాయని శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో మనిషి సామాజిక విలువలను కోల్పోతున్నాడని చెబుతూ స్కైప్ లో పెళ్లిచూపులు నగల ఎన్నికలు జూమ్లో. గూగుల్ లో చీరల సెలక్షన్ల, అమెజాన్ లో ఆర్డర్లు అంటూ నేటి వికృత పోకడను వ్యక్తీకరించారు. చదువు పేరుతో రెండో తరగతిలోనే పిల్లల్ని రెసిడెన్షియల్ స్కూల్లో వేసి చేతులు దులుపుకునే మాత పితరులకు రక్త సంబంధం ఏమిటి అని అంటారు. అలాగే తల్లిదండ్రుల గొప్పదనాన్ని వివరిస్తూ ఇందులో రెండు మూడు కవితలు రాసి కవి తన ఆర్ద్ర హృదయాన్ని చాటుకున్నాడు. జీవిత సమరాంగణంలో విజయతీరాలు చేరాలంటే నాన్న శ్రీకృష్ణుడై అమ్మ అర్జునుడై రథాన్ని అధిరోహించాలి అంటాడు. వలలో చేప పడితేనే చేటల్లో బియ్యం అని జాలరి జీవితాన్ని సామాజికంగా విశ్లేషిస్తారు. డాక్టర్ రాసే ప్రిస్క్రిప్షన్ గురించి రాస్తూ బ్రహ్మ రాత కంటే వేగంగా బతుకు రాత రాయగల సమర్థులు మీరు, పేషంటును పేటెంట్ గా మలుచుకునే వైద్యుల ప్రవృత్తిని ఇందులో ఎత్తి చూపారు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందని అన్నది నాటి సామెత అయితే, చూపు మంచిదైతే ఈ ప్రపంచం మంచిదవుతుంది అనేది నేటి సామెత అంటూ మారాల్సిన దృష్టిని గురించి సూచించారు. ఇలా సుప్రసన్న కవితల్లో ఎన్నో సామాజిక అంశాలు, మానవీయ అనుబంధాలు ఉద్యమాలు, చోటు చేసుకున్నాయి. పీవీని, జయశంకర్, ను తలుచుకున్నారు మిలియన్ మార్చను ప్రస్తావించారు. ఇలా ఎన్నో అంశాలు సుప్రసన్న కవితలో చోటు చేసుకున్నాయి. శేషం సుప్రసన్నాచార్య గారు మూడు దశాబ్దాలకు పైగా నవోదయలో తెలుగు అధ్యాపకులుగా సేవలందించారు. వారు రాసిన రెండు కవితా సంపుటాలను మహాకవి బమ్మెర పోతన గ్రామంలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ చుక్కా రామయ్య, ఆనాటి కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు బన్న ఐలయ్య గారు ఆవిష్కరించారు. అనేక దినపత్రికలలో వారి కవితలు ప్రచురింపబడ్డాయి. రాష్ట్రస్థాయిలో పలు సాహిత్య సాంస్కృతిక సంస్థలు వారిని ఘనంగా సత్కరించాయి. ఈ కవితా సంపుటిని అనతి కాలంలోనే అందని లోకాలకు వెళ్లిన తన కూతురు చిరంజీవి సుహాసిని కి అంకితం చేశారు. శేషం సుప్రసన్న గారు నేను సహధ్యాపకులుగా పనిచేశాం. కవితా హేతువులైన ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలు పుష్కలంగా కలిగిన వారి కలం నుండి మరెన్నో రచనలు వెలువడాలని ఆశిద్దాం. ఈ సందర్భంగా వారిని అభినందిద్దాం.



**డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్**
**9989148305**

## నూతన పథంలో జనసంద్రం

మనసులో దాగి ఉన్న భావాలకు ప్రతిరూపాలై అక్షరాలు ఎదురు చూస్తున్నాయి. నా కలం నుండి జాలువారి, కాగితంపై లిఖింపబడాలని! చేతి వేళ్ళలో ఇమిడిపోయి నా ఆలోచనలను బయటకు రప్పించాలని కలం ఆత్రంగా ఎదురు చూసింది. మదిలో భావాలు ఉత్తుంగ తరంగాలై ఎగసి పడుతుంటే, కలం కంటబడింది- కలానికి కదలిక వచ్చింది. కలం హలమై సాహితీ క్షేత్రాన్ని సేద్యం చేసింది. అక్షరాలు విత్తనాలై మొలకెత్తాయి. ఆవేశం ఎరువై కవనానికి గమనంలా మారింది. భావాల తరంగాలు కదం తొక్కాయి. సాహితీ క్షేత్రంలో పదాల పైర్లు కదం తొక్కి నర్తించాయి. నా హృదయాంతరంగాన్ని స్పర్శించి, నిజాలకు నీరు పోస్తే,భావాల పంటలు పండాయి. అక్షరాలు ఆకాశహర్మ్యాల్లా నింగినంటి భావావేశాన్ని పలికించాయి. ఎగసి పడుతున్న సంద్రపు కెరటాలు పాదాలను తాకి,వేగంగా వెనక్కిపోతున్నాయి. శక్తిని కూడదీసుకుని ముంచేయాలని ముందుకొస్తూ వెనక్కి పోతున్నాయి. సూర్యుడు నెమ్మదిగా పడమరకు వాలిపోతున్నాడు. ఆకాశం ఎర్రని రంగును సంతరించుకుంది. సూర్యుడు అదృశ్యమై, గగనం నిర్మలంగా మారింది. భువనంపై చీకట్లు కమ్ముకుంటున్న తరుణంలో చందురుడు వెన్నెల వాన కురిపించాడు. వెన్నెల చీర కట్టుకున్న పుడమి చీకటి తెరలను తొలగించి,రాతిరి కమ్మేసిన అంధకారంపై సమరం చేసింది. చలి గిలిగింతలు పెడుతుంటే మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి ఉషోదయపు కాంతులతో మిలమిలా మెరిసింది. విచ్చుకొన్న కాంతిరేఖలు జనజీవనాన్ని మేల్కొలిపాయి. నిన్న ముగిసిందని,నేటిని ఆస్వాదించమని కర్తవ్యబోధ చేసాయి. గతం కాలవాహినిలో కొట్టుకు పోయింది. జ్ఞాపకంలా మిగిలింది. కాలం కొంగ్రొత్త ముసుగు కప్పుకుని, అరుదెంచింది. ఆశలను మోసుకొచ్చి, జన జీవితాలను మరో నూతన గమ్యం కోసం అన్వేషించమని కోరింది. గోడపై మరో క్యాలండర్ వేలాడింది. కవి కలానికి నూతన ఆంగ్ల వత్సరం ఇతివృత్తమై అలరించింది.



**సుంకవల్లి సత్తిరాజు**
**(సామాజిక విశ్లేషకులు,మోటివేషనల్ స్పీకర్)**
**మొ:9704903463**

## అబల కాదు.. ఆరని అగ్నిజ్వాల..?

తల్లీ ఓ సావిత్రి బాయి...
ఆడదంటే..?
వంట ఇంటి
కుందేలు కాదని...
ఆడదంటే..?
ఆడ సింహమని...
పంజావిసురుతుందని...
ఆడదంటే..?
ఆదిపరాశక్తియని...
అక్రమార్కుల
అంతు చూస్తుందని...
గోళ్ళతో గొంతు కోస్తుందని...
ఆడదంటే..?
అబల కాదని...
అది ఆరని అగ్నిజ్వాలని...
నిరూపించావు...
నిప్పులా మండావు...

ఆనాటి మూఢ విశ్వాసాలను...
దురాచారాలను దుర్మార్గాలను...
ధైర్యంగా ఒంటరిగా దహించివేశావు...
ఎందరో మహిళలకు మణిదీపమయ్యావు
మరిచి పోలేము తల్లీ మీ మానవీయతను

అందుకే ఓ తల్లి మీకు వందనం...
అభివందనం...పాదాభివందనం...

పోలయ్య కూకట్లపల్లి

## కవితాజననాలు

తట్టిందే తడవుగా కాగితాలకెక్కిస్తే
కవితలవుతాయి నెలతక్కువ శిశువులు
ఆలోచనలు పారించి మెరుగుపరచివ్రాస్తే
కవితలవుతాయి ఆరోగ్యవంతమయిన బిడ్డలు

నాలుగుసార్లు పరిశీలించి దోషాలుతొలిగించి నాణ్యంగావ్రాస్తే
కవితలవుతాయి ముచ్చటయిన ముద్దులపాపాయిలు
చక్కగా కూర్చి శ్రావ్యంగాపాడితే
కవితలవుతాయి నిద్రపుచ్చే పిల్లలజోలపాటలు

సందర్భాన్నిపట్టి సమయోచితంగావ్రాస్తే
కవితలవుతాయి చిన్నారుల జన్మదినవేడుకలు
తెల్లవారి వెలుగులో ఉషోదయకాలానవ్రాస్తే
కవితలవుతాయి నవ్వులుచిందుతున్న బాలలబుగ్గలు

పున్నమి రోజున వెన్నెలలో విహరిస్తూవ్రాస్తే
కవితలవుతాయి చంటిపాపల చంద్రవదనాలు
మొగ్గతొడిగి విప్పారినపుడు పరిమళాలుపీలుస్తూవ్రాస్తే
కవితలవుతాయి ఆడుకుంటున్న అందాలబుడతలు


ముత్యాల్లాంటి అక్షరాలతో పగడాల్లాంటి పదాలతోపేరిస్తే
కవితలవుతాయి నవరత్నాల్లాంటి నవజాతపసికూనలు
అనుకున్నట్లులేదని ఆపివేస్తే అనుకూలించలేదని అణచివేసుకుంటే
కవితలవుతాయి భ్రూణహత్యలు గర్భస్రావాలు

కలిసొచ్చే కాలమొస్తే
నడిచొచ్చే పిల్లలుపుడతారన్నట్లు
అదృష్టము వరించితే
ఆవిష్కృతమవుతాయి అద్భుతకైతలు


గుండపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం

# గని కార్మికుల పెన్షన్ పెంపు ఎప్పుడు?

బొగ్గు గని కార్మికుల పెన్షన్ ఎప్పుడు పెంచుతారు. 1998లో ప్రాంభమైనవి పెన్షన్ నేటికీ ఒక్కసారి పెరుగలేదు. ఇగ పెరిగే, అగ పెరిగే అనుడు తప్ప ఆచరణ లేదు. మొత్తం దేశానికీ వెలుగును ప్రసాదించే బొగ్గు గని కార్మికుడి, అందులో రిటైర్డ్ కార్మికుల దుస్థితి ఆర్థికంగా చాలా ఆందోళనకరంగా ఉంది. కరువులో అధిక మాసం లాంటి జీవితాలు వారివి!బొగ్గుగని కార్మికుల పెన్షన్ స్థిరత్వం కోసం ఏర్పాటైన కమిటీ డిసెంబర్ 26న కోల్‌కతాలో జరిగిన కమిటీ సమావేశం మినిట్స్ ప్రకారం దీనికి సంబంధించిన శుభవార్త రానున్న రోజుల్లో వినబడుతుందని బొగ్గు గని కార్మికులు భావిస్తున్నారు. ఎఐటియుసి సీఐటీయూ , ఎచ్ ఎం ఎస్ సీఎంపిఎఫ్ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సభ్యుల కృషి ఫలిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే, డిసెంబర్ 26న జరిగిన సమావేశానికి బిఎంఎస్ ప్రతినిధులు హాజరుకావడం లేదని, అయితే బిఎంఎస్‌కు చెందిన ఆశిష్ మూర్తి మాత్రమే హాజరుకాగా, కెఎల్ రెడ్డి హాజరుకాలేదని ఇపిఎఫ్ఓ అదనపు సెంట్రల్ పిఎఫ్ కమిషన్ (పెన్షన్) అపరాజిత జగ్గీ కోరారు. ఈపీఎఫ్ఓ బాటలో సీఎంపీఎస్ 98ని తీసుకోవాలని సూచించిన రెడ్డి ప్రకటనను బీఎంఎస్ నేత అపరాజిత జగ్గీ మాట్లాడుతూ:- " కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-98 ఇపీఎస్ 95 కంటే మెరుగైన ప్రయోజనాలను కలిగి ఉంది. ఏఐటీయూసీ రామేంద్ర కుమార్ సమావేశంలో, "ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వడం యజమాని యొక్క పూర్తి బాధ్యత, కోల్ మైన్స్ పెన్షన్ -స్కీం 98 ను ఈపీఎఫ్- 95




పెన్షన్‌తో పోల్చకూడదు" అని అన్నారు. సిఐటియు నేత డిడి రామానందన్ మాట్లాడుతూ.. పింఛను నిధి సుస్థిరతను దీర్ఘకాలికంగా పరిశీలించాలని, రాబోయే ఉద్యోగుల జీతాల పెంపును దృష్టిలో ఉంచుకుని పింఛను నిధి స్థిరత్వానికి సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు కుమార్ మాట్లాడుతూ, "తన బోర్డు తీసుకున్న నిర్ణయం ప్రకారం, కోల్ ఇండియా లిమిటెడ్ పెన్షన్ ఫండ్‌కు టన్నుకు రూ. 10 స్వచ్ఛంద సహకారం ఇస్తుంది, దానిని టన్నుకు రూ. 25కి పెంచాలి, దీనికి ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి అనుమతి తీసుకోవాలి. బిఎమ్ ఎస్ నాయకుడు ఆశిష్ మూర్తి, కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డి.ఎన్. సింగ్ అధిక రాబడి కోసం ఎంప్లాయిస్ ట్రస్ట్ ఫండ్ లలో పెట్టుబడి పెట్టడానికి నిధుల కోసం పిలుపునిచ్చారు, "ఒక టన్నుకు స్వచ్ఛందంగా రూ. 10 సహకారం మొత్తం కొనసాగుతుంది. స్వచ్ఛంద సహకారం మొత్తం పెరుగుతుంది. ఇది కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా పెట్టుబడి చేయబడుతుంది మరియు అవసరమైనప్పుడు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కి ఇవ్వబడుతుంది, ఇది టన్నుకు 10 నుండి 20 లేదా 25 రూపాయలకు పెంచబడుతుంది. దీని తర్వాత 2034 వరకు పరిస్థితి బాగానే ఉంటుందని, ఆ తర్వాత పరిస్థితి మరింత దిగజారుతుందని, సీఐఎల్ డైరెక్టర్ ఫైనాన్స్ సమావేశంలో యాక్చురియల్ సమర్పించిన డేటాపై ప్రశ్నలు లేవనెత్తిన తర్వాత కోల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ ఫైనాన్స్, సీఎంపీఫ్ ఆర్గనైజేషన్ అధికారులు యాక్చురియల్‌తో పాటు మేము కూర్చుని గణాంకాలను అంగీకరిస్తాము. జనవరి 8 న ఢిల్లీలో కమిటీ ప్రతిపాదిత సమావేశంలో వాటిని అందజేస్తాము. కమిటీలో ఏకాభిప్రాయం తరువాత, బోర్ట్ ఆఫ్ ట్రస్ట్ కి సిఫార్సులు చేయబడతాయి. ఈ నెలలోనే సమావేశం జరిగే అవకాశం ఉంది. అందులోనైనా న్యాయం జరుగుతుందని ఆశిద్దాం. కార్మిక సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు ఇందుకోసం కృషి చేయాలి.



**ఎండి. మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

# సమర్ధవంతంగా ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్‌కే సాధ్యం

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం
- 18 కోట్లు తో ఎల్లమ్మ చెరువు కట్ట, ప్రతి వార్డుకి 50 లక్షలతో అభివృద్ధికి శంకుస్థాపన
- రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్న రైతుల సంక్షేమానికి రైతు భరోసా
- 26 జనవరి నుండి నూతన రేషన్ కార్డులు పంపిణీకి శ్రీకారం
- ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, జనవరి 5 (జనంసాక్షి) :** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, అభివృద్ధికి 18 కోట్లతో శంఖు స్థాపన చేశారు. అనంతరం 6 వ వార్డు లో 50 లక్షలతో సీసీ రోడ్లు మురుగు కాలువలు నిర్మాణానికి శంకు స్థాపన చేసి 6 వ వార్డు లో 45 లక్షలతో అయ్యప్ప నగర్ లో యాదవ కమ్యూనిటీ భవనం రీడింగ్ రూం కు శంఖు స్థాపన చేశారు.6 వ వార్డులో 45 లక్షలతో మేడలయ్య వద్ద రజక భవనం కుట్టు యంత్ర శిక్షణ కోసం శంఖు స్థాపన చేశారు. అంతకుముందు గీతా కార్మికులకు రెండవ విడత కాటమయ్య రక్షణ కవచం కిట్ ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతానికి తలమానికమైన ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి 18 కోట్లు టెండర్ అయి రేపటి నుండి పనులు ప్రారంభం అయ్యేలా శంఖు స్థాపన చేసినట్లు తెలిపారు. భవిష్యత్ లో ఇతర ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వచ్చేలా ఎల్లమ్మ చేరవు అభివృద్ధి చేసుకుని..పక్కనే గౌరవెల్లి ప్రాజెక్టు చుట్టూ కొండలు అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఎల్లమ్మ చెరువు గతంలో లోకల్ బాడీస్ కలెక్టర్ గరీమ అగర్వాల్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి ప్రతిపాదన తయారు చేశారు..మున్సిపల్ సమావేశంలో దానిని విడియో రూపంలో చూపెట్టారని గుర్తు చేశారు. 18 కోట్లు ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధికి మంజూరు అయిందని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ , గాంధీ ,అనబేరి ప్రభాకర్ ,కొండా లక్షణ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేసి జంక్షన్ లకు 50 లక్షల చొప్పున 2 కోట్లతో అభివృద్ధికి నాంది పలకనున్నట్లు తెలిపారు.ప్రతి వార్డు కి 50 లక్షలతో అభివృద్ధి ప్రతి కుల సంఘాలకు 45 లక్షలతో కమ్యూనిటీ హాల్ లు ఏర్పాటు చేనున్నారు.పట్టణంలో సీసీ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం పూర్తి కానున్నాయి. గ్రామ దేవతలైన ఎల్లమ్మ ,పోచమ్మ , మైసమ్మ త్వరలో మొక్కులు చెల్లించాలన్నారు. ఎల్లమ్మ చెరువు కట్ట మీద ఉన్న మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి కి శ్రీకారం చుట్టానున్నారు. ఎల్లమ్మ చెరువు చారిత్రాత్మక ప్రాంతంగా త్వరలోనే అభివృద్ధి చేసి చూపించనున్నట్లు ప్రజలకు హామీ ఇచ్చారు.ప్లాన్ ఆఫ్ యాక్షన్ కింద ప్రభుత్వ స్థలాలను గుర్తించి ట్రాఫిక్ పార్కింగ్ తదితర వాటిని ఏర్పాటు చేయనున్నారు. ఎల్లమ్మ చెరువు నుండి పందిల్ల వరకు 3 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.రద్దీ పెరిగిన తరువాత పార్కింగ్ సమస్య రాకుండా ముందస్తు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పల్లె చెరువు, కొత్త చెంతుకమ్మ ఘాట్, పల్లె చెరువు, కొత్త చెరువు సుందరీకరణకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్న ప్రతి రైతు సంక్షేమానికి రైతు భరోసా కింద గతంలో ఉన్న 10 వేలను 12 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎన్ని ఎకరాలు ఉన్న 26 జనవరి గణతంత్ర దినోత్సవం నుండి రైతు భరోసా రైతులకు అందనుంది. భూమి లేని రైతు కుటుంబానికి సంవత్సరానికి 12 వేల చొప్పున వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక ఇస్తుందన్నారు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 26 జనవరి నుండి నూతన రేషన్ కార్డులు పంపిణీ శ్రీకారం చుట్టాలు ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరుకు ప్రభుత్వ ఆమోదం తెలిపింది అన్నారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని,గురుకుల హాస్టల్ లకు 40 శాతం డైట్ చార్జీలు పెంచి,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు అందిస్తున్నా ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్‌కి అనుభవం ఉందని, ప్రజలకు ఎలా సేవా చేయాలని ఆలోచన, సన్న వడ్ల కు 500 బోనస్ కొనుగోలు చేసిన 24 గంటల్లో పేమెంట్ ఇస్తుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుచాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆకాంక్షిస్తుందని అన్నారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు దగ్గరకు సిద్దిపేట , వరంగల్ , జనగామ వాళ్ళు ఇక్కడికి వచ్చేలా భవిష్యత్ తరానికి ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య,మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు



**హత్నూర, జనవరి 5 (జనంసాక్షి) :** యువజన కాంగ్రెస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సామాజిక సేవకుడు,గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత హత్నూర మండలం నస్తీపూర్ గ్రామానికి చెందిన వరిగుంతం కృష్ణ ఆదివారం వారి స్వగ్రామం నస్తీపూర్ లోని అంగన్వాడీ కేంద్రం చుట్టూ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేశారు.గత కొన్నేళ్లుగా అంగన్వాడీ భవనానికి ప్రహరీ గోడ లేక చిన్న పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.పుట్టిన ఊరికి సేవ చేయాలనే ఆలోచనతో తన స్వంత ఖర్చులతో అంగన్వాడీ కేంద్రం చుట్టూ సిమెంటు స్తంభాలను పాతి ఇనుప జాలితో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు చెప్పారు.ఫెన్సింగ్ ఏర్పాటులో సహకారం అందించిన తోటి సహచరులు సతీష్,శేఖర్,దుర్గరాజు, గణేష్‌లకు ప్రత్యుయేక తజ్ఞతలు తెలియజేశారు.

## కానిస్టేబుల్ అవయవదానం

- సహకరించిన కుటుంబ సభ్యులు
- ఎంతో గొప్ప విషయం
- రాచకొండ సీపీ సుధీర్ బాబు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 5 (జనంసాక్షి) : రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా కందుకూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మరణించిన పెద్దోళ్ల ప్రశాంత్ రెడ్డి శరీర అవయవాలను కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో దానం చేశారు. తమ కుటుంబ సభ్యుడు ఇక లేరనే బాధలో ఉన్నప్పటికీ ఆపదలో ఉన్న ఇతర ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చారు. డిసెంబర్ 28 వ తేదీన డ్యూటీ ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా రాత్రి పది గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీకొనగా తలకు బలమైన గాయాలు తగిలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే చికిత్స నిమిత్తం మలక్ పేట యశోద ఆసుపత్రి తీసుకెళ్ళగా చికిత్స పొందుచూ శనివారం మరణించారు.ప్రశాంత్ రెడ్డి అవయవాలను తండ్రి రిటైర్డ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి, భార్య సౌమ్య జీవన్ దాన్ కు కిడ్నీలు, కాలేయం అప్పగించారు. తమ బిడ్డ ప్రాణం పోయిన బాధను తమ గుండెల్లో దాచుకుని కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు రావడాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు ఐపిఎస్ అభినందించారు. మృతుని కుటుంబాన్ని శాఖాపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఆర్గాన్ డొనేషన్ చేసిన వారు భౌతికంగా మరణించినప్పటికి జీవించి ఉన్నట్లేనని, అవయవదానం ద్వారా మరొక మనిషికి ప్రాణం పోయడం ఎంతో గొప్ప విషయం అని కమిషనర్ పేర్కొన్నారు. ఉప్పల్ లో ఆదివారం జరిగిన కానిస్టేబుల్ ప్రశాంత్ రెడ్డి అంత్యక్రియల ఖర్చులకు కమిషనర్ గారు 90 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీ గారి తరపున మహేశ్వరం ఏసిపి లక్మికాంత రెడ్డి హాజరై ప్రశాంత్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఇన్స్పెక్టర్ సీతారాం, రాచకొండ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ భద్రారెడ్డి, రాచకొండ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ సువర్ణ, బ్యాచ్ మెట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మన దేశం ఎదుర్కొంటున్న అత్యంత సమస్య నిరుద్యోగం

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి
- యంగ్ ఇండియా కే బోల్ సీజన్ 5 పోస్టర్లను ఆవిష్కరించిన జెక్కిడి శివ చరణ్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 5 (జనంసాక్షి) :** ఇండియన్ యూత్ కాంగ్రెస్ తన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం ‘యంగ్ ఇండియా కే బోల్’ 5వ ఎడిషన్ పోస్టర్లను ఆదివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి,యంగ్ ఇండియా కె బోల్ ఇంచార్జి నీతూ ఉషా కిరణ్.ఈ సందర్భంగా జెక్కిడి శివ చరణ్ రెడ్డి, మాట్లాడుతూ, ఈ సంవత్సరం మన దేశం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన మరియు ఆందోళన కలిగించే రెండు సమస్యలైన నిరుద్యోగం మరియు ప్రబలుతున్న మాదకద్రవ్యాల విపత్తుపై ఈ కార్యక్రమం దృష్టి సారిస్తుందని అన్నారు. , ఇవి భారతదేశ యువతను మరియు భవిష్యత్తు తరాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.నిరుద్యోగం మరియు మాదకద్రవ్య వ్యసనం యొక్క ప్రబలమైన సమస్య మన సమాజం యొక్క మూలాలను ఖాళీ చేస్తోంది. ఈ సమస్యల బీభత్సం యువత జీవితాలను దెబ్బతీస్తోంది మరియు మొత్తం సమాజ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తోంది. ఈ సవాళ్లకు పరిష్కారాలను కనుగొనడానికి మనం ఐక్యంగా కృషి చేయాలి అని అన్నారు.నేటి యువత వారి వాయిస్ ని వినిపించడానికి యంగ్ ఇండియా కె బోల్ సీజన్ 5 కార్యక్రమం గొప్ప అవకాశం అని జెక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అందే శ్రీకాంత్, పిప్పల్ల శ్రీనాథ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్‌పై దాడికి పాల్పడ్డ దుండగులను శిక్షించాలి

- పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్



**గద్వాల నడిగడ్డ, జనవరి 5 (జనంసాక్షి) :** డిసెంబర్ 19 నుండి 29 వరకు హైద్రాబాద్ లో జరిగిన జాతీయ బుక్ ఫేర్ సందర్భంలో వీక్షణం స్టాల్లో చోటు చేసుకున్న మత ఉన్మాద దుందుడుకు చర్యను తీవ్రంగా ఖండిస్తూ, స్టాల్లో ప్రదర్శించిన చారిత్రిక పరిశోదనకు సంబంధించిన పుస్తకాన్ని వివాదం చేస్తూ నిర్హేతుక వాదనలతో ప్రముఖ జర్నలిస్ట్, వీక్షణం ఎడిటర్, ప్రముఖ రచయిత, కవి ఎన్. వేణుగోపాల్‌పై దురుసుగా ప్రవర్తించి, రచయిత గౌరవానికి భంగం కలిగించిన దుండగుల పై కఠినచర్యలు తీసుకోవాలని పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా కమిటీ కన్వీనర్ డాక్టర్ ఇక్బాల్ పాషా, కో కన్వీనర్ ధరణి హనుమంతు సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. బుక్ స్టాల్‌లోకి వచ్చి ఫలానా పుస్తకం ఎందుకు అమ్ముతున్నావని దూకుడుతో, మొండి వాదనతో హెచ్చరికలకు పాల్పడిన సంఘటన ముందస్తు పథకం ప్రకారం చేసిన దాడిగా, రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామిక విలువలను సవాలు చేస్తూ కొందరు మత ఉన్మాదశక్తులు పాల్పడిన హింసోన్మత్త చర్యగా తాము భావిస్తున్నామని దీన్ని నిర్లక్ష్యం చేస్తే కల్బుర్గి, గౌరీలంకేష్ ల్లాంటి దుర్ఘటనలుగా పరిణమిస్తాయని, అన్ని పౌర ప్రజా సంఘాలతోపాటు, కవులు కళాకారులు, విద్యార్థి మేధావులు సమైక్యంగా స్వరాలు విప్పి ఉద్యమించాలని, బుక్ ఫేర్ నిర్వాహకులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని, రకరకాల మీడియాల్లో సృజన కారులపై హింసాత్మక చర్యలకు కాలుదువ్వుతున్న ఇలాంటి దుండగులను శిక్షించి కవులు, కళాకారులు,రచయితలు మేధావులకు రక్షణ కల్పించాలని పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.

## మహిళా విద్యార్థులు కరాటేపై ఆసక్తి చూపాలి

- ఆత్మ రక్షణకు క్రమశిక్షణకు కరాటే దోహదం
- సక్సెస్ శోటోకాన్ కరాటే 8 వ రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభం
- రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్




**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 5 (జనంసాక్షి) :** మహిళా విద్యార్థిలలో చదువుతోపాటు కరాటే పై ఆసక్తి చూపాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ప్రారంభించారు. సమావేశంలో నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థినులు కరాటే నేర్చుకొవాలని సూచించారు. కరాటే దేహదారు ఢ్యానికి, ఆత్మరక్షణకు దోహదపడుతుందన్నారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను వారు అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,మోకిలా వెంకటేష్, రాజు గౌడ్,బాలు,సతీష్, పాండు,గోపాల్, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల తప్పిదంతోనే రోడ్డు ప్రమాదాలు

- నియమాలు పాటించండి...ప్రాణాలు కాపాడండి
- మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి




**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి) :** ప్రాణం చాలా విలువైనది... రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలు జరగకుండా, తద్వారా మీరు మీ కుటుంబం సురక్షితంగా ఉంటారని మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి - ఏడుపాయల టిజంక్షన్ వద్ద ఆదివారం ఆటో డ్రైవర్లు, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. 2024వ సంవత్సరంలో కొల్చారం మండలంలో రోడ్డు ప్రమాదాలతో 22 మంది మృత్యువాత పడడంతో ఆ కుటుంబాలకు తీరని శోకం మిగిలింది అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల్లో మోటార్ సైకిల్ నడిపేవారు తప్పకుండా హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్నె సుబ్రహ్మణ్యంకు సీఎం నివాళి



**కాప్రా, జనవరి 5 (జనంసాక్షి) :** ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు ఇటీవల కాలం చేసిన మన్నె సుబ్రహ్మణ్యంకు సీఎం రేవంత్‌రెడ్డి, వేం నరేందర్ రెడ్డి నివాళి అర్పించారు. మన్నె సుబ్రహ్మణ్యం పెద్ద కర్మ ఆదివారం చర్లపల్లిలోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ లో జరిగింది. పెద్ద కర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై మన్నె సుబ్రహ్మణ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మన్నె సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను కలిశారు. కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మాజీ ఏమ్మెల్యే సుదీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కందికంటి అశోక్ గౌడ్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, సీత రామ్ రెడ్డి, టిజికే మూర్తి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని రెడ్డి,ఆకారపు అరుణ్, మన్నె సుబ్రహ్మణ్యం అభిమానులు తెలుగుదేశం పార్టీ, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీలు

- పెంచిన డైట్ చార్జీలు అమలవుతున్న తరువాత కామన్ మెనూ పై ఆరా..
- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన మంత్రి






**హుస్నాబాద్, జనవరి 5 (జనంసాక్షి) :** హుస్నాబాద్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీలు చేసారు. ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిన తరువాత హాస్టల్ లలో అమలవుతున్న కామన్ డైట్‌పై ఆరా తీశారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తరువాత తమకి నాణ్యమైన ఆహారం అందుతుందని కామన్ డైట్‌లో మంచి ఆహారాన్ని అందిస్తున్నారని ప్రభుత్వానికి విద్యార్థినులు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. మెనూలో ఎక్కడ ఇబ్బంది రావద్దని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పరీక్షలు చేయాలని కుటుంబాన్ని వదిలి వచ్చి దూరంగా చదువుకుంటున్న వారికి తల్లిదండ్రుల మాదిరిగా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఉన్న మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ను డిగ్రీ వరకు అప్గ్రేడ్ చేయాలని కోరారు. వారికున్న పలు సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే మైనారిటీ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ తాఫ్సిర్ ఇక్బాల్, ముఖ్యమంత్రి సెక్రటరీ షానవాజ్ కాసిం లతో విద్యార్థినులతో మాట్లాడించారు. విద్యార్థినులు చదువుల్లోన్ కాదు క్రీడలు ,సైన్స్ ఇన్నోవేషన్‌లోనూ రాణించాలని ఇటీవల సిఎం కప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలను అభినందించారు. అన్ని గురుకుల పాఠశాలలో రెడ్ క్రాస్, తదితర వాటిని ప్రవేశపెడతామని తెలిపారు. జీవితంలో లక్ష్య సాధనలో ఎలా విజయం సాధించాలని గతంలో విజయం సాధించిన వారి జీవితాలను స్టోరీస్ చెప్పారు. విద్యార్థినులు స్టోరీస్ చెప్పారు. అందరూ తమ తెలివిని ఎలా ఉపయోగించుకోవాలో పలు ఉదాహరణ ప ద్వారా వివరించారు. తమ ప్రభుత్వం విద్యకి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రభుత్వం ఏర్పడగానే ఉపాధ్యాయ నియామకాలు , ప్రమోషన్లు, బదిలీలు చేపట్టిందని అన్ని పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించామన్నారు. దశాబ్ద కాలం తరువాత విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి డైట్ చార్జీలు పెంచి కామన్ డైట్ అందిస్తున్నామని తెలిపారు. ఇక్కడ దాదాపు విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ నేపథ్యం నుండి వచ్చిన వారే అని చెప్పడంతో నిన్న క్యాబినెట్ లో రైతు భరోసా 10 వేల నుండి 12 వేల కి పెంచడం ,భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు ,కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం ఇస్తుందని చెప్పడంతో తమ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇస్తున్న భరోసా తో విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఆర్డీవో ,ఎమ్మార్వో తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెగడ బండను ప్రత్యేక పంచాయతీ చేయాలి



**మాగనూర్, జనవరి 5 (జనంసాక్షి) :** మాగనూర్ మండలంలోని పెగడ బండ గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటు చేయాలని మాజీ ఉప సర్పంచులు నర్సిరెడ్డి,నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ గ్రామం జనాభా పంచాయితీ అడవిసత్యారం పంచాయితీ ఆమ్లెట్ గ్రామంగా ఉందన్నారు.పేగడ బండ గ్రామంలో 500 పైగా జనాభా పంచాయితీ ఉన్నదనీ 350 మందికి పైన ఓటర్లు ఉన్నారనీ తెలిపారు.పంచాయితీ ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు అర్హతలు ఉన్నాయని అన్నారు.ప్రస్తుతం అడవి సత్యారం పంచాయితీకి ఆమ్లెట్ గ్రామంగా ఉన్నందున గ్రామస్తులు ఏ పని పడినా అడవి సత్యారం గ్రామానికి వ్యయ ప్రయాసలకోర్చి వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాబోయే పంచాయితీ ఎన్నికల లోపే పెగడ బండ ను ప్రత్యేక పంచాయితీ చేసి ఇబ్బందులు తీర్చాలని కోరారు.

## బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధే మా ధ్యేయం

- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



**బోడుప్పల్, జనవరి 5 (జనంసాక్షి) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ లో 78 లక్షల నిధులతో డ్రైనేజీ, పార్క్ ప్రహరీ గోడ శంకుస్థాపన కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ కార్పొరేషన్ ను అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.కార్పొరేషన్ అభివృద్ధికి కొరకు ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమం డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ , బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , బి బ్లాక్ ప్రదాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , దానగాళ్ల యాదగిరి , బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**కూసుమంచి, జనవరి 5 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కూసుమంచి, నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 15 లక్షలతో కూసుమంచి మండలం లోక్యా తాండా గ్రామంలో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, కోక్యతాండా గ్రామంలో 20 లక్షలతో, లింగారం తాండాలో 19 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలానికి చెందిన మొత్తం 42 మంది లబ్ధిదారులకు 16 లక్షల ఒక వేయి ఐదు వందలు, కూసుమంచి మండలానికి చెందిన మొత్తం 64 మంది లబ్ధిదారులకు 18 లక్షల 80 వేల 500 రూపాయలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో పేదలు కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మార్పు కావాలని పేదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇండ్లు కావాలని దరఖాస్తు చేశారని, ఇప్పటి వరకు 64 లక్షల దరఖాస్తుల సర్వే ఈ యాప్ ద్వారా పూర్తి చేసామని, మిగిలిన దరఖాస్తుల సర్వే మరో నాలుగు రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. గతంలో వివిధ దశలలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా సంక్రాంతి లోపు పంపిణీ చేస్తామని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రైతులు, యువకులు, మహిళల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంప్ కార్యాలయ బాధ్యులు తుమ్మూరు దయాకర్ రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు బానోతు శ్రీనివాస నాయక్, జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హఫీజుద్దీన్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, బజ్జూరు వెంకటరెడ్డి, కొమురెల్లి ఆలింగ గోవిందరెడ్డి, యరబోలు సూర్యనారాయణ రెడ్డి, చెన్నా మోహన్, మాదాసు ఉపేందర్, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, పెంద్ర అంజయ్య, భారీ శ్రీను, భారీ వీరభద్రం, నియోజకవర్గంలోని ఆయా మండలాలకు సంబంధించిన అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 5 (జనంసాక్షి) :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు జనవరి 31 వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లా లో పోలీసు అధికారుల అను మతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరే గింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహి రంగ సభలు, ప్రజలు గుమ్మి గుడి ఉండే విధంగా కార్యక్ర మాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండాపై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్ప వని తెలిపారు. ప్రజా జీవనా నికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవస రమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసుల ను నమోదు చేయబడ తాయని తెలిపారు. చట్టప రంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనాఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిం చాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## డ్యూటీలో ఉన్న కండక్టర్‌పై దాడి కేసు నమోదు

**మల్దకల్, జనవరి 5 (జనంసాక్షి) :** తెలంగాణ ఆర్టీసీ బస్సు నెంబర్ టీఎస్ 33 టీ 1666తో సర్వీస్ బస్సు ఐజ నుంచి శనివారం రాత్రి 9 గంటలకు బయలుదేరి గద్వాల్ కు వచ్చుచుండగా ఐజ పట్టణానికి చెందిన తెలుగు రాజు తప్పతాగి బస్సులో వెనక సీటులో పడుకొని ఉండగా కండక్టర్ ప్రయాణికున్ని లేపి టికెట్ తీసుకోమని కండక్టర్ రామ్నాథ్ అడగగా 500 రూపాయలు ఇచ్చి టికెట్ తీసుకున్న తర్వాత కండక్టర్ పై దాడి చేసి నానా బూతులు తిట్టుతూ చేయి చేసుకోవడం జరిగింది. ఈ సంఘటన మల్దకల్ పోలీస్ స్టేషన్ లో కండక్టర్ రామ్ నాథ్ ఫిర్యాదు చేశాడు.పోలీసులు దాడి చేసిన తెలుగు రాజు పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## తల్లి కూతురు అదృశ్యం



**మల్కాజిగిరి, జనవరి 5 (జనంసాక్షి) :** భార్యాభర్తలు గొడవ పడి భార్య తన కూతుర్ని తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దీన్ దయాల్ నగర్ లో నివాసం ఉంటున్న తూర్పాటి సుధాకర్,ఇతనికి భార్య కృష్ణ లీల (21) వీరికి ఒక సంవత్సరం వయస్సు గల కూతురు ఉంది. ఈనెల 4న భార్యాభర్తలు ఇద్దరు గొడవపడ్డారు, భర్తకు చెప్పకుండా భార్య కృష్ణ లీల తన కూతుర్ని తీసుకొని వెళ్లిపోయింది. బంధువులు స్నేహితుల దగ్గర వెతికిన ప్రయోజనం లేకపోవడంతో సుధాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఆధునిక సాంకేతిక విద్యకు పెద్దపీట వేస్తాం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం

ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నా రెడ్డి




**వనపర్తి బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి) :** ఆధునిక సాంకేతిక విద్యకు తెలంగాణలో పెద్ద పీట వేస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నా రెడ్డి అన్నారు.ఆదివారం వనపర్తి శ్రీ రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గత నెలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐఐటి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రదాన%శీ% చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వ్యవసాయ పారిశ్రామిక రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాడానికి చిత్తశుద్ధితో పని చేస్తుందని,నేటి విద్యార్థులు ఆధునిక సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవడానికి కష్టపడి చదివాలని పిలుపునిచ్చారు. వనపర్తినీ విద్యా రంగంలో ముందు వరుసలో నిలపడానికి విద్యాహబ్‌గా మార్చడానికి తన వంతు ప్రయత్నం చేశానన్నారు. వైద్య సాంకేతిక విద్యకు సంబంధించిన స్టడీ సర్కిల్ ఇక్కడ ఏర్పాటు చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం అభినందనీయమని అవి విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం పిల్లలను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ఉందని చిన్నారెడ్డి వివరించారు.ఈ టాలెంట్ టెస్ట్ ను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ దేశి రాములు యాదవ్ ఎంతైనా అభినందనీయులని ఆయన కొనియాడారు. అనంతరం విజేతలకు చిన్నారెడ్డి నగదు పారితోషికం శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,డిసిఇబి జిల్లా సెక్రటరీ సూర చంద్ర శేఖర్,మండల విద్యాశాఖాధికారులు మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్, కె.గణేష్ కుమార్,స్పెక్ట్ర ఐఐటి కృష్ణ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు సురభి శ్రీనివాస్ రావు,మహిపాల్ రెడ్డి,హరిప్రసాద్,ఆర్.శ్రీనివాస్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు షఫీ,రాజేంద్రచారి, చిత్ర,మద్దిలేటి, ప్రవీణ్, భాస్కర్ వివిధ విద్యాసంస్థల అధినేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు భరోసాలో కోత విధించడం తగదు

- 15వేల రూపాయలు, రెండు పంటలకు వేయాలి
- అఖిలభారత ఐక్య రైతు సంఘం
- జిల్లా ప్రధాన కార్యదర్శి బి. యాదగిరి డిమాండ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి) :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తమ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా రైతుల ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా రెండు పంటలకు 15వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన మంత్రివర్గం సమావేశంలో రైతు భరోసా 15 వేలు కాకుండా 12వేలకు కుదించడం రాష్ట్ర రైతంగానికి అన్యాయం చేయడమేతప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కు రైతులపై ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థమవుతుందన్నారు. కౌలు రైతుల ఊసే ఎత్తలేదు కౌలు రైతులకు ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కారని అన్నారు.రైతు పండించిన 10 రకాల పంటలకు బోనస్ ఇస్తామనిఒక్క వరి సన్న రకం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నాడన్నారు. రైతులకు మోసం చేయడమేనని అందుకుగాను తక్షణమే రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణచెప్పాలని, రైతు భరోసా 15000 అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని ప్రకటించి ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయకుండా రేపు మాపంటూ కాలం గడుపుతున్నాడని, ఒకానొక సందర్భంలో రాష్ట్రంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిపోయిందని దబాయించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాని వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలి. రైతు కూలీలకు ఎకరలోపు ఉన్న ప్రతి కుటుంబానికి12 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనిలేనియెడల తేరా రైతు సంఘాలతో కలిసి పెదవి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## నేషనల్ అట్లెంటిక్స్‌కు సెలెక్ట్ అయిన కొత్తపల్లి ఎల్. శ్రీనివాస్



**చౌడపూర్, జనవరి 5 (జనంసాక్షి) :** 11వ నేషనల్ మాస్టర్స్ అథెంటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో తేదీ 4-1-2025 నుండి 5-1-2025 వరకు నిర్వహించిన వివిధ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కొత్తపల్లి ఎల్ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.35-40 వయస్సు మధ్య గ్రూప్లో వాకింగ్ లో మొదటి ర్యాంకు గోల్డ్ మేడల్ సాగించడం జరిగింది. ఇక్కడ గెలిచినవారు ఈనెల తేదీ 31-1- 2025 నాడు కేరళలో జరిగే జాతీయస్థాయి క్రీడలలో పాల్గొననున్నారు.

## మోడీ విధానాలతోనే దేశానికి ఆర్థికంగా లోటు

- ఖమ్మం డివిజన్ వర్క్‌షాప్‌లో నున్నా


నాగేశ్వరరావు



**ఖమ్మం, జనవరి 5 (జనంసాక్షి) :** నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. ఆదివారం సుందరయ్య భవన్‌లో పార్టీ ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగవంతంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తుంది అని, ఈ నూతన సంస్కరణలు ఫలితంగా ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయి అని విమర్శించారు.పెట్రోల్ , డీజిల్, గ్యాస్ , ఇతర వస్తువుల ధరలు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయి అని విమర్శించారు.భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని, ఇక ప్రజా సమస్యలు పరిష్కారం చెయ్యకుండా నిత్యం మతల మధ్య చిచ్చు పెట్టే పనిలో వుండటం వల్ల, మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. %=ూా% సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ఎస్ఎస్ రెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే ప్రజా ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో వున్న ప్రజా సమస్యలపై రాబోయే కాలంలో పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, నాయకులు జబ్బర్, నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, మీరా సాహిబ్, భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, పి.నాగసులోచన, వజేనేపల్లి శ్రీనువాసురావు, ఉపేంద్ర, నాగులు మీరా, బండారు యాకయ్య, నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా వాసికి పండగ సాయన్న అవార్డు

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన పోచమ్మల అశ్విని ముదిరాజ్ కు పండగ సాయన్న అవార్డు లభించింది.ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో పండగ సాయన్న సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం,ట్రస్ట్ ఫౌండర్ శివ ల చేతుల మీదుగా అశ్విని అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల చేతిలో భారతీయులు అల్లాడిపోతున్న సమయంలో పెద్దదారి వ్యవస్థను కూకటివేళ్లతో సహా కదిలించిన మహాత్ముడు పండగ సాయన్న అని వారు కొనియాడారు.తనను జైలులో నిర్బంధించగా జైలు గోడలను బద్దలు కొట్టుకొని వచ్చిన మహాబలవంతుడన్నారు. పెద్దోళ్లను దోచి పేదోళ్లకు పంచిపెట్టేవాడని గుర్తుచేశారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి పండగ సాయన్న అని, అయన గొప్పతనం గురించి ఎంత చెప్పిన తక్కువేనన్నారు. అనంతరం అవార్డు గ్రహిత అశ్విని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు నేను చేస్తున్న సేవలను గుర్తించి నాకు మహనీయుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న ముదిరాజ్ గారి రాష్ట్రస్థాయి సేవా అవార్డు ఇవ్వడం తో సంతోషం గా ఉందన్నారు.తనకు వచ్చిన అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, మహిపాల్ యాదవ్ , నిజ్జన రమేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# గీతా కార్మికులకు రెండవ విడత కాటమయ్య రక్షణ కవచం





**హుస్నాబాద్, జనవరి 05(జనంసాక్షి)**

చెట్టు ఎక్కినప్పుడు గీతా కార్మికులు ప్రమాదాలకు గురికాకూడదనే సదుద్దేశ్యంతో రూపొందించిన కాటమయ్య రక్షణ కవచం లను బీసీ సంక్షేమ శాఖ రెండో విడత గా 10 వేల కాటమయ్య రక్షణ కవచం లను పంపిణీ చేస్తున్నట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత సంవత్సరం జులై 14 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడా లో కాటమయ్య రక్షణ కవచం లైవ్ డేమో చూసి గీతా కార్మికులకు ఈ కాటమయ్య రక్షణ కవచాలు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 15 వేల మందికి ఒక్కో స్పెల్ 5 వేల కిట్స్ చొప్పున వివిధ నియోజకవర్గాల్లో తాటి చెట్టు ఎక్కి కల్లు గీసే గౌడన్న లకి శిక్షణ తరగతులు ఇచ్చి కాటమయ్య రక్షణ కిట్స్ పంపిణీ చేయడం జరిగిందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఇప్పుడు రెండవ విడత గా మరో 10 వేల మందికి ఈ నెల 25 వ తేది లోపు జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా ఎక్సైజ్ అధికారి సంయుక్తంగా కాటమయ్య రక్షణ కవచాల శిక్షణ మరియు కంపెనీకి అవసరమైన గోల కమ్యూనిటీకి చెందిన అర్హతగల గౌరవ వృత్తి చేసే వారిని గుర్తించి ఈ కిట్స్ పంపిణీ చేస్తారు. ఏదైనా నియోజకవర్గంలో వృత్తిరీత్యా కల్లు గీతా కార్మికులు అందుబాటులో లేకుంటే అదే జిల్లాలోని మరొక నియోజకవర్గంలో నుండి తీసుకోవచ్చు. కాటమయ్య రక్షణ కవచాలు

**మొదటి విడతగా 15 వేల మంది గీతా కార్మికులకు శిక్షణ**
**మరో 10 వేల కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తాం**
**రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

18 ఏళ్ల పైబడి తాటి చెట్టు ఎక్కి కల్లుగీసే వారు మాత్రమే అర్హులు గా నిర్ధరించబడతారు.అకాడమి ఆఫ్ హ్యూమన్ ఆర్కిటెక్చర్ హైదరాబాద్ వారి శిక్షణ ఇచ్చి జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి మరియు ఎక్సైజ్ అధికారికి ఈ కిట్స్ సరఫరా చేస్తారు. దీనిని శిక్షణ పొందిన అర్హత ఉన్న వారికి వారు ఈ కాటమయ్య కిట్స్ పంపిణీ చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# కమాన్ పూర్ గ్రామ పంచాయతీని మేజర్ గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**మంథని (జనంసాక్షి)**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ పంచాయతీని మేజర్ గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఇది గ్రామ ప్రజల ఆకాంక్ష అని తెలియజేస్తూ.. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ఆదివారం కమాన్ పూర్ మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజల తరుపున వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంయుక్తంగా వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంతో పాటు సుమారు 350 మంది సంతకాల సేకరణతో మంత్రి శ్రీధర్ బాబు కి వినతి పత్రాన్ని అందజేశారు. చిన్న గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయని,. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుండి ఇప్పటికే సిద్దిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లెలతో సిద్దిపల్లె గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విస్తీర్ణాన్ని కుదించడం జరిగిందన్నారు. మళ్ళీ మరోమారు కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె లతో కలిపి కిష్టంపల్లె నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లిన సందర్భంలో, కమాన్ పూర్ గ్రామపంచాయతీకి అనుకోని ఉన్న కిష్టంపల్లె ని గ్రామపంచాయతీ చేయడం వలన అనేక రకాల ఇబ్బందులు తలెత్తుతాయని, శ్రీధర్ బాబుకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కుక్క చంద్రమౌళి, మచ్చగిరి రాము, జంగపల్లి శ్రీనివాస్, మల్లారపు అరుణ్ కుమార్, జంగపెల్లి అజయ్, పోతుల కుమార్ తదితరులున్నారు.

# చ్కెనా మాంజా విక్రయాలు, వినియోగాలు చేస్తే కఠిన చర్యలు

**చేర్యాల సబ్ ఇన్స్ పెక్టర్ నీరేష్**
**చేర్యాల పట్టణంలో పతంగుల దుకాణాలల్లో తనిఖీలు**

**చేర్యాల, జనవరి 05 (జనంసాక్షి)**



: చ్కెనా మాంజా విక్రయాలు, వినియోగం చేసినా చర్యలు తప్పవని చేర్యాల ఎస్ఐ నిరేష్ హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాను సారం కైట్స్ పతంగుల షాపులలో ఆదివారం తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్కెలాల్, నింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చ్కెనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయని, పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు చ్కెనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఏవరైన చ్కెనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

# కళ్యాణ లక్ష్మి.. పడరాని పాట్లు

**సంతకం కోసం దగ్గరకు రానివ్వని హెడ్మాస్టర్లు**
**అది మా పరిధి కాదని చేతులు దులుపుకుంటున్న అధికారులు**
**నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న అర్హులు**
**వెంటాడుతున్న నిధుల కొరత**

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 5 (జనం సాక్షి )**

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా తయారైంది కళ్యాణ లక్ష్మి/ షాది ముబారక్ పథకం తీరు... సర్కారు సాయంపై గంపెడాశతో అప్పో సప్పో చేసి పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు గెజిటెడ్ ఆఫీసర్ సంతకం కోసం చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు తప్పడం లేదు. 18 సంవత్సరాలు పైబడి పెళ్లి చేసుకునే ఆడబిడ్డల అందరికీ గత ప్రభుత్వం హయాం నుంచి కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకం కింద రూ. 1,00,116 ఆర్థిక సాయం అందజేస్తుంది. కాగా సంబంధిత పత్రాలు తహసీల్దార్ ఆఫీస్ లో సమర్పించే సమయంలో ఆయా పత్రాలపై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం అవసరం ఉంటుంది. దీంతో పెళ్లి చేసుకున్న వధూవరుల కుటుంబాలు ఆఫీసర్ల సంతకం కోసం ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి దాపురించింది. దీనికి తోడు కల్యాణ లక్ష్మి పత్రాలపై సంతకాలు పెట్టడానికి ఆఫీసర్స్ జంకుతున్నారు. ముఖ్యంగా ఆయా గ్రామంలోని పాఠశాలకు సంబంధించిన హెడ్మాస్టర్లు మొదట్లో సంతకాలు పెట్టేవారు. కానీ ప్రస్తుతం అది మా డ్యూటీ కాదు అంటే కాదు అని అందరూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. కొంతమంది మిగతా పత్రాలపై సంతకం చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ పై మాత్రం సంతకం చేయడానికి జంకుతున్నారని పలువురు లబ్దిదారులు వాపో తున్నారు. హెడ్మాస్టర్ స్థాయి నుండి, ఎంపీడీవో, తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి లాంటివారు మండల స్థాయిలో అందుబాటులో ఉన్నప్పటికీ కల్యాణ లక్ష్మి పత్రాలపై మాత్రం సంతకం చేయడానికి వారు జంకుతున్నారు. ఈ నేపథ్యంలో లబ్దిదారులు తమ పత్రాలపై సంతకాలు ఎక్కడ చేయించుకోవాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. తిరిగిన ఆఫీసుకే మళ్లీమళ్లీ తిరుగుతున్నప్పటికీ వారి బాధ విన్న నాథుడే లేడని వాపోతున్నారు. మండల వ్యాప్తంగా ఏ ఆఫీసర్ వద్దకు వెళ్లిన కళ్యాణ లక్ష్మి పత్రాలపై సంతకాలు పెట్టడం లేదని, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి గెజిటెడ్ సంతకం కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని పలువురు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు కోరుతున్నారు. సంతకాల కోసమే నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నామని, ఆర్థికంగా లేక పథకం కోసం ఎదురు చూడడం ఒక గండం అయితే అసలు ఆ పథకం కోసం అప్లై చేసుకోవడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావనీ వారు వాపుతున్నారు. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి పథకానికి అప్లై చేసుకునే లబ్దిదారులకు మ్యారేజ్ సర్టిఫికెట్ పై సంతకం చేయడానికి అధికారులు జంకుతున్నారు. పెళ్లి గురించి పూర్వపర వివరాలు తెలుసుకొని సంతకం చేయాల్సిందిగా ఉంటుందని వారు వాపోతున్నారు. దీనికి స్థానికంగా ఉన్నత పాఠశాలలో పనిచేసే హెడ్మాస్టర్లు పత్రాలపై సంత కాలు చేయడానికి ముందుకు రాకపోవడంతో లబ్ధిదారుల గోస వర్ణనాతీతంగా మారింది.




**వెంటాడుతున్న నిధుల కొరత**

ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను గ్రీన్ చానల్ కింద ప్రకటించినా నిధుల కొరత వెంటాడుతోంది. బడ్జెట్లో ఏ ద:ˇ కా ల కˇ ు కేటాయింపులు ఘనంగా ఉన్నా.. ఆమలులో మాత్రం పథకం చుక్కలు చూపిస్తోంది. క్షేత్ర స్థాయి విచారణ అనంతం ఆర్థిక సాయం మంజూరైనా... ట్రెజరీ బిల్లుల పెండింగ్లో పడిపోతున్నాయి. ప్రభుత్వ సాయం అందితే పెళ్లికి చేసిన అప్పులు తీర్చాలని భావిస్తున్న తల్లిదండ్రులకు

నిరాశే ఎదురవుతోంది. పేదింటి బిడ్డలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు

ప్రభుత్వం 2014లో శ్రీకారం చుట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన వధువులకు రూ. 1,00,116 సాయంగా అందజేస్తున్నారు.

**కార్యాలయాల చుట్టూ...**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు సంబంధిత తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా ప్రభుత్వ సాయం అందలేదని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. దరఖాస్తులు తమ వద్ద పెండింగ్లో లేవని అధికారులు పేర్కొంటుండటంతో స్థానిక ఎమ్మెల్యేల వద్దకు పరుగులు పెడుతున్నారు.

# రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందజేయ్యాలి

**మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్**

**శామీర్ పేట్ ( జనంసాక్షి )**



వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయ్యాలని, రైతు లకు త్వరలోనే రైతుభరోసాతో పాటు వ్యవసా య పనిముట్లను సబ్సిడి రూపంలో అందజేయ్యాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మూడుచింతల పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. ఆదివారం తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బంజార హిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మేడ్చల్ చుట్టు పక్కల మండలాల్లో వ్యవసాయంపై ఆధార పడి రైతులు జీవి స్తున్నారని వారికి వ్యవసాయ పని ముట్లు అందించే విధంగా చర్యలు తీసుకోవా లని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, గడ్డం రమేష్,కీసరి భాను, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ పథకం నిరుపేదల పాలిట వరం

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి):**



సీఎంఆర్ఎఫ్ పథకం నిరు పేదల పాలిట వరమని సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఏడుపాయల మాజీ డైరెక్టర్ బాగా రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాజ గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఆయా లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందజేసిన వారిలో సిడిసి చైర్మన్ మాజీ నరేందర్ రెడ్డి, ఏడుపాయలు డైరెక్టర్ మాజీ బాగా రెడ్డి, పిఎస్ సిఎస్ వైస్ చైర్మన్ రాజా గౌడ్, సొసైటీ డైరెక్టర్లు మల్లేష్, సోమ నర్సింలు, పచ్చడి విఠల్ రెడ్డి, రత్నయ్య, శ్రీను, శ్రీకాంత్, వెంకట్, బిఆర్ఎస్ కార్యకర్తలు కలిసి దిబ్బనూరు నర్సింలుకి 23,500, పందుల దుర్గేష్ 18000,బాణావత్ గీత 11500,గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఈరోజు పంపిణీ చేశారు.

# నేడు ఆరాంఘర్ నుండి జూపార్క్ వరకు ఫ్లైఓవర్ ప్రారంభించనున్న సిఎం

**మరింత మెరుగైన రవాణా వ్యవస్థ అభివృద్ధికి రూ.7032 కోట్లతో పరిపాలన అనుమతి**

**హైదరాబాద్, జనవరి 05 (జనంసాక్షి)**




గ్రేటర్ హైదరాబాద్ లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన ఫ్లైఓవర్లు ఒక్కొక్కటీ అందుబాటు లోకి వస్తున్నాయి. ఎస్.ఆర్.డి.పి ద్వారా 42 పనులలో ఇప్పటి వరకు 36 పనులు పూర్తయ్యాయి. జూపార్కు నుండి ఆరాంఘర్ వరకు చేపట్టిన ఆరు లేన్ల అతిపెద్ద ఫ్లైఓవర్ గా అందుబాటులోకి రానున్నది. ఈ ఫ్లై ఓవర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి జనవరి6 న ప్రారంభించ నున్నారు. నగరంలో పివి నరసింహారావు ఫ్లైఓవర్ తర్వాత రెండో ఫ్లై ఓవర్ గా నిలుస్తుంది. 23వ ఫ్లై ఓవర్ అందుబాటులోకి రానున్నది. రూ.736 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 4 కిలోమీటర్ల పై బడిన పొడవు గల 6 లేన్ల ఫ్లై ఓవర్ ను చేపట్టారు. ప్రధాన ఫ్లైఓవర్ పనులు పూర్తి అయ్యినందున ముఖ్యమంత్రి జనవరి 6 సోమవారం ప్రారంభించనున్నారు. ఇంతకు ముందు బైరమల్ గూడ సెకండ్ లెవెల్ ఫ్లైఓవర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించిన విషయం తెలిసిందే.



# సిడిఎమ్ఏ కమిషనర్కు వినతి

**ఇబ్రహీంపట్నం ,జనవరి 5 (జనం సాక్షి)**



ఆదిబట్ల మున్సిలిపాలిటీ లో జరుగుతున్నా అక్రమ నిర్మాణాలపై, పార్క్ స్థలాలను కాపాడాలని సిడిఎంఏ కమీషనర్ శ్రీదేవినీ కలసి వినతి పత్రం సమర్పించిన పల్లె శ్రీనివాస్ గౌడ్, అరుణ్ శౌర్య ఈ సందర్భంగా వారు మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై మరియు పార్క్ స్థలాలను కాపాడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ తక్షణమే పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటానని అన్నారు

# నూతన సంవత్సరం అందరికీ ఆనందాన్ని అందించాలి

**శేరిలింగంపల్లి, జనవరి 05 (జనంసాక్షి)**



: నూతన సంవత్సరంలో శేరిలింగంపల్లి ప్రజలంతా సుఖ సంతోషాలతో వెలసిల్లాలని, 2025 అందరికీ ఆనందాన్ని పంచాలని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నూతన సంవత్సరం ఆరంభమైన నేపథ్యంలో సాయి హర్ష బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత బలరాం యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సాయి హర్ష బిల్డర్స్ అండ్ డెవలపర్స్ నూతన డైరీ ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో భవన నిర్మాణదారులు, ఐటి పరిశ్రమ, సినీ పరిశ్రమకు సంబంధించిన పలువురు ప్రమేయం ఎంతో ఉందన్నారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధిని సాధించాలంటే ఉపాధి, విద్య, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. 2025 శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అన్ని రకాలుగా తోడ్పాటునందిస్తూ ప్రజల ఎదుగుదలకు దోహదపడాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, రమేష్ యాదవ్, రాజ మోహన్ రావు, జైపాల్ రెడ్డి, గణేష్ యాదవ్, ప్రేమ్ సాయి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు, న్యాయవాదుల ఫ్రెండ్లీ మ్యాచ్



**బెల్లంపల్లి, జనవరి 5 (జనంసాక్షి)**

బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ మైదానంలో ఆదివారం పోలీసులు, న్యాయవాదుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. న్యాయవాదుల జట్టుకు జస్టిస్ ముఖేష్ టీం కెప్టెన్ గా వ్యవహరించగా, పోలీస్ టీంకు ఏసీపీ రవికుమార్ కెప్టెన్ గా వ్యవహారించారు. జ్యుడిషియల్ జట్టులో న్యాయవాదులు చిప్ప మనోహర్, చేను రవికుమార్, మాదరి రాకేష్, అనిల్, సుధాకర్, రాజు, జుబేర్, సందీప్, అహ్మద్, సతీష్, రాజేష్, ఆదిత్య పాల్గొన్నారు. పోలీస్ జట్టు తరపున వన్ టౌన్ సీఐ దేవయ్య, రూరల్ సీఐ అఫ్జలోద్దీన్, తాండూరు సీఐ, బెల్లంపల్లి సబ్ డివిజనల్ ఎస్సైలు పాల్గొన్నారు. ఈ మ్యాచ్ లో పోలీస్ జట్టు విజయం సాధించింది. పోలీస్ జట్టును జస్టిస్ ముఖేష్ అభినందించి ట్రోఫీ అందజేశారు.

# మందుబాబులకు అడ్డాలుగా కంపోస్టు సెడ్లు

**నిజంసాగర్ జనవరి 5 (జనంసాక్షి)**



గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలను కాలనీలను ఎప్పటికప్పుడు శు భ్రపరచి డంపింగ్ యార్డ్ లకు చేరవేసి గ్రామాలను పరిశు భ్రంగా ఉంచాలని ఉద్దేశంతో మండలం లోని అన్ని గ్రామాలలో కంపోస్టు షెడ్యూలను ఏర్పాటు చేసింది. దీనికోసం గత ప్రభుత్వం లక్షల్లో ఖర్చు చేసిన ఫలితం లేకుండా పోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవడం వల్ల మందుబాబులకు అడ్డాలుగా మారాయి. ఈ కంపోస్ట్ షెడ్డు ల నిర్మాణం ఉద్దేశం ఏంటంటే గ్రామంలోని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి అవసరమయ్యే వాటితో కంపోస్ట్ ఎరువులను తయారుచేసి విక్రయించి గ్రామపంచాయతీ అభివృద్ధి చెందేలా వీటిని ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం ఏ ఒక్క గ్రామ పంచాయతీలో ఈ విధానాన్ని పక్కాగా అమలు చేయడం లేదు. సంబంధిత అధికారులు ప్రత్యేక అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# నాగారం గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**మంథని, (జనం సాక్షి)**



: పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ నాగారం గ్రామ మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు పత్రాన్ని అందజేశారు. నాగారం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, లింగాల, నాగారం లోని అసంపూర్తి కమ్యూనిటీ హాల్స్ భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని, నాగారంలోని వాటర్ ప్లాంట్ కు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని, లింగాల నాగారం డి 83 కెనాల్ రోడ్డుకు మొరం పోయించాలని కోరారు. అలాగే సబితం నుంచి పేరపల్లి రొంపి కుంట మీదుగా గుంటూరు పల్లె వరకు ఎఫ్సీఐ రోడ్డు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు కటకం రవీందర్, తొగరి అన్నపూర్ణ అశోక్, సాగి శ్రీధర్ రావు లు మంత్రి శ్రీధర్ బాబును కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
06 జనవరి 2025

# డ్రైవర్లకు కంటి పరీక్షల ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చు

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- రహదారి భద్రత మాసోత్సవంలో పాల్గొన్న మంత్రి
- డ్రైవర్లకు డాబాలో కంటి పరీక్షలు





**చిట్యాల, జనవరి 5 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటిసారిగా నల్గొండ జిల్లాలో జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకుగాను డ్రైవర్లకు దాబాల వద్ద ఉచిత కంటి పరీక్షలతో పాటు, కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా చిట్యాల మండలం, వట్టిమర్తి వద్ద ఉన్న దూన్ పంజాబీ ధాబాలో రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా డ్రైవర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే తెలుగు రాష్ట్రాల్లో సైతం ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని, హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై ప్రతిరోజు 70 నుండి 80 వేల వాహనాలు తిరుగుతాయని ఈ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు మొట్టమొదటిసారిగా ఎవరు చేపట్టని విధంగా వినూత్నంగా డ్రైవర్లకు దాబాలోనే కంటి పరీక్షలు నిర్వహించి ఎవరికైనా దృష్టిలోపం ఉన్నట్లయితే తక్షణమే అద్దాలు ఇచ్చే విధంగా జిల్లా యంత్రాంగం, పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నదని, ఇందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరత్ చంద్ర పవార్ లని అభినందించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ లారీ డ్రైవర్లు దూర ప్రాంతాల నుండి ప్రయాణం చేస్తూ గంటల తరబడి వాహనాలు నడుపుతుంటారని, సమయం లేకపోవడం, అలాగే సరైన పరీక్షలు నిర్వహించుకోనేందుకు అవకాశాలు లేకపోవడం ,డబ్బు లేకపోవడం వంటి కారణాలవల్ల డ్రైవర్లు దృష్టిలోపంతో వాహనాలు నడిపినప్పుడు ప్రమాదాలు జరుగుతాయని ,దీనివల్ల డ్రైవర్ల ప్రాణాలతో పాటు, ఇతర ప్రాణాలకు ముప్పు ఉందని అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలను నివారించి వారి ప్రాణాలు కాపాడేందుకు, అలాగే ప్రజల ప్రాణాలను రక్షించేందుకు వట్టిమర్తి వద్ద లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాము చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం తో పాటు, గంటలోపే అద్దాలను సైతం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, దేశంలో ఏ జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ఉండరని, ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహన డ్రైవర్లు, దూర ప్రాంతాల నుండి వచ్చే వారి ఉపయోగార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. డ్రైవర్ల దృష్టిని పెంచడం వలన ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ దూరం చూపు ,దగ్గర చూపు సమస్యలు ఉండడం ,నిరంతరం విధుల్లో ఉంటూ సమయం లేక కళ్లను పరీక్షించుకోలేక, దృష్టిలోపం వల్ల డ్రైవర్లు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇలాంటి ఉచిత కంటి వైద్య పరీక్షల వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, ఇది ఒక మంచి అవకాశం అని అన్నారు. హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగేవని, వీటన్నింటిపై కేంద్రమంత్రి తో చర్చించి బ్లాక్ స్పాట్ ను గుర్తించి ఆ బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్లుగా మార్చడమే కాకుండా, పనులను ప్రత్యేకించి బ్లాక్ స్పాట్స్ను మూసివేసే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి,ఆర్టీవో లావణ్య,ఆర్డిఓ అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి ,చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల ఎమ్మార్వో జీ కృష్ణ నాయక్,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి,చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహా,మాజీ ఎఎంసీ చైర్మన్ కాటం వెంకన్న,పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్,కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య,కోనేటి కృష్ణ రెముడాల లింగస్వామి, నాయకులు పందిరి శ్రీనివాస్,ఎద్దులపురి కృష్ణ,ఏర్పుల పరమేష్,జనగాం రవీందర్ గౌడ్,కొనేటి యాదగిరి,అంతటి నరసింహ, మారగొని ఆంజనేయులు గౌడ్, జనగాం రవీందర్, కొసనం అశోక్, జీట్ట చంద్రకాంత్, సల్ల రాజు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మహిళ సావిత్రిబాయి పూలే

- తొలి మహిళా ఉధ్యాయురాలిగా ఆమె జీవితం అందరికి ఆదర్శనీయం
- మహిళల చైతన్యంతోనే సమాజంలో పూర్తిస్థాయి అభివృద్ధి
- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి
- టీఎంఎస్టీఏ ఆధ్వర్యంలో సావిత్రిబాయి అవార్డ్స్ -2025 ప్రదానం




**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 5 (జనంసాక్షి) :** దేశం గర్వించదగ్గ మహిళా సావిత్రిబాయి పూలే అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు, సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సావిత్రిబాయి అవార్డ్స్ – 2025 ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తో కలిసి జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ మహిళా టీచర్లకు అవార్డ్స్ ను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి మహిళా ఉధ్యాయురాలిగా ఆమె జీవితం అందరి ఆదర్శనీయమని అన్నారు. మహిళల చైతన్యంతోనే సమాజంలో పూర్తిస్థాయి అభివృద్ధి అని అన్నారు.మహిళలు అన్నిరంగాలలో రాణించాలని సావిత్రిబాయి ఎన్నో పోరాటాలు చేశారని పేర్కొన్నారు.మహిళలను విద్యావంతులుగా చేయాలన్న మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప ఆలోచనతో ముందుగా తన సతీమణినే చదివించి ఉపాధ్యాయురాలిని చేశారని అన్నారు.ఆయన మార్గంలోనే సావిత్రి బాయి ఎంతో మంది మహిళలను చైతన్య వంతులను చేసిందన్నారు. ఇంటిని చక్కదిద్దినట్టే సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. అటువంటి మహిళా టీచర్లను సత్కరించుకోవడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన టీఎంఎస్టీఏ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.వచ్చే ఏడాది ఇటువంటి కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వంచుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చలమల్ల నరసింహ, రాధాకృష్ణ, సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సౌజన్య, సంఘ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, గురు చరణ్, రవికుమార్, మల్లయ్య, కరుణాకర్, కార్తీక్, మానసవీణ, శ్రీను, వీరభద్రం, నిర్మల, సామ్రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం గర్వకారణం

- టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**కడ్తాల్, జనవరి 5 (జనంసాక్షి) :** కల్వకుర్తి ముద్దు బిడ్డ ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును నాలుగు జిల్లాలను పూర్తిస్థాయిలో సస్యశ్యామలం చేసి వ్యవసాయ రంగానికి సాగునీరు మరియు త్రాగునీరు సమస్యను తీర్చే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు మన ప్రాంతానికి చెందిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధకుడు ప్రజాస్వామ్యవాదిగా,లౌకిక వాదిగా,ప్రజల మనిషి గా,పిలువబడే కాంగ్రెస్ నాయకుడు జైపాల్ రెడ్డి,ని వచ్చేతరం గుర్తించే విధంగా జైపాల్ రెడ్డి పేరు పెట్టడం కల్వకుర్తి ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ ఏకగ్రీవ తీర్మానం చేయడం సంతోషించదగ్గ విషయం ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,లకు మంత్రులకు మరియు ఎమ్మెల్యేలకు కల్వకుర్తి ప్రజానీకం తరుపున,జైపాల్ రెడ్డి అభిమానుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# రాష్ట్రస్థాయిలో సేవా పథకానికి ఎంపికైన తుంగతుర్తి వాసి



**తుంగతుర్తి, జనవరి 5 (జనంసాక్షి) :** తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన జనార్ధన్ తెలంగాణ స్టేట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో విధులు నిర్వర్తిస్తూ ఆయన చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్రస్థాయిలో విశిష్ట సేవ పథకానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు స్నేహితులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈయన సికింద్రాబాద్ రీజినల్ పాస్ పోర్టు ఆఫీసులో 2020 నుండి నేటి వరకు కూడా హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. 27 ఏళ్లుగా ఆయన అనేక ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్ లో తొలిసారిగా కానిస్టేబుల్ గా విధులను చేపట్టిన ఆయన పాల్వంచ, తిరుపతి తోపాటు పలు ప్రాంతాలలో పనిచేశారు. పనిచేసిన చోటల్లా అధికారుల ప్రశంసలు పొందుతూ వస్తున్నారు. 2017లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం తెలంగాణ స్టేట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన అత్యుత్తమమైన ఉద్యోగుల్లో జనార్ధన్ ఒకరు.జనార్ధన్ సేవా పథకానికి ఎంపిక కావడం పట్ల తుంగతుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాటేదాన్ ఏరియాలో గుర్తు తెలియని మృతదేహం



**రాజేంద్రనగర్, జనవరి 5 (జనంసాక్షి) :** కాటేదాన్ ఏరియాలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న మైలార్ దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ మృతి చెందిన వ్యక్తి 40 నుంచి 45 సంవత్సరాలు ఉంటాయని, మార్కెట్ ప్రక్కన కల్లు కాంపౌండ్ గోడకు తనంతకుతాను కిందపడి చనిపోయినట్టు పోలీసులు గుర్తించారు. ఈ వ్యక్తి ఆచూకీ కోసం వివిధ పోలీస్ స్టేషన్ లలో మిస్సింగ్ కేసులను పరీక్షిస్తున్నారు. ఈ ఫోటోలోని వ్యక్తి ఆచూకీ లభ్యమైనచో మైలార్దేవపల్లి పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన 9490617459, 9490617267 నెంబర్లకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# ముక్కోటి ఉత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

- ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో దామోదర్ రావు
- హంస వాహనానికి ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు



**భద్రాచలం, జనవరి 5 (జనంసాక్షి) :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్య క్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవ ఏర్పాట్లను, రివర్ ఫెస్టివల్ కోసం నిర్మిస్తున్న తాత్కాలిక పర్యాటకుల విడిది గృహాలు వివిధ గిరిజన వంటకాలు గిరిజన కళాఖండాలకు సంబంధించిన స్టాల్స్ పర్యాటకలో వ్యవహరించే బోటు షికార్ పనులను భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సమీపిస్తున్నందున సర్వం సిద్ధం చేశామని, రివర్ ఫెస్టివల్ నిర్వహణ కోసం జరుగుతున్న ఏర్పాట్లు ముగింపు దశకు వచ్చాయని అన్నారు. పర్యాటకులు విడిది గృహాలలో ప్రశాంతంగా సేద తీరడానికి, గోదావరిలో విహరించడానికి బోట్ సౌకర్యం, బస చేసిన వారికి డైనింగ్ హాల్ ఏర్పాట్లు, విడిది చేసే ప్రాంతమంతా విద్యుత్ కాంతులు వెదజల్లేలా సోలార్ విద్యుత్ ఏర్పాట్లు చేయడం జరిగిందని, చుట్టూ ఉన్న గోదావరి అందాలను సెల్ఫీ ద్వారా ఫోటోలు తీసుకోవడానికి సెల్ఫీ పాయింట్ కూడా నిర్మించామన్నారు. ఏర్పాటు చేసిన స్టేజి నుండి భద్రాచలం పట్టణం మొత్తం వినిపించేలా సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని దేవస్థానం ఈఈ రవీందర్‌కు ఆదేశించారు. తొమ్మిదిన నిర్వహించే తెప్పోత్సవం కార్యక్రమానికి హంస వాహనం సిద్ధం కాగా, హంస వాహనం కు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి, ఆలయ ఈ ఈ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మధుమేహం వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటిద్దాం

- ఎంపీ డాక్టర్.మల్లు రవి



**హైదరాబాద్, జనవరి 5 (జనంసాక్షి) :** హైదరాబాద్ అబిడ్స్ లో గల నియోరెటిన కంటి ఆసుపత్రి వారు మధుమేహం వ్యాధి పైన ప్రజల్లో అవగాహనా కల్పించటం కొరకై ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ఆసుపత్రి డాక్టర్ల ఆహ్వానం మేరకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆసుపత్రిని సందర్శించి,మధుమేహం వ్యాధి పట్ల అవగాహనా సదస్సు కొరకై నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి అవగాహనా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ మధుమేహం వ్యాధి ప్రపంచంలోనే చాలా ప్రమాద కరమైనది అని,అందుకే మధుమేహం వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒక్కసారి అయిన కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కంటి పరీక్షలు నియో రెటీనా కంటి ఆసుపత్రిలో రెటినోపతీ పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదలకు పెద్దపీట

- 98 మంది పేదలకు సీఎం ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, జనవరి 5 (జనంసాక్షి) :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 98 మంది లబ్ధిదారులకు సుమారు.నలబై రెండు లక్షల విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# సెల్ఫీ వీడియో కోసం వెళ్లి నిండు ప్రాణం బలి

- సాగర్ ఎడమ కాలువలో విద్యార్థి గల్లంతు



**కల్లూరు, జనవరి 5 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలోని పడమరలోకరం గ్రామ సమీపాన ఎన్ఎస్పి ప్రధాన ఎడమ కాలువ లో స్నేహితులతో కలిసి సెల్ఫీ వీడియో దిగేందుకు వెళ్లిన ఓ విద్యార్థి సాగర్ వాటర్ ప్రవాహానికి గల్లంతైన సంఘటన ఆదివారం జరిగింది. స్థానిక గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్లూరు మండలం పడమర లోకవరం గ్రామానికి చెందిన పరిమి శివ (19) ఇంటర్మీడియట్ సెకండియర్ కల్లూరు గవర్నమెంట్ కాలేజీలో చదువుతున్నాడు. వేంసూరుమండలం భరణి పాడు గ్రామానికి చెందిన పరిమి శివ తన తండ్రి మరణానంతరం తల్లి విజయలక్ష్మి తో పాటు సోదరితో కలిసి తల్లి విజయలక్ష్మి స్వగ్రామం పడమర లోకవరం గ్రామానికి సుమారు 10 సంవత్సరాల క్రితం వచ్చి స్థిర నివాసం ఉంటున్నారు. పరిమి శివ ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటూ కల్లూరు పట్టణంలోని ఓ రెస్టారెంట్లో పార్ట్ టైం వర్కర్ గా పనిచేస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో కల్లూరు పట్టణ పరిధిలోని కప్పల బంధం రహదారి ప్రాంతంలో నివాసం ఉంటున్న కంటిపూడి కళ్యాణ్, (ఇంటర్మీడియట్ విద్యార్థి) అదేవిధంగా కల్లూరు మండలం లోని గోకవరం గ్రామానికి చెందిన ఎదునూరి సంపత్ అనే యువకుడు,ఇద్దరు స్నేహితులతో కలిసి పడమరలోకవరం గ్రామ సమీపాన గల ఎన్ఎస్పి మెయిన్ కెనాల్ ఫుట్ బ్రిడ్జి కింద సెల్ఫీ వీడియో దిగేందుకు వెళ్లారు.పరిమి శివ, ఎదునూరి సంపత్ సాగర్ కాలవలో నికి దిగి కాలవ అంచు బాగాన సెల్ఫీ వీడియో కోసం నిలుచున్నారు. కాలవ ఒడ్డు పైనుంచి కే కళ్యాణ్ వీడియో తీస్తున్నాడు. సాగర్ కాలవలో నీటి ఉధృతికి కాలుజారి ఇద్దరు పడిపోయారు . ఇదే సమయంలో సాగర్ కాలువ సమీపంలో పంట పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళుతున్న లోకవరం గ్రామానికి చెందిన సాగర్ కాలువలో పడి కొట్టుమిట్టాడుతున్న యువకులను చూసి వారిని రక్షించేందుకు ధైర్యంగా ముందడుగు వేసి పొడవాటి కర్రను అందించి సంపత్ అనే కుర్రాన్ని ఒడ్డుకు చేర్చి ప్రాణాలు కాపాడాడు. ఈలోగా పరిమి శివ నీట మునిగి సాగర కాలంలో గల్లంతయ్యాడు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు సాగర్ కెనాల్ వద్దకు చేరుకొని.కాలవలో గల్లంతు అయినా యువకుడుకోసం గ్రామస్తులు ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై డి హరిత పోలీస్ సిబ్బందితో కలిసి.సంఘటనా స్థలం చేరుకొని పరిశీలించి. స్థానికులను సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.సెల్ఫీ వీడియో దిగేందుకు పరిమి శివతో కలిసి వెళ్లిన ఇద్దరు యువకులు సంఘటన ప్రదేశంలో ఉంటే ఘర్షణ వాతావరణం నెలకొనే పరిస్థితులు ఉండటంతో పోలీసులు శాంతిభద్రతల దృష్ట్యా వారిరువురిని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సాగర్ కాలంలోగల్లంతైన విద్యార్థి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# గిరిజనులు ఆదివాసి సమస్యలపై పూర్తిస్థాయిలో అధ్యయనం

- ఎఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దిపా దాస్ మున్షి



**నాగార్జునసాగర్, జనవరి 5 (జనంసాక్షి) :** నందికొండ మునిసిపాలిటీ పరిధిలోనే స్థానిక హిల్ కాలనీలో ఉన్న విజయ్ విహార్ అతిథి గృహంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 11 వరకు జరిగే గిరిజన,ఆదివాసీ సాధికారిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దిపా దాస్ మున్షి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారికి స్థానిక ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ఎంపీ రఘువీర్ లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దీపా దాస్ మున్షి మాట్లాడుతూ దేశంలో ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని వెల్లడించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సమయంలో ఆదివాసీ సమస్యలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసారనిఅన్నారుదేశ ప్రజలు అనగానే కేవలం పట్టణ, పల్లె ప్రజలే కాదని ఆదివాసీలు గిరిజనలూ, గిరిజన ప్రాంతాలూ లేక్కలోకి వస్తార న్నది పాలకులు గమనించాలని అన్నారు.గిరిజనులు, తాండా వాసులను కేవలం ఓటర్లుగా మాత్రమే చూస్తే మొత్తం దేశాభివృద్ధికి అర్ధం లేదని అధికారంలో ఉండి కూడా అటవీ, గిరిజన ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని పరోక్షంగా బిజెపి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.ఎస్టీలకు కాంగ్రెస్ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పార్టీ శ్రేణులను కోరారు. రాష్ట్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కోసం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని కేంద్రం నుంచి నిధులు వచ్చినా కానీ అవి ఏమాత్రం గిరిజన అభివృద్ధికి ఉపయోగించలేదని అన్నారు. ఆ తరువాత తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశం నలుమూలలా కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఉందని కానీ బిజెపి ప్రభుత్వం దేశాన్ని గొప్పగా పాలించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప నిజానికి అసలు అభివృద్ధి చెందాల్సిన అటవీప్రాంతాలు, గిరిజన తాండా వాసుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి సామెతలానే వున్నదని, బిజెపి వారి వైభవం గురించి ప్రచారం చేసుకోవడమే తప్ప వాస్తవానికి గిరిజనులకు, అటవీప్రాంతాల వాసులకు ప్రత్యేకించి చేసిందేమీ లేదన్నారు.వారు అధికార కాంక్షతో ఎన్నికలు గెలవడం తప్ప ప్రజలకు మంచి నాణ్యమయిన జీవితాన్ని ఎన్నడూ ఇవ్వలేదని గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ డి సి సి అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లింగారెడ్డి పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో తొలిసారి తగ్గిన బంగారం ధర..



ఈ కొత్త సంవత్సరం 2025 ప్రారంభమైన రోజు నుంచి వరుసగా పెరుగుతూ భయపెట్టిన బంగారం ధరలు ఎట్టకేలకు తగ్గాయి. ఈ కొత్త ఏడాదిలో తొలిసారి పసిడి ధరలు దిగివచ్చాయి. వెండి రేటు కిలోపై రూ.1000 మేర పడిపోయింది. దీంతో మళ్లీ లక్ష రూపాయల దిగివకు వచ్చింది. ఈ క్రమంలో హైదరాబాద్ మార్కెట్లో జనవరి 5వ తేదీన బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

ఈ 2025 కొత్త సంవత్సరం ప్రారంభం నుంచి బంగారం ధరలు వరుసగా పెరుగుతూ బెంబేలెత్తించాయి. రోజు రోజుకూ భారీగా పెరుగుతూ దూసుకెళ్తుండడంతో కొనుగోలుదారులు ఆందోళనచెందారు. అయితే, వారందరికీ అదిరే శుభవార్త. ఈ కొత్త సంవత్సరం 2025లో మొదటి సారి బంగారం, వెండి ధరలు తగ్గాయి. దీంతో ఈ పండగల సీజన్‌లో కొనుగోలుదారులకు ఉపశమనం లభించినట్లయింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు స్థిరంగా కొనసాగుతండడం, దేశీయంగా గిరాకీ తగ్గిన క్రమంలో ధరలు తగ్గినట్లు బులియన్ మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ మార్కెట్లో జనవరి 5వ తేదీ ఆదివారం రోజు ఉదయం 7 గంటల సమయంలో బంగారం రేట్లు ఏ విధంగా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు..

గ్లోబల్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు క్రితం రోజుతో పోలిస్తే ఇవాళ స్థిరంగానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2638 డాలర్ల వద్ద ట్రేడింగ్ అవుతోంది. అలాగే స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 29.64 డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. మరోవైపు మన భారత దేశ కరెన్సీ రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే గ్లోబల్ మార్కెట్లో రూ. 85.800 కనిష్ఠ స్థాయిలో అమ్ముడవుతోంది.

హైదరాబాద్‌లో తగ్గిన బంగారం ధర

ఈ 2025లో తొలి నాలుగు రోజులు భారీగా పెరిగిన బంగారం ధరలు ఇవాళ ఎట్టకేలకు దిగివచ్చాయి. జనవరి 5వ తేదీన హైదరాబాద్ మార్కెట్లో 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములపై రూ.450 మేర తగ్గింది. దీంతో తులం రేటు రూ. 72 వేల 150 వద్దకు దిగివచ్చింది. ఇక 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు తులంపై రూ. 490 మేర తగ్గడంతో 10 గ్రాముల ధర రూ. 78 వేల 710 వద్దకు తగ్గింది.

రూ.1000 మేర తగ్గిన వెండి ధర

ఈ కొత్త సంవత్సరంలో భారీగా పెరిగి లక్ష రూపాయల పైకి చేరిన వెండి ధర ఇవాళ దిగి వచ్చింది. కిలో వెండి రేటు హైదరాబాద్ మార్కెట్లో ఇవాళ రూ.1000 మేర తగ్గింది. దీంతో కిలో రేటు లక్ష దిగువకు చేరింది. ప్రస్తుతం కిలో వెండి రూ. 99 వేల మార్క్ వద్ద ట్రేడింగ్ అవుతోంది.

అయితే, పైన చెప్పిన ధరల్లో ఎలాంటి ట్యాక్సులు, ఛార్జీలు లేవు. అవన్నీ కలిపితే ప్రాంతాలను బట్టి బంగారం, వెండి రేట్లలో వ్యత్యాసాలు ఉంటాయి. అలాగే ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఉన్న రేట్లు ఇవి. మధ్యాహ్ననికి మారే అవకాశం ఉంటుందని గమనించాలి. ఇటీవలి కాలంలో గ్లోబల్ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తతలు బంగారం ధరలను ప్రభావం చేస్తాయి. ఈ క్రమంలో దేశీయంగా బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# యూఏఎన్‌లో పేరు తప్పుగా ఉందా?

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ యూఏఎన్‌లో మీ పేరు తప్పుగా పడిందా? పేరు స్పెల్లింగ్‌లో అదనపు అక్షరాలు ఉన్నాయా? మీ పేరును సరి చేసుకోవాలనుకుంటున్నారా? అయితే ఇది మీకోసమే. మీ వద్ద ఈ 3 డాక్యుమెంట్లు ఉంటే ఈజీగానే మార్చుకోవ్వచు. తాజాగా ఈపీఎఫ్ఓ కీలక ప్రకటన చేసింది. ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకోండి మరి.

మీకు పీఎఫ్ ఖాతా ఉందా? ప్రతి నెలా ఈపీఎఫ్ అకౌంట్‌కి చందా జమ చేస్తున్నారా? అయితే మీ పీఎఫ్ అకౌంట్ యూనివర్సల్ అకౌంట్ నంబర్‌లో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలి. లేదంటే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయి. మరి మీ యూఏఎన్‌లో పేరు తప్పుగా పడితే ఏం చేయాలో తెలుసుకోండి. అందుకు మీరు ఆందోళన చెందాల్సిన పని లేదు. తాజాగా ఈపీఎఫ్ఓ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేసింది. యూఏఎన్‌లో పేరుతో పాటు తదితర మార్పులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. అందుకు కొన్ని డాక్యుమెంట్లను సూచించింది. అందులో ఏ మూడు డాక్యుమెంట్లు అందుబాటులో ఉన్నా ఈజీగా మార్చుకోవచ్చని తెలిపింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.

యూఏఎన్ అకౌంట్ పేరులో రెండు అక్షరాల కన్నా ఎక్కువగా మార్పులు ఉన్నా, రెండు అక్షరాలు తక్కువగా మార్పులు ఉన్నా, లేక పేరును పొడిగించాలనుకున్నా మారుతుందని ఈపీఎఫ్ఓ ఎక్స్ వేదికగా తెలిపింది. 'మీ యూఏఎన్‌లో పేరు తప్పుగా ఉందా? దానిని ఎలా సరిచేసుకోవాలో ఇక్కడ తెలుసుకోండి. పేరులో ఫొనెటిక్ ఎర్రర్స్ లేదా పూర్తి పేరు పొడిగింపు వంటి ప్రధాన మార్పులు చేసుకునేందుకు కనీసం మూడు డాక్యుమెంట్లు తప్పనిసరిగా సమర్పించాలి. యూనిఫైడ్ మెంబర్ పోర్టల్ ద్వారా మీరు ఆన్‌లైన్‌లోనే ఈ పని పూర్తి చేయవచ్చు.' అని ఈపీఎఫ్ఓ పేర్కొంది. కావాల్సిన డాక్యుమెంట్లను సూచించింది.

ఆధార్ (తప్పనిసరిగా ఉండాలి)

పాస్‌పోర్ట్, డెత్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర, రాష్ట్ర, యూటీ ప్రభుత్వాలు, బ్యాంకులు, పీఎస్‌యూ సంస్థలు జారీ చేసిన ఫోటో ఐడీ కార్డులు

ఫోటో, స్టాంప్ కలిగిన బ్యాంక్ పాస్ బుక్, పాన్ కార్డ్ లేదా ఇ-పాన్, రేషన్, పీడీఎస్ ఫోటో కార్డ్, ఓటర్ ఐడీ కార్డ్

పెన్షనర్ ఫోటో కార్డ్ లేదా ఫ్రీడమ్ ఫైటర్ ఫోటో కార్డ్

సీజీహెచ్ఎస్, ఈసీహెచ్ఎస్, మెడి క్లెయిమ్ కార్డులు

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సర్టిఫికెట్లు

పూర్తి పేరు మార్పు లేదా ఫస్ట్ నేమ్ మార్చుకునే పీఎఫ్ ఖాతాదారులు కచ్చితంగా కొత్త పేరుతో జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్, దాని అనుబంధ డాక్యుమెంట్లు ఇవ్వాలి.

వాలిడ్ వీసా... ఫోటోతో ఉన్న ఫ్రీడమ్ ఫైటర్ కార్డ్

ఇతర విదేశీ జాతీయుల విషయంలో పాస్‌పోర్ట్, చెల్లుబాటు అయ్యే వీసా ఉండాలి భారత ప్రభుత్వం జారీ చేసే పర్సన్ ఆఫ్ ఇండియన్ ఒరిజిన్ కార్డ్, ఓవర్సీస్ సిటిజెన్ ఆఫ్ ఇండియా టిబెటన్ శరణార్థి కార్డ్...

పైన పేర్కొన్న డాక్యుమెంట్లలో ఆధార్ కార్డ్ తప్పనిసరిగా ఇవ్వాలి. మిగిలిన వాటిల్లో ఏ రెండు కార్డులు సమర్పించినా సరిపోతుంది. యూఏఎన్‌లో పేరు తప్పుగా పడినా, పూర్తిగా మార్చుకోవాలనుకుంటున్న వారికి ఇది ఒక మంచి అవకాశంగా చెప్పవచ్చు.

# 4 ఏళ్లు ఏ ఫీజు కట్టక్కర్లేదు.. సూపర్ బెనిఫిట్స్!




మీరు మంచి క్రెడిట్ కార్డు తీసుకోవాలనుకుంటున్నారా? అయితే ఇది మీకోసమే. ఎస్‌బీఐ కార్డ్ ఉన్నతి పేరుతో ఉచితంగా కార్డ్ అందిస్తోంది. నాలుగేళ్ల వరకు ఏ ఛార్జీలు లేకుండా ఉచితంగా సేవలందిస్తోంది. ఇందులో సూపర్ బెనిఫిట్స్ ఉన్నాయి. మరి ఈ కార్డు గురించి ఇప్పుడే తెలుసుకోండి. ఇటీవలి కాలంలో క్రెడిట్ కార్డులు విరివిగా వాడేస్తున్నారు. డెబిట్ కార్డులను మించి ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయంటే ఏ స్థాయిలో క్రెడిట్ కార్డుల వినియోగం పెరిగిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే క్రెడిట్ కార్డు తీసుకోవాలంటే జాయినింగ్ ఫీజు, వార్షిక ఫీజు అంటూ ఛార్జీలు ఉంటాయి. తీసుకున్న కార్డును వినియోగించినా లేకపోయినా ఈ ఛార్జీలు చెల్లించాల్సిందే. అయితే కొన్ని సంస్థలు ఛార్జీలు మాఫీ చేస్తూ క్రెడిట్ కార్డులను ఇస్తుంటాయి. తాజాగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ ఎస్‌బీఐ కార్డు ఉన్నతి పేరుతో సరికొత్త క్రెడిట్ కార్డును అందిస్తోంది. ఈ కార్డుపై పలు ఆఫర్లు ఇస్తోంది.

**నాలుగేళ్ల పాటు ఎలాంటి వార్షిక రుసుములు లేకుండా ఉచితంగా ఉన్నతి కార్డును అందిస్తోంది ఎస్‌బీఐ. ఈ ఆఫర్ నాలుగేళ్లే ఉంటుంది. ఈ కార్డు తీసుకుంటే ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం ఛార్జీలు కట్టాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలి. 5వ ఏడాది నుంచి వార్షిక రుసుము రూ.499గా ఉంటుంది. తొలి నాలుగేళ్లు జాయినింగ్ ఫీ, వార్షిక ఛార్జీలు లేకుండా ఫ్రీగా వాడుకోవచ్చు. అలాగే ఈ కార్డు ద్వారా వివిధ రివార్డ్ పాయింట్లు, మైల్ స్టోన్ రివార్డ్స్, ఫ్యూయల్ సర్ ఛార్జీ మినహాయింపులు పొందవచ్చు.**

నాలుగేళ్ల పాటు ఎలాంటి వార్షిక రుసుములు లేకుండా ఉచితంగా ఉన్నతి కార్డును అందిస్తోంది ఎస్‌బీఐ. ఈ ఆఫర్ నాలుగేళ్లే ఉంటుంది. ఈ కార్డు తీసుకుంటే ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం ఛార్జీలు కట్టాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలి. 5వ ఏడాది నుంచి వార్షిక రుసుము రూ.499గా ఉంటుంది. తొలి నాలుగేళ్లు జాయినింగ్ ఫీ, వార్షిక ఛార్జీలు లేకుండా ఫ్రీగా వాడుకోవచ్చు. అలాగే ఈ కార్డు ద్వారా వివిధ రివార్డ్ పాయింట్లు, మైల్ స్టోన్ రివార్డ్స్, ఫ్యూయల్ సర్ ఛార్జీ మినహాయింపులు పొందవచ్చు.

ప్రతి రూ.100 ఖర్చుపై ఒక రివార్డ్ పాయింట్ వస్తుంది. అయితే, క్యాష్ అడ్వాన్స్, బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్, ఫ్లెక్సీ పే, ఫ్యూయల్ ట్రాన్సాక్షన్లపై రివార్డ్ పాయింట్లు రావని గుర్తుంచుకోవాలి. ఇక వార్షిక చెల్లింపులు రూ.50 వేలు ఆపైన ఉంటే రూ.500 క్యాష్ బ్యాక్ వస్తుంది. అలాగే కార్డు ద్వారా రూ.500 నుంచి రూ.3 వేల వరకు ఇంధనం కొనుగోలు చేస్తే 1 శాతం సర్ ఛార్జ్ మినహాయింపు లభిస్తుంది. ఎస్‌బీఐ బ్యాంకులో రూ.25 వేలు ఆపైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసిన వారు ఈ కార్డును సులభంగా పొందవచ్చు.

భారత్‌లో 3.25 లక్షలు, ప్రపంచ వ్యాప్తంగా 2.4 కోట్లకుపైగా ఔట్లెట్లలో ఈ ఉన్నతి క్రెడిట్ కార్డును వినియోగించుకోవచ్చని ఎస్‌బీఐ కార్డు తెలిపింది. వీసా లేదా మాస్టర్ కార్డు ఆమోదించే ఏ ఔట్ లెట్‌లోనైనా కార్డు చెల్లుబాటు అవుతుందని పేర్కొంది. ఈ కార్డుపై మీ కుటుంబ సభ్యులకు సైతం యాడ్ ఆన్ కార్డు పొందవచ్చు. మీ కార్డు చెల్లింపులను ఈఎంఐలుగానూ మార్చుకోవచ్చు. దీంతో బోలెడంత ఆదా చేసుకోవచ్చు. ఈ కార్డు ఉపయోగించి రూ2500 ఆపైన ఎక్కువ ధరతో ఏదైనా వస్తువు కొంటే 30 రోజుల్లోపు ఫ్లెక్సీ పే ద్వారా మార్చుకోవచ్చు.

# మద్యపానంతో క్యాన్సర్ ముప్పు

సిగరెట్, పొగాకు క్యాన్సర్‌కు కారణమవుతాయనే అవగాహన చాలామందికి ఉంది. అయితే, మద్యం విషయంలో మాత్రం భిన్నమైన మాటలు వినిపిస్తుంటాయి. రోజూ కొంత మోతాదులో మద్యపానం సురక్షితమేనని, రెడ్ వైన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే రకరకాల ప్రచారాలు ఉన్నాయి. ఈ ప్రచారాలను అమెరికా సర్జన్ జనరల్ తాజా నివేదిక కొట్టిపారేసింది.

అమెరికా సర్జన్ జనరల్ నివేదికలో వెల్లడి

న్యూయార్క్, జనవరి 4: సిగరెట్, పొగాకు క్యాన్సర్‌కు కారణమవుతాయనే అవగాహన చాలామందికి ఉంది. అయితే, మద్యం విషయంలో మాత్రం భిన్నమైన మాటలు వినిపిస్తుంటాయి. రోజూ కొంత మోతాదులో మద్యపానం సురక్షితమేనని, రెడ్ వైన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే రకరకాల ప్రచారాలు ఉన్నాయి. ఈ ప్రచారాలను అమెరికా సర్జన్ జనరల్ తాజా నివేదిక కొట్టిపారేసింది.

మద్యపానంలో సురక్షిత మోతాదు అనేదేమీ ఉండదని, ఎంత తాగినా ఆరోగ్యానికి నష్టం తప్పదని స్పష్టం చేసింది. పొగాకు లాగానే మద్యపానం కూడా క్యాన్సర్‌కు కారణమవుతుందని స్పష్టం చేసింది. మద్యపానంతో క్యాన్సర్ ముప్పుపై శుక్రవారం అమెరికా సర్జన్ జనరల్ డాక్టర్ వివేక్ మూర్తి ఒక నివేదికను విడుదల చేశారు. అమెరికాలో వైద్యపరంగా సర్జన్ జనరల్ హోదా కీలకమైనది. దేశాధ్యక్షుడు స్వయంగా నియమించే సర్జన్ జనరల్.. దేశ ప్రజలకు అవసరమైన ఆరోగ్య మార్గదర్శకాలను జారీ చేస్తారు.

2014 నుంచి అమెరికన్ క్యాన్సర్ సొసైటీతో పాటు వివిధ సంస్థలు క్యాన్సర్‌పై చేసిన అధ్యయనాల ఆధారంగా అమెరికా సర్జన్ జనరల్ ఈ నివేదికను విడుదల చేశారు. మద్యపానం వల్ల రొమ్ము, కొలొరెక్టల్(పెద్ద పేగు), అన్నవాహిక, కాలేయ, నోటి, గొంతు, స్వరపేటిక క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొన్నది. ధూమపానం వల్ల 19 శాతం క్యాన్సర్ కేసులు, 29 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని, అధిక శరీర బరువు వల్ల 7.8 శాతం క్యాన్సర్ కేసులు, 6.5 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపింది. ఈ రెండింటి తర్వాతి స్థానంలో మద్యపానం ఉందని, 5.6 క్యాన్సర్ కేసులకు, 4 శాతం క్యాన్సర్ మరణాలకు మద్యపానమే కారణమని వెల్లడించింది. యూవీ రేడియేషన్ కంటే మద్యం వల్లే క్యాన్సర్ ముప్పు పెరుగుతున్నట్టు తెలిపింది.

మహిళలకు ఎక్కువ ముప్పు

అమెరికాలో ఏటా లక్ష క్యాన్సర్ కేసులకు, 20 వేల క్యాన్సర్ మరణాలకు మద్యపానమే కారణమవుతున్నదని ఈ నివేదిక వెల్లడించింది. మద్యపానం చేసే మహిళలకు క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటుందని ఈ నివేదిక పేర్కొన్నది. బ్రెస్ట్ క్యాన్సర్ కేసుల్లో దాదాపు 17 శాతం వాటికి మద్యపానం కారణం కావొచ్చని తెలిపింది. మహిళలు వారానికి కేవలం రెండు డ్రింక్స్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ ముప్పు పురుషుల కంటే వారిలో ఎక్కువగా ఉంటున్నదని వెల్లడించింది.

# జెఫ్ బెజోస్ విలాసవంతమైన నౌకలో కస్టమ్స్ అధికారుల సోదాలు



ప్రముఖ వ్యాపారవేత్త, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన 500 మిలియన్ డాలర్ల విలాసవంతమైన నౌకలో కస్టమ్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జెఫ్ బెజోస్ విలాసవంతమైన నౌకలో కస్టమ్స్ అధికారుల సోదాలు ప్రముఖ వ్యాపారవేత్త, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన 500 మిలియన్ డాలర్ల విలాసవంతమైన నౌకలో కస్టమ్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బెజోస్‌కు కాబోయే భార్య లారెన్ శాంచెజ్ షిప్‌లోనే ఉన్నట్లు తెలిసింది. సోదాలు జరుగుతున్నప్పుడు ఆమె ఎంతో రిలాక్స్‌డ్‌గా సన్ బాతింగ్‌ను ఎంజాయ్ చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. దాదాపు మూడు గంటల పాటు సోదాలు జరిగినట్లు సమాచారం. న్యూఇయర్ వేడుకల కోసం సెలబ్రిటీలందరూ సేదతీరే సెయింట్ బార్ట్స్ వద్ద షిప్ ఉండగా.. అధికారులు సాధారణ తనిఖీలు చేపట్టినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి.

కాగా, లారెన్ శాంచెజ్, జెఫ్ బెజోస్ త్వరలో పెళ్లి చేసుకోబోతున్న విషయం తెలిసిందే. వీరిద్దరూ 2018 నుంచి డేటింగ్ లో ఉన్నారు. జెఫ్ బెజోస్ తన మొదటి భార్య మెకెంజీ స్కాట్‌తో 25 ఏళ్ల వైవాహిక జీవితానికి స్వస్తి పలుకుతూ 2019లో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం బెజోస్-లారెన్ తమ ప్రేమ వ్యవహారాన్ని బయటపెట్టారు. ఈ క్రమంలో గతేడాది వీరు ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నారు. ఎంగేజ్మెంట్ సందర్భంగా బెజోస్ తనకు కాబోయే భార్యకు 2.5 మిలియన్ డాలర్ల విలువ చేసే రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిసింది. అంతేకాదు ప్రియురాలి కోసం ఖరీదైన ఇంటిని కొనుగోలు చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. అమెరికా ఫ్లోరిడాలోని 'ఇండియన్ క్రీక్' ఐలాండ్‌లో 68 మిలియన్ డాలర్ల (రూ.560 కోట్లు) త్రీ బెడ్ రూమ్ మాన్షన్‌ను కొనుగోలు చేసినట్లు ఇటీవలే అంతర్జాతీయ మీడియా పేర్కొంది.



# శిక్ష పడ్డ అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లోకి..

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పోర్న్ స్టార్ హష్ మనీ కేసులో శిక్ష ఖరారైనప్పటికీ శ్వేత సౌధంలో అడుగుపెడుతున్న తొలి నేతగా ప్రతికూల రికార్డ్ సృష్టించనున్నారు. పోర్న్ స్టార్‌కు హష్ మనీ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ట్రంప్‌నకు శిక్ష విధిస్తానంటూ న్యూయార్క్ న్యాయమూర్తి హువాన్ మర్చన్ శుక్రవారం ఆదేశాలు ఇచ్చారు.

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పోర్న్ స్టార్ హష్ మనీ కేసులో శిక్ష ఖరారైనప్పటికీ శ్వేత సౌధంలో అడుగుపెడుతున్న తొలి నేతగా ప్రతికూల రికార్డ్ సృష్టించనున్నారు. పోర్న్ స్టార్‌కు హష్ మనీ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ట్రంప్‌నకు శిక్ష విధిస్తానంటూ న్యూయార్క్ న్యాయమూర్తి హువాన్ మర్చన్ శుక్రవారం ఆదేశాలు ఇచ్చారు.

అయితే ఆయన శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల 20న ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనుండగా, 10వ తేదీన ఆయనకు శిక్ష విధిస్తామని మర్చన్ ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆయన జైలు శిక్ష అనుభవించకుండా, జరిమానా చెల్లించకుండా అన్ కండిషనల్ డిశ్చార్జ్‌ను అమలు చేస్తామని జడ్జి తెలిపారు. శృంగార తార స్మార్టీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారని ఆరోపణలు వచ్చాయి. 2016 ఎన్నికల్లో ఆమె దీనిపై నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇచ్చారన్నది ఆరోపణ.

# హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం



చైనాలో మరో వైరస్ విజృంభిస్తున్నది. హ్యూమన్ మెటాన్యూమోవైరస్ కేసులు పెరుగుతున్నాయి. బాధితులతో దవాఖానలు కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా చైనాలోని 14 ఉత్తర ప్రావిన్సుల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. చైనాలో మరో వైరస్ విజృంభిస్తున్నది. హ్యూమన్ మెటాన్యూమోవైరస్ కేసులు పెరుగుతున్నాయి. బాధితుల తో దవాఖానలు కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా చైనాలోని 14 ఉత్తర ప్రావిన్సుల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. దీంతో కొవిడ్-19 తర్వాత హెచ్‌ఎంపీవీ రూపం లో మరో ఆరోగ్య సంక్షోభం మొదలవబోతున్నదా అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# సైనిక వాహనం బోల్తా నలుగురు జవాన్ల మృతి



జమ్ము కశ్మీర్‌లోని బందీపురా జిల్లాలో శనివారం అదుపు తప్పిన సైనిక ట్రక్ కొండపై నుంచి దొర్లిపడడంతో నలుగురు జవాన్లు మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు. సదర్ కూట్ పయన్ సమీపంలో మలుపు వద్ద ఈ ప్రమాదం జరిగింది. జమ్ము కశ్మీర్‌లోని బందీపురా జిల్లాలో శనివారం అదుపు తప్పిన సైనిక ట్రక్ కొండపై నుంచి దొర్లిపడడంతో నలుగురు జవాన్లు మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు.సదర్ కూట్ పయన్ సమీపంలో మలుపు వద్ద ఈ ప్రమాదం జరిగింది. కాగా, డిసెంబర్ 24న పూంచ్ జిల్లాలో ఓ సైనిక వాహనం 350 అడుగుల లోతైన లోయలో దొర్లిపడిన ప్రమాదంలో ఐదుగురు సైనికులు మరణించగా మరో ఐదుగురు గాయపడిన విషయం తెలిసిందే.

# ప్రపంచ అత్యంత వృద్ధ మహిళ మృతి



ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలైన 116 ఏండ్ల జపాన్ మహిళ టోమికో ఇతోకా మృతి చెందినట్టు శనివారం అధికారులు ప్రకటించారు. ఆషియాలో నివసించే టోమికోకు నలుగురు పిల్లలు, ఐదుగురు మనవలు ఉన్నారు.

ప్రపంచ అత్యంత వృద్ధ మహిళ మృతి

టోక్యో, జనవరి 4: ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలైన 116 ఏండ్ల జపాన్ మహిళ టోమికో ఇతోకా మృతి చెందినట్టు శనివారం అధికారులు ప్రకటించారు. ఆషియాలో నివసించే టోమికోకు నలుగురు పిల్లలు, ఐదుగురు మనవలు ఉన్నారు. డిసెంబర్ 29న ఆమె ఒక నర్సింగ్‌హోమ్‌లో చికిత్స పొందుతూ మరణించారని ఆ నగర మేయర్ తెలిపారు.

స్పెయిన్‌కు చెందిన 117 ఏండ్ల బ్రన్యాస్ మోరియా గత ఏడాది ఆగస్టులో మరణించిన తర్వాత ప్రపంచంలో జీవించి ఉన్న అత్యంత వృద్ధ మహిళగా టోమికో నిలిచింది. కాగా, 12.4 కోట్ల జనాభా ఉన్న జపాన్‌లో మూడో వంతు 65 అంత కన్నా ఎక్కువ వయసున్న వృద్ధులు. సెప్టెంబర్‌లో వెల్లడైన గణాంకాల ప్రకారం ఆ దేశంలో 95 వేల మంది 100 లేదా అంతకన్నా ఎక్కువ వయసు ఉన్న వారుండగా, వారిలో 88 శాతం మహిళలు.

## ప్రజా పాలనలో.. అధికారుల అండతో..

# కొండలను పిండి చేస్తున్న అక్రమార్కులు

**పోలీసు, రెవెన్యూ శాఖ అధికారుల మధ్య సమన్వయ లోపం**

**బిచ్కుంద నవంబర్ (జనంసాక్షి)**

మొరం అక్రమ తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. జుక్కల్ నియోజకవర్గ పరిధిలో మొరం మాఫియా రోజురోజుకూ కొత్తరూపం దాల్చుతోంది. అనుమతులు లేకుండానే అడ్డగోలుగా మొరం అక్రమ తవ్వకాలు చేపడుతూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ మండలకేంద్రాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని పరిసర ప్రాంతాల్లో ఉన్న గుట్టలను తవ్వి బొందల గడ్డగా మార్చుతున్నారు. మొరం తవ్వకాల పేరుతో కొండలను సైతం పిండి చేస్తున్నారు. పోలీసు రెవెన్యూ శాఖ అధికారులు మధ్య సమన్వయం లేకపోవడంతో అక్రమార్కులు ఆ శాఖకు ఇంత ఈ శాఖకు అంతా అని అప్పజెప్పి యధేచ్చగా కొనసాగిస్తున్నారు. భూముల చదును పేరిట నయా మొరం అక్రమ దందాకు తెరలేపారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టకపోవడంతో రాత్రి పగలు తేడా





లేకుండా అక్రమ దందా జోరుగా కొనసాగుతోంది. కాగా స్థానికంగా ఉన్న కొందరు తహశీల్దార్ ను అడుగగా ఎలాంటి అనుమతులు లేవని తెలిపినట్లు సమాచారం. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని గ్రామ యువకులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అక్రమ మొరం దందాకు అడ్డుకట్టవేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కాగా చేతి ప్రభుత్వంలో (కాంగ్రెస్) మండల అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి ధనార్జనే ధ్యేయంగా పనులు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఇమ్రాన్ ప్రతాప్ ఘరికి ఘనస్వాగతం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 05 (జనం సాక్షి) :**



హైదరాబాద్ ఖులీ ఖుతుబ్ షా మైదానంలో "సంవిధాన బచావో, సంవిధాన్ జిందాబాద్" అనే నినాదంతో నిర్వహించనున్న సమావేశానికి నేషనల్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కార్యక్రమ నిర్వాహకులు ఎస్.కే. సిరాజ్ హుస్సేన్, నిర్మల్ లైబ్రరీ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలి తో కలసి ఆదివారం శంషాబాద్ ఎయిర్పోర్టులో ఘనంగా స్వాగతించడం జరిగింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం... బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సవరించడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న ఈ సమావేశం. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, బీజేపీ పాలనకు వ్యతిరేకంగా మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు తదితర వెనకబడిన వర్గాల హక్కుల పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ప్రజలకు పిలుపునివ్వనున్నారు. బీజేపీ పాలన పట్ల ఉన్న ఆందోళనను ప్రజలకు తెలియజేయనున్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో వేలాదిమంది మైనారిటీ సోదరులు పాల్గొనడం జరిగిందని సిరాజ్ హుస్సేన్ తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, జనవరి 05 (జనం సాక్షి) :**

యాభై ఏళ్ల రాజకీయ జీవితం నిరంతరం ప్రజాసేవకే అంకితం చేసిన నాయకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అని భవిష్యత్తులో ప్రభుత్వంలో కీలక బాధ్యతలు పొందాలని ప్రజా ప్రభుత్వానికి మరింత సేవలు అందించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రిగా, పలుమార్లు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ప్రజల మధ్యలోనే ఉండే నిరాడంబర నాయకుడు జీవన్ రెడ్డి అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ష మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి, కుర్ర పోచయ్య, జీడి రమేష్, సలీమొద్దీన్, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, అస్తపురం తిరుమల, అస్తపురం రమేష్, మూల జైపాల్, జ్యోతి రెడ్డి, మెరాజ్, షేహెన్షా, అష్రఫ్, అజ్మత్, మహమ్మద్ భారీ, ఇమామ్, రాజ్ కుమార్, నదీమ్, బషీర్, మాసుమ్ ఖాన్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

> **నిరంతరం ప్రజాసేవకై పరితపించే నాయకుడు జీవన్ రెడ్డి. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**

# ఖాజీపల్లి గ్రామాన్ని యధావిధిగా కొనసాగించాలి

**ఐటీ శాఖ మంత్రికి వినతిపత్రం అందించిన గ్రామస్తులు**

**ముత్తారం డిసెంబర్ 30(జనంసాక్షి)**



ముత్తారం మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలోని ఖాజీపల్లి గ్రామాన్ని నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సర్వారం గ్రామపంచాయతీలో విలీనం చెయ్యకుండా యధావిధిగా లక్కారం గ్రామపంచాయతీలోనే కొనసాగించాలని ఆదివారం రోజున రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముత్తారం పర్యటనలో భాగంగా మచ్చుపేట గ్రామంలో ఖాజీపల్లి గ్రామస్తులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మండలంలో ఖాజీపల్లి గ్రామాన్ని సర్వారం గ్రామంలో కలుపు నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సర్వారం గ్రామపంచాయతీ ఏర్పాటు చెయ్యవద్దని మంత్రి కు వినతిపత్రం అందించి యధావిధిగా పూర్వ గ్రామపంచాయతీలోనే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింద న్నారు. ఏర్పాటు చేయబోవు గ్రామ పంచాయతీ లో గ్రామాన్ని కలుపుతే ఖాజీపల్లె ప్రజలు అనేక ఇబ్బందులు ఎరదురు కుంటామని తెలిపారు. ఖాజీపల్లి గ్రామానికి సర్వారం కి రెండు నుండి మూడు కిలోమీటర్ల దూరం వస్తుందని అదే పూర్వ గ్రామపంచాయతీ లక్కారం 500 మీటర్ల దూరంలో మాత్రమే ఉంటుందని అన్ని విధాల ప్రజలకు లక్కవరం గ్రామపంచాయతీనే సౌకర్యంగా ఉంటుందని అన్నారు. గ్రామపంచాయతీ నీ వ్యతిరేకిస్తూ గ్రామస్తులందరం ఏకమై తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఖాజీపల్లె గ్రామాన్ని యధావిధిగా లక్కారం గ్రామపంచాయతీ లోనే కొనసాగించాలని అధికారులకు చూపించాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. అనంతరం లక్కారం మాజీ ఎంపీటీసీ పంజాల కుమార్ ఆధ్వర్యంలో మండల రైతులు పండించే యాసంగి పంటలకు గుండారం రిజర్వాయర్ నుండి టు టిఎంసి కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని కోరడం జరిగిందని. రైతు సమస్యలపై స్పందించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు రైతులకు సాగునీరు అందించే విధంగా చేపడతామని చెప్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ జంగ మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నాగరాజు నాయకులు కార్యకర్తలు తోపాటు ఖాజీపల్లి, లక్కారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించింది

# బిఆర్ఎస్ ప్రభుత్వం

> **రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరణ చేసి అభివృద్ధి చేస్తాం**
> **రాష్ట్ర రైతాంగం అధైర్యపడవద్దు కాంగ్రెస్ అండగా ఉంటుంది**
> **మంథని-ముత్తారం వరకు 60 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణం**
> **రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**ముత్తారం, జనవరి 05 (జనంసాక్షి)**

గత పదేళ్లు పాలించిన కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు ముత్తారం మంత్రి మండలంలో పర్యటనలో భాగంగా మైదంబండ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ వంద 100% పూర్తి చేస్తామని ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీల అమలుకు ముందుగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలన్న సంకల్పంతో సిఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణ తీసుకు వచ్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో కొంత అలస్యమైనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అములు చేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు రాష్ట్ర అభివృద్ధి. ప్రజల సంక్షేమంపై దృష్టి సారించి ముందుకు సాగుతున్నామని తెలిపారు. రైతన్న వి షయంలో రాజీ పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.21 వేల కో ట్ల రూపాయలు 2లక్షల వరకు రుణం ఉన్న రైతులకు రుణ మాఫీ చేశామని తెలిపారు. అంతేగాకుండా సన్నాలకు రూ.50 0 బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు. సాగులో యోగత్య ఉన్న భూముల రైతులందరికీ రెండు దఫాలుగా సంవత్సం నికి 12వేల రూపాయలు త్వరలో అందించేందుకు యోచినట్లు తెలిపారు. అయినప్పటికీ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రైతుల కు మాయ మాటలు చెబుతూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ దౌర్భాగ్య పాల నలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని. దీంతో కొత్తగా పెళ్లి చేసుకున్న జంటలకు రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లు చేపడుతున్నామని అన్నారు. గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో బిఆర్ఎస్. కేంద్రంలో బిజెపిలో చేసిందేమీ లేదని, రా ష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది అరు గ్యారెంటీలతోపాటు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. అది జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బి అర్ఎస్, బిజెపిలకు లేదని అన్నారు. ఎంతో ఇబ్బందికరంగా ఉన్న మంథని- ముత్తారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎన్నిక లు కాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అర్అండ్బి మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి దృష్టికి రూ.60కోట్ల నిధులు కేటాయి ంచారని తెలిపారు. నాణ్యతతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, పి ఏ సి ఎస్ చైర్మన్ యాదగిరి రావు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,మాజీ సర్పంచులు మేడగొని సతీష్,వేల్పూరి సంపత్ రావు,తాటిపాముల వాకులరాణి శంకర్, సిరికొండ బక్కరావు, తూటి రజిత రఫీ,నాయకులు గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్ళపెల్లి కుమార్, నాయకులు జంగ మోహన్ రెడ్డి,పంజాల కుమార్,బక్కతట్ల కుమార్, దుండే రాజేందర్,చిలువెరీ లక్ష్మణ్,పర్శ శ్రీనివాస్,గోవిందుల ఆనంద్, దొంతరవేన రాకేష్, తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బురద నుండి బువ్వ తీసే అన్నదాతకు అండ

- ➢ భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకుప్రత్యేక చర్యలు
- ➢ రైతు భరోసా 12 వేలకు పెంపు
- ➢ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం ప్రారంభం
- ➢ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రుద్రంగి డిసెంబర్ 5 (జనం సాక్షి)**



బురద నుండి బువ్వ తీసే అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. ఆదివారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో కలసి మిడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడు తూ గత ప్రభుత్వం కేవలం రూ.10 వేల రైతు బంధు ఇచ్చిందని అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏడాది ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించాలని నిర్ణయం తీసుకుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. ఎలాంటి షరతులేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ప్రతీ ఎకరానికి రైతు భరోసా చెల్లిస్తామన్నారు.. గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా వర్తించదని వ్యవసాయ యోగ్యం కాని భూములకు (మైనింగ్, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు, నివాస, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే భూములు, నాలా కన్వర్టెడ్ భూములు,వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన భూములకు) రైతు భరోసా వర్తించదన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఈ జనవరి 26 నాటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు..
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని అన్నారు..దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు కొత్త పథకం అమల్లోకి తెచ్చిందని ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సాయం పంపిణీ చేస్తుందన్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఘనంగా ప్రారంభిస్తామని తెలిపారు.. రాష్ట్రంలో దాదాపు 15 లక్షల నుంచి 17 లక్షల మంది భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలు ఉంటాయని అంచనా వేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు లబ్ధి పొందనున్నరని అన్నారు. .భూమి లేని పేదలను ఆదుకోవా లని ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, మార్కెట్ కమిటీ డైరక్టర్ గోపిడి రవీందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగా నర్సయ్య,తర్రె మనోహర్, జక్కు వంశీ,జక్కు మోహన్,లక్ష్మణ్ ,లింగారెడ్డి, రమేష్,మాడిశెట్టి అభిలాష్ ,ఏర్రం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరులో 33వ వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రమాణ స్వీకారోత్సవం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 05 (జనం సాక్షి) :**

ఏలూరు లో జరిగిన 33వ వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో 2025 సమావేశం లో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో 19 జిల్లాల , 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ వరంగల్ ఏరియా - 3 లో ఎన్నికైన వారు ఎవిపి గా తడక కుమారస్వామి గౌడ్, గవర్నర్ గా కురాకుల భారతి, రీజియన్ కౌన్సిలర్ గా చింతం సారంగ పాణి, ఎలక్ట్ గవర్నర్ గా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, చీఫ్ కో ఆర్డినేటర్లుగా జంగ గోపాల్ రెడ్డి, దేశిని లక్ష్మీనారా యణ గౌడ్ లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు 304 డిస్ట్రిక్ట్ కరీంనగర్ నూతన కేంద్రంగా ఏర్పాటు ప్రతిపాదన ఆమోదించ డానికి కృషి చేస్తామని, ఏరియా -3 వరంగల్ జోన్ లో 100 వాకర్స్ అసోసియేషన్ల అనుబంధం కలిగిన 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ బలోపేతం చేయాలని వీటి ద్వారా ఆరోగ్యం - మహాభాగ్యం నడవండి - నడిపించండి అనే సందేశం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించడం తద్వారా సేవా కార్యక్రమాలు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రతినిధులు సుధాకర్ రావు, జగదీశ్వర్ గౌడ్, రవీందర్ రమణా రెడ్డి, గౌతంరెడ్డి,



వెంకటరెడ్డి, కిషన్రావు, రవీందర్ రెడ్డి, కెసి.మూర్తి, రఘునందన్, తిరుపతి, అశో క్ సుమన్, వెంకటేశ్వరరావు, నర్సయ్య, లక్ష్మయ్య ఉమ్మడి జిల్లాలోని 37 వాకర్స్ అసోసియేషన్ల అధ్యక్ష కార్యదర్శులు, ట్రెజరర్స్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబుకి సన్మానం

**మంథని, (జనంసాక్షి)**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం పర్యటించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనెటీ విందులో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, ముఖిద్ సోదరులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు అంబీరు శ్రీనివాస్, మాజీ మండల కో ఆప్షన్ ఎండి.ముస్తాక్ తో తదితరులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 5వ రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫు ఓపెన్ ఛాంపియన్ షీప్ పోటీలు



బెల్లంపల్లి, జనవరి 5, (జనంసాక్షి )

బెల్లంపల్లి మండలం చొప్పరిపల్లి గ్రామంలో ఆదివారం 5వ రాష్ట్ర స్థాయి కరాటే, కుంగ్ ఫు ఓపెన్ ఛాంపియన్ షీప్ పోటీలు నిర్వహించారు. కరాటే, కుంగుఫ్ పోటీలలో విజేతలుగా నిలిచినా పిల్లలకు ప్రైజ్ లు అందచ జేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నేటికాలంలో ఆడపిల్లల భద్రత కొరకు కరాటే, కుంగ్ ఫు చాలా ముఖ్యం అన్నారు. ఆత్మరక్షణకు కరాటే, కుంగ్ ఫు వచ్చి ఉండాలని సూచించారు. ఆటలు ఆడటం వలన ఉల్లాసంగా, ఉత్ససంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, నాయకులు ముత్తే భూమయ్య, రత్నం ప్రదీప్, ఆర్గనైజర్లు కుందేళ్ల రవి, దాసరి రాజేష్, ముడిమడుగుల శంకర్, దాగం మల్లేష్ పాల్గొన్నారు.

# పత్తి రైతులను నిండా ముంచుతున్న దళారులు

**తేమ పేరుతో రైతులను పత్తి మిల్లు వైపు తిప్పుతున్న సిసిఐ**

**ప్రైవేట్ లో అమ్మాలని ఇబ్బంది పెడుతున్న సిసిఐ**

**యువై ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్**



కాటారం, జనవరి 5 (జనం సాక్షి):

ఆరుగాలం కష్టపడి పనిచేసి గిట్టు బాటు ధరలు లభించక పత్తి పండిస్తే కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (సీ సీ ఐ) కొనుగోలు కేంద్రాలు లేక గ్రామాల లోనే మద్య దళారులకు పత్తి పంట ను 5800 నుండి 6500 రూ. క్వింటాల్ కు రైతులు అమ్ముకుంటున్నారని భారత ఐక్య యువజన సమాఖ్య ( యు వై ఎఫ్ ఐ) రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కేంద్రం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేస్తే రైతుకు కొంత మేలు జరిగేది కానీ కేంద్ర ప్రభుత్వం రైతులకు 3 వ్యతిరేక చట్టాలు తెచ్చి స్వేచ్ఛా మార్కెట్ పేరిట పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల కు పెద్ద పీట వేసి మద్య దళారులను పెట్టి తమకు నచ్చినట్లు గా తక్కువ ధరలకు రైతుల పత్తి పంట లను కొనుగోలు చేస్తున్నాయనీ విమర్శించారు .ఈ రోజు జయశంకర్ జిల్లా కాటారం మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో అక్రమ పద్ధతులలో పత్తి నీ కొనుగోలు చేసే వారిని గమణించామని, వారి వాహనాలను నిలిపివేసి ప్రశ్నించడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా మార్కెట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందు వల్ల అక్రమ వ్యాపారులకు అడ్డు లేకుండా పోయిందనీ ఆరోపించారు. ఈ అక్రమ పత్తి వ్యపా రానికి అడ్డుకట్టు వేసి సీ సీ ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరలు కల్పించాలని భారత ఐక్య యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందనీ పేర్కొన్నారు. లేని పక్షంలో రైతులకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకుడు దయ్యం పోచయ్య పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





వరంగల్ ప్రతినిధి, జనవరి 5, (జనం సాక్షి)

వరంగల్ జిల్లాలోని ఉర్సుగుట్ట లోని మహాత్మా జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి కస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో హాస్టల్ పరిసర ప్రాంతాలు,ప్రభుత్వం అమలు చేస్తున్న మెను ప్రకారం విద్యార్థినులకు పౌష్టిక ఆహారం అందిస్తున్న విదానాన్ని ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థినులతో కలిసి సంభాషిం చారు.ఈ సందర్భనలో పదవతరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్ష కిట్స్ పంపిణీచేయగా వారు ఆనందాన్ని వ్యక్తం చేసారు.వంటశాల ఆహారపదార్థాలు,వంట దినుసులను నిలువచేసే విదానాన్ని,బియ్యం శుద్ధి చేసే యంత్రాన్ని పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు ఏ క్షణంలో నైన ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు అని గమనించి ప్రాతినిధ్యం పాఠశాల, వంటశాల,తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని హాస్టల్ యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ సందర్భనలో బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జడ్పీ సీఈవో రాంరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యాసంగి పంటకు నీటి విడుదల

**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

ఖానాపూర్ జనవరి 05 (జనంసాక్షి)



సదర్మాట్ రైతాంగానికి యాసంగి పంటకు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులతో కలిసి నీటిని విడుదల చేశారు. ఆదివారం నీటిని విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందని స్పష్టం చేశారు. సదర్మాట్ ఆయకట్టు రైతంగం సాగు నీటి కోసం దిగులు చెందకుండా అధికారుల సూచనల మేరకు పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రతి పంటకు నిరందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, సత్తెనపల్లి పిఎసిఎస్ చైర్మన్ ఆమంద శ్రీనివాస్, జెడ్పి మాజీ కో ఆప్షన్ సభ్యుడు యూసుఫ్ ఖాన్, మండల కో ఆప్షన్ సభ్యుడు మాజీద్, నాయకులు శెట్టి శ్యామ్ మోహన్ రావు, తోట సత్యం, నేరెళ్ల సత్యనారాయణ, ద్యావతి రాజేశ్వర్, జూని, లక్ష్మీనరసయ్య, షౌకత్ పాషా, లక్ష్మీపతి గౌడ్, శేషాద్రి, జహీర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సంబంధిత శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి

స్టేషన్ ఘన్పూర్, జనవరి 05 , (జనం సాక్షి ) :



**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభం**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అ మండలంలోని అక్కపెల్లిగూడెం గ్రామంలో నూతంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించా రు. 12లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా కవల పిల్లలైన చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. ఇప్పగూడెం గ్రామంలో 75లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి త్వరలో ఇప్పగూడెం గ్రామ ప్రధాన రహదారిని 4లైన్ల రహదారిగా అభివృద్ధి చేయడంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటిం చారు. దింతో పాటు వచ్చే ఏడాదిలోపు గ్రామంలోని అంతర్గత సిసి రోడ్లను పూర్తి చేసుకుందామని, 100 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు ఇస్తానని తెలిపారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు రైతు భరోసా అందించను న్నట్లు వేల్లడించారు. అక్క పెల్లి గూడెంలో 6నెలల్లో అంగన్వాడీ భవనాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అక్కపెల్లి గూడెం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న కాలువ పై త్వరలోనే బ్రిడ్జ్ నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అక్కపెల్లి గూడెం గ్రామానికి ఈ ఏడాది 30ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తున్నట్లు ప్రకటించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో స్టేషన్ ఘనపూర్ మండలాని కి చెందిన 15మంది లబ్ధిదారు లకు 5లక్షల 72వేల రూపాయల విలువగల చెక్కులను కడియం శ్రీహరి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఎంపీడీవో విజయశ్రీ, ఆర్ఐ సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నాయకులు నర్సిరెడ్డి,పోగుల సారంగపాణి, తోట వెంకన్న, కత్తుల కట్టయ్య, పల్లె రవి గౌడ్, గొడుగు రాజయ్య, మంద రాజు, పొగాకు సోమయ్య, యాకూబ్, ఆకుల శ్రీనివాస్, గిర్ని సత్యం, కొండం రాజు, అజయ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దైద ఇలిష న్,యాదగిరి, కుమారస్వామి, సందీప్, సత్యం, వివిధ శాఖల అధికారులు,నాయకులు, కార్యకర్తలు గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి చేయూత అందిస్తా

**భవన నిర్మాణానికి రు.25 లక్షలు**

**1 ఎకరం భూమి ఇప్పించేందుకు కృషి**

**ఎమ్మెల్సీ దండే విఠల్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జనవరి 5 (జనం సాక్షి)



సిర్పూర్ నియోజకవర్గంలో మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ హామీ ఇచ్చారు. ఆదివారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని మున్నూరుకాపు సంఘ భవనములో ఆ సంఘం యొక్క వార్షిక క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండేవిటల్ మాట్లాడుతూ అదనపు గదులు, భవనం ఆధునీకర ణకు రు.25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటిం చారు. అదేవిధంగా మెజారిటీ మున్నూరు కాపు కుల స్తుల విజ్ఞప్తి మేరకు1 ఎకరం స్థలం ఇప్పించేందుకు హామీ ఇచ్చారు. స్థలం గురించి కలెక్టర్ తో మాట్లా డినట్లు తెలిపారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాదులోని మున్నూరు కాపులు అధికంగా ఉన్న సనత్ నగర్ నియోజకవర్గంలో తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అసెంబ్లీలో 3 గురు మున్నూరు కాపు ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రు.5 లక్షలు ఇచ్చేందుకు హామీ ఇచ్చినప్పటికీ , ప్రభుత్వం మారడంతో వీలు పడలేదని తెలిపారు.

మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఎమ్మెల్సీ దండే విటల్ హామీ ఇచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్సీ ని సిర్పూర్ నియోజకవర్గం లోని మున్నూరు కాపు సంఘం నాయకులు, కులస్తులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కలికోట రమణయ్య, గౌరవ అధ్యక్షులు గజ్జిరామయ్య, మాజీ అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్, దెబ్బటి జలపతి, పెద్దపల్లి కిషన్ రావు, ఎమ్మాజి సంతోష్, పుప్పాల శ్రీనివాస్, సత్యనారాయణ , గజ్జి వాసుదేవ్ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీగా ములుగు గ్రామ పంచాయితీ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం

ములుగు ప్రతినిధి, జనవరి 05(జనంసాక్షి).



నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో గ్రామ పంచాయితీగా ఉన్న ములుగుని మున్సిపాలిటీ గా ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ములుగు ప్రాంత ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ములుగు ని మున్సిపాలిటీ గా ప్రకరించినందుకు ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ బొమ్మ సెంటర్లో బాణసంచా పేల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

గత ప్రభుత్వంలో సాధించలేనిది మన ప్రియతమ నాయకురాలు మంత్రి సీతక్క చేసి చూపించారు. ములుగు ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఉన్న కల సాకారం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి సీతక్కకి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉఫాఅధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా, ఎస్సీ సెల్ జిల్లా ఉపాఅధ్యక్షుడు బోడ రఘు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, ములుగు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.



# హైదరాబాద్ ప్రజాభవన్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం

భూపాలపల్లి, జనవరి 5 (జనం సాక్షి):

సింగరేణి ఆధ్వర్యంలో యుపిఎస్సి సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన 20మంది అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రభుత్వం సీఎస్, సింగరేణి సిఎండి బలరాం

, నాయక్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ. అత్యంత వెనుకబడిన బీహార్ రాష్ట్రం నుండి అనేకమంది సివిల్స్ కు ఎంపిక అవుతున్నారని, ఇక్కడ కూడా అలాంటి సహకారం అందించాలని ఆలోచనతోనే ప్రజా ప్రభుత్వం సివిల్ అభ్యర్థులకు సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇచ్చినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తుంటే, కోర్టులో కేసులు వేస్తూ విపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని సీఎం అసహనం వ్యక్తం చేశారు. సివిల్ సభ్యతలకు తాము చేసేది ఆర్థిక సాయం కాదని, ప్రభుత్వం వారికి అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలని సీఎం సూచించారు. కష్టంతో పాటు కమిట్మెంట్ ఉంటేనే, తప్పక విజయం వరిస్తుందని సీఎం అన్నారు. సివిల్స్ ఇంటర్వ్యూ కి వెళ్లే ప్రతి ఒక్కరూ(20 మంది) సెలెక్ట్ అవ్వాలని సీఎం ఆకాక్షించారు.

# నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది

చెన్నారావుపేట, జనవరి 5 (జనంసాక్షి)



**గాయపడ్డ వ్యక్తి బ్యాగులో ఉన్న రూ.4 లక్షల నగదు, బంగారం అందజేత**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి సంబంధించిన బ్యాగులో ఉన్న రూ.4 లక్షల నగదు, బంగారం అప్పగించి 108 సిబ్బంది తమ నిజాయితీని చాటుకున్నారు. నెక్కొండ- నర్సంపేట రహదారిలో గూడూరు మండలం గాజుల గట్టు గ్రామానికి చెందిన బీరవెల్లి నవీన్ తన ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం వరంగల్ వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నాడు. నెక్కొండ- నర్సంపేట రహదారిలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీ: కొన్నాయి. దీంతో నవీన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించారు. వెంటనే చెన్నారావుపేట 108 వాహన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని నవీన్ అనే వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి అతని వద్ద ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బ్యాగులో ఉన్న రూ.4 లక్షల నగదు, బంగారంను 108 ఈఎంటి రాజేంద్రప్రసాద్, పైలట్ నాగరాజులు గాయడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నవీన్ భార్య, అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో నిజాయితీ చాటుకున్న ఈఎంటి రాజేంద్రప్రసాద్, పైలెట్ నాగరాజులను పలువురు అభినందించారు. అలాగే తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నవీన్ కుటుంబ సభ్యులు, బంధువులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
06 జనవరి 2025

# పంచాయతీ ఎన్నికల్లో బీసీ జెండా ఎగరాలి

- బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు



హైదరాబాద్, జనవరి 5(జనంసాక్షి) : రాష్ట్రంలో త్వరలో జరుగు పంచాయతీ ఎన్నికల్లో జనరల్ సీట్లలో బీసీలు అభ్యర్థులుగా నిలబడి గెలవాలని ఇంటలెక్చువల్ ఫోరమ్ చైర్మన్ టీ చిరంజీవులు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ ఘట్కేసర్ లోని జెకె కన్వెన్షన్ హాల్లో పంచాయతీ ఎన్నికలు బీసీల పాత్ర అంశంపై బిసి ఇంటలెక్చువల్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలతో కలిసి పనిచేసి ప్రజల విశ్వాసం చూరగొని సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా, ఎంపీటీసీ, జడ్పిటిసిలు, ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీ నేతలకు గెలవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థల పరిణామ క్రమం ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ బీసీలు ఏకమై బిసి అభ్యర్థులు గెలిచేందుకు బిసి కులాల ఐక్యం కావాలని ఆయన కోరారు. గతంలో పల్లెల్లో పట్టణాల్లో బిసిలకు చైతన్యం లేకపోయదని ఇప్పుడు రాజ్యాధికార చైతన్యం వచ్చిందని ఈ నేపథ్యంలో పల్లెలో బిసి చైతన్యము వెల్లువిరిసేందుకు కృషిచేసి బీసీ అభ్యర్థులు గెలవాలని ఆయన అన్నారు. బీసీ నేతలను ఐక్యత చేసేందుకు కుల సంఘాల నేతలు కూడా కృషి చేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని కచ్చితంగా గెలిచే విధంగా వ్యూహాత్మక ఎత్తుగడలు అవలంబించాలని వివరించారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే వారిని ప్రజలు గెలిపిస్తారని చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉండి ఎన్నికల్లో గెలవాలని ఆయన సూచించారు. కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తూల్ల ఉమా మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల స్పందించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తే ప్రజలు గెలిపిస్తారని, ప్రజల కోసం పోరాటాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మాజీ ఐఏఎస్ అధికారి సొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారానికి మూలం స్థానిక సంస్థలని వాటిని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంటా రాముల యాదవ్ తన అనుభవాలను వివరించారు. ప్రముఖ బిసి నాయకులు బత్తుల సిద్దేశ్వరులు పటేల్, పట్టే జానయ్య యాదవ్, తమ్మడబోయిన అర్జున్, చామకూర రాజు, కె వి గౌడ్, అవ్వరు వేణు కుమార్, కొండల గౌడ్, సాయి కుమార్, డా. ఆలేటి శ్రీనివాస్ గౌడ్, చాపర్తి కుమార్ గాడ్గే, గోరా శ్యామ్ సుందర్ లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి బీసీ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మేధావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# అయ్యప్ప సొసైటీ అక్రమ నిర్మాణాలపై హైడ్రా డేగకన్ను

- కొనసాగుతున్న ఓ భారీ కట్టడం కూల్చివేత







శేరిలింగంపల్లి, జనవరి 05 (జనంసాక్షి) : అనుకున్నట్టుగానే శేరిలింగంపల్లి అక్రమాలపై హైడ్రా తన పంజాను విసురుతోంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శేరిలింగంపల్లిలో జరిగిన దారుణ అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు, అక్రమార్కుల చిట్టా హైడ్రా అధికారుల చేతికి అందడంతో కొంతకాలం గ్యాప్ ఇచ్చి న్యాయపరమైన ఇబ్బందులపై క్షుణ్ణంగా అధ్యయనం చేసిన అనంతరం ముప్పేట దాడికి సిద్ధపడినట్లు కనిపిస్తోంది. ఇందులో భాగంగానే ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలతో ప్రారంభించిన ప్రస్థానాన్ని ఎక్కడా తగ్గకుండా మాయమైన చెరువులు, అన్యాక్రాంతమైన గురుకుల్ ట్రస్ట్ భూములు, కనుమరుగైన ప్రభుత్వ భూములను మిత్తితో సహా లెక్కగట్టి ప్రభుత్వానికి అప్పజెప్పడమే పరమావధిగా అస్త్రశస్త్రాలతో సంసిద్ధమై కథన రంగాన దూకినట్టు స్పష్టంగా గోచరిస్తుంది. ఓ సినిమా హీరో అన్నట్టుగా... 'రావడం లేట్ అవుతుందేమో గాని రావడం అయితే పక్కా..' అన్న నానుడిని నిజం చేసేలా ఈదులకుంట చెరువుతో శేరిలింగంపల్లి అక్రమాలపై మొదలుపెట్టిన ఉక్కు పాదం అక్రమార్కుల గుండెల్లో గునపాలను దించి ఆక్రమణలను పూర్తిగా స్వాధీనం చేసుకొని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పడమే అంతిమ ధ్యేయంగా ఒక్కో అడుగు ముందుకు సాగుతున్నట్లు హైడ్రా ఆలోచన ధోరణి కనిపిస్తుంది. ఈ క్రమంలోనే యంగా ముందుగానే చెప్పినట్టు మాదాపూర్ పరిధి అయ్యప్ప సొసైటీ లోని 100 ఫీట్ల రోడ్డులో అక్రమంగా రూపుదిద్దుకున్న ఓ భారీ కట్టడాన్ని ఆదివారం ఉదయం 11 గంటల నుండి కూల్చివేతకు పూనుకోవడం, ఏకంగా బాహుబలి మిషనరీ, జెసిబి యంత్రాలను ఉపయోగించడం చూస్తుంటే శేరిలింగంపల్లి అక్రమాలపై హైడ్రా ఉద్దేశాన్ని చెప్పకనే చెప్పవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. భారీ స్థాయిలోనే కూల్చివేతను చేపట్టినప్పటికీ గంటల తరబడి సమయాన్ని సదరు అక్రమ నిర్మాణం తీసుకుంటుండడంతో ఏ స్థాయిలో దాన్ని నిర్మించడం జరిగిందో అంచనా వేయవచ్చని అధికారులు చెబుతున్నారు.

**శేరిలింగంపల్లిలో ఆక్రమణలకు తావులేదు : హైడ్రా**

శేరిలింగంపల్లి మండలం పరిధిలో ఇకముందు భూ ఆక్రమణలు జరిగే ప్రసక్తే లేదని, అక్రమార్కులకు ఇక్కడ తావే లేదని హైడ్రా అధికారులు స్పష్టం చేస్తున్నారు. శేరిలింగంపల్లిలో ప్రభుత్వ భూమి చాలావరకు కబ్జా చెరలో ఉందని, కొన్ని చెరువులకు కనీస రూపురేఖలు లేవని, గత ప్రభుత్వ హయాంలో స్థానికంగా భూవిధ్వంసం జరిగిందని, తప్పకుండా లెక్కలు తేలుస్తామని పలువురు అధికారులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా అక్రమ నిర్మాణాల గురించి సమాచారం సేకరించామని, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ముందుకెళ్లడం జరుగుతుందని, ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కబ్జాదారులు ఎంతటి వారైనా తాము పట్టించుకోబోమని, నిజాలను నిగ్గు తేల్చి ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పడమే తమ బాధ్యత అని వారు వివరించారు. శేరిలింగంపల్లిలో గొలుసు కట్టు చెరువులు, హాఫీజ్పేట్, గంగారం, ఖానం మెట్, అయ్యప్ప సొసైటీ తదితర ప్రాంతాలపై స్పష్టమైన ఆధారాలు లభించాయని, త్వరలోనే వాటన్నింటికీ బదులు చెప్తామని ఒక ప్రశ్నకు వారు బదులిచ్చారు.

# దేశాభివృద్ధిలో కాస్ట్, మేనేజ్మెంట్ అకౌంటెంట్స్ పాత్ర కీలకం

- తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- ఘనంగా ది ఇన్స్టిట్యూట్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా - హైదరాబాద్ చాప్టర్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు



హైదరాబాద్, జనవరి 2025 (జనంసాక్షి) : దేశాభివృద్ధిలో కాస్ట్, మేనేజ్మెంట్ అకౌంటెంట్స్ పాత్ర కీలకమని ముఖ్య అతిథి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. ఆర్థిక నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళికలో ది ఇన్స్టిట్యూట్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నైపుణ్యం అసమానమన్నారు. సోమాజిగూడలోని కత్రియా హోటల్లో నిర్వహించిన ది ఇన్స్టిట్యూట్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా – హైదరాబాద్ చాప్టర్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలను గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం కార్పొరేట్ విజయానికి పునాది కాదని, భారత ఆర్థిక స్థిరత్వం, గ్లోబల్ పోటీకి మూలస్తంభం అన్నారు. కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటింగ్ను కీలకమైన వృత్తిగా అభివృద్ధి చేస్తూ.. ప్రొఫెషనల్ ప్రామాణికత, సామాజిక సేవ, దేశ అభివృద్ధి పట్ల చేసిన దీర్ఘకాల కృషికి నిదర్శనమన్నారు. భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ తరుణంలో మారుతున్న ఆర్థిక వాతావరణంలో సీఎంఏలకు ఖర్చుల ఆప్టిమైజేషన్, వనరుల నిర్వహణ, ఆర్థిక సమగ్రతలో కీలకమైన బాధ్యత ఉందన్నారు. 'విజన్ ఇండియాఏ2047' శ్రేయస్సు, సమృద్ధి గల భారతదేశాన్ని సూచిస్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే ఆకాంక్ష సవాళ్లతో కూడిన లక్ష్యమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి వినూత్న వ్యూహాలు, సామర్థ్యాలు అవసరం అన్నారు. దేశ లక్ష్యాలను సాధించడంలో ఇనిస్టిట్యూట్ చేసిన ప్రయత్నాలు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస, సబ్కా ప్రయాస్' అనే సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. ఇవి అభివృద్ధి మార్గంలో ఎవరూ వెనుకబడిపోకుండా చూస్తున్నాయని తెలిపారు. భారతదేశం లాంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి పూనుకున్న సమయంలో సీఎంఏలు కీలకమన్నారు. ఆర్థిక క్రమశిక్షణ, ఖర్చుల నియంత్రణ, వనరుల నిర్వహణకు సీఎంఏలే కాపలాదారులు అన్నారు. ఈ సందర్భంగా ఐసీఎంఏ హైదరాబాద్ చాప్టర్ చైర్పర్సన్ సీఎంఏ డాక్టర్ లావణ్య కందురి మాట్లాడుతూ 60వ స్థాపన దినోత్సవాన్ని జరపడం ఆనందంగా ఉందన్నారు. ఆరు దశాబ్దాల అంకితభావానికి ఇది నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం థీమ్ 'ఇన్స్పిరేషన్ ఇంక్యుబేటర్ – స్టెప్ ఇన్టు యాక్షన్' అన్నారు. గడచిన సంవత్సరాలలో ఆలోచనలకు ప్రేరణ కలిగించడం మాత్రమే కాకుండా, వాటిని అర్థవంతమైన చర్యలుగా మార్చి సమాజంపై చెరగని ముద్ర వేశామని తెలిపారు. ఈ వేడుకలు మా గత అధ్యక్షులు, గత చైర్పర్సన్ల నిరంతర కృషిని గుర్తించడానికి ఒక గొప్ప అవకాశమన్నారు. ఇది మనందరినీ మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడానికి ప్రేరణ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఎంఏఐ ప్రెసిడెంట్ బిభూతి భూషన్ నాయక్, ఐసీఎంఏఐ వైస్ ప్రెసిడెంట్ సీఎంఏ శ్రీనివాస ప్రసాద్, ఐసీఎంఏఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు కేసీహెచ్ఏవీఎస్ఎన్ మూర్తి, దల్వాడి అశ్విన్కుమార్ గోర్ధన్భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంతూర్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

- గెలుపోటములను సమానంగా తీసుకోవాలి : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్
- ములుగు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్





ములుగు ప్రతినిధి, జనవరి 05(జనంసాక్షి) : రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో (సంతూర్ ) వారి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ముఖ్య అతిథిగా పాల్గొని వారు ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఈ ముగ్గుల పోటీల్లో ములుగు జిల్లాకు చెందిన వివిధ మండలాల నుండి వచ్చి పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రతి ఒక్కరూ చాలా మంచి ముగ్గులు వేయటానికి ఎంతో ఓపికగా ఓర్పుగా శ్రమించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- విశ్వనాధపురంలో మూడు 33/11 కె.వి విద్యుత్ సబ్స్టేషన్లకు శంకుస్థాపన





వరంగల్ బ్యూరో, జనవరి 05 (జనం సాక్షి) : అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతోముందుకెళుతున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత తమదేనని అన్నారు.ఆదివారం వరంగల్ జిల్లా, మహానగర పాలక సంస్థ పరిధిలోని 15వ డివిజన్ విశ్వనాధపురంలో 8 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించే మూడు 33/11 కె.వి విద్యుత్ సబ్స్టేషన్లకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మురళినాయక్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన పరకాల నియోజకవర్గ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు సీనియర్ శాసనసభ్యుడైనప్పటికీ నిత్యం తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల ఉంటారని అన్నారు. సబ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు కరెంట్ కష్టాలు తీరి భవిష్యత్తులో నాణ్యమైన విద్యుత్తు అందుతుందన్నారు. సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ కానీ వారి ఇంటింటికి సర్వే చేసి మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేశామన్నారు. తాముగా గత ఏడాది గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించడంతోపాటు ప్రభుత్వ శాఖలలో 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. సంక్రాంతి నుండి ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామన్నారు. భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద జనవరి 26 నుండి ప్రారంభిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పాటుపడే ప్రభుత్వమని పాలకుల కోసం కాదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల చొప్పున అంధించుటకు చర్యలు మొదలు పెట్టామన్నారు. కుల, మతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేయుటకు ఈ సంవత్సరం 5 వేల కోట్లు వెచ్చించినట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి తెలిపారు.



# తరుముకొస్తున్న 'స్థానిక' సంగ్రామం

- పంచాయతీ ఎన్నికలకు సమాయత్తం
- ఖరారైన అభ్యర్థుల గుర్తులు
- సర్పంచుకు 30,వార్డు మెంబర్లకు 20
- జిల్లాకు చేరిన ఎలక్షన్ మెటీరియల్
- 43 శాతం బీసీ రిజర్వేషన్లపై సందిగ్ధత





వనపర్తి,జనవరి05 (జనంసాక్షి) : ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం తరుము కొస్తున్నది. తాజా పాలక వర్గాల పదవీకాలం గ్రామ పంచాయతీలకు 11 నెలలు , మండల జిల్లా పరిషత్లకు 7 నెలలు పూర్తయింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు కానందున స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతాయన్న భయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వాటికి సకాలంలో ఎన్నికలు నిర్వహించ లేదన్న విమర్శలు సర్వత్రా కొనసాగుతున్నాయి. ప్రత్యేకాధికారులను నియమించడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పంచాయతీ ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు**

పంచాయతీ ఎన్నికలకు ఎప్పుడైనా నోటిఫికేన్లు జారీ కావచ్చన్న అభిప్రాయంతో అధికారయంత్రాగం ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నది. ప్రభుత్వ, ఎన్నికల కమిషన్ నుంచి వస్తున్న ఆదేశాల మేరకు సిద్ధమవుతుండగా, ఇప్పటికే ఆయా గ్రామ పంచాయతీల ఓటర్లకు అనుగుణంగా అవసరమైన ఎన్నికల సామగ్రి జిల్లాలకు చేరింది. అంతేకాదు, సర్పంచ్లుగా పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులు తాజాగా ఖరారయ్యాయి. అలాగే మొదటి సారి నోటాకు చోటు కల్పిస్తుండగా . గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఓటరు జాబితా రెడీ కాగా, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియ కూడా పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించారు. తాజాగా పోటీ చేసే అభ్యర్థులకు కేటాయించాల్సిన గుర్తులు కూడా విడుదల కాగా, ఎన్నికల సామగ్రి సైతం జిల్లాకు చేరింది. జిల్లాల వారీగా ఎక్కడికక్కడే బ్యాలెట్ పేపర్లు ముద్రించుకోవాలని ఆదేశాలు రాగా, బ్యాలెట్ ముద్రణకు అవసరమైన ప్రత్యేక పేపర్ కూడా వచ్చింది. అయితే ముద్రణకు నిధులు విడుదల చేయకపోవడంతో ఆర్డర్లు ఇవ్వనట్లు తెలుస్తున్నది. ప్రత్యేకాధికారులకు పాలనపై పట్టులేకపోవడంతో గ్రామాలన్నీ అపరిశుభ్రతకు నెలవుగా మారాయనే విమర్శలను ప్రభుత్వం ఎదుర్కొంటున్నది. రోజురోజుకూ ఇవి తీవ్రమవుతుండడం, గ్రామాల్లో వ్యతిరేకత పెరుగుతుండడం వెరసి సాధ్యమైనంత తొందరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలతో యంత్రాంగం ఏర్పాట్లలో వేగం పెంచినట్టు తెలుస్తున్నది.

**ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల ఖరారు**

ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులు ఎంపిక చేయగా, పింక్ కలర్ పేపర్పై సర్పంచ్ అభ్యర్థుల గుర్తులు, వైట్ కలర్ పేపర్పై వార్డు సభ్యుల గుర్తులు ముద్రించనున్నారు. పంచాయతీ ఎన్నికలు విడుతల వారీగా నిర్వహించే అవకాశమున్నట్టు తెలుస్తుండగా, అందుకనుగుణంగానే అధికారులకు శిక్షణ శిబిరాలు కూడా ఏర్పాటు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. స్టేజ్1, స్టేజ్ 2 స్థాయి అధికారులను కూడా నియమించి, వారికి క్లస్టర్ల బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కో క్లస్టర్లో ఆరు గ్రామ పంచాయతీలను చేర్చి, ఆయా జీపీల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి క్లస్టర్ అధికారులు నామినేషన్లు స్వీకరించేలా, గుర్తుల కేటాయింపు చేపట్టేలా శిక్షణ ఇవ్వనున్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం వీరి ఆధ్వర్యంలోనే పూర్తి చేసేలా ఆదేశాలు వచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. పింక్, వైట్ కలర్ పేపర్పై మాత్రమే బ్యాలెట్లు ముద్రించాలని ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు సిద్ధమవుతున్నారు.

**43శాతంబీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేనా..?**

స్థానిక సంస్థల్లో అమలు చేయాల్సిన బీసీల రిజర్వేషన్లపై సందిగ్ధత నెలకొంది.కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీ డిక్లరేషన్ అమలు చేస్తుందా..? 23 శాతం నుంచి 42శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్న మాట నిలుపు కొంటుందా,లేదా..? అన్నదానిపై ఇంకా స్పష్టత రావడం లేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్లను కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చింది. తద్వారా పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నది. నిజానికి 2019 జనవరిలో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలోనే సుప్రీంకోర్టు ఏ పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దని స్పష్టం చేసింది. ఆ మేరకు 2011 జనాభా లెక్కల ఆధారంగా అప్పటి పంచాయతీరాజ్ అధికారులు రాష్ట్రంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు.గత పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 22.79 శాతం, ఎస్సీలకు 20.53 శాతం, ఎస్టీలకు 6.68 శాతం చొప్పున రిజర్వేషన్లు కేటాయించారు. ఆ ప్రకారమే ఎన్నికలు నిర్వహించారు. అయితే ఇప్పుడు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచి అమలు చేయాలని వచ్చిన ఒత్తిడి మేరకు రాష్ట్ర ప్రభుత్వం గత నవంబర్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సర్వే ద్వారా బీసీ జనాభా లెక్కలు తెలిసినా.. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్లు అమలుచేసి తీరుతుందా.. లేదా..? అన్నది చూడాలి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370